సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 22 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 332
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం ఆశ్వయుజ మాసం శుద్ధ పాడ్యమి రా.1.10 వరకు, ఉత్తర ఉ.11.14 వరకు, వర్జ్యం రా.8.15 నుంచి 9.58 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.25 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.54 నుంచి 3.44 వరకు


6 లో

## నేటి నుంచి జీఎస్టీ పొదుపు పండుగ

- అందరూ సంతోషంగా ఉంటారు : ప్రధాని మోడీ
- సంస్కరణలు భారతదేశ వృద్ధి మరింత వేగవంతం
- నవరాత్రి మొదటి రోజున స్వావలంబన దిశగా ఒక పెద్ద అడుగు
- కొత్త రేట్లు అనేక వస్తువుల ధరలను తగ్గిస్తాయి
- పెట్టుబడుల ప్రవాహం - ప్రజల పొదుపు పెరుగుతుంది

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. కొత్త జీఎస్టీ రేట్లు రేపు, సెప్టెంబర్ 22న అమలులోకి వస్తాయి. దానికి ముందు, ప్రధాని మోడీ నేడు జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. నవరాత్రి మొదటి రోజున స్వావలంబన దిశగా ఒక పెద్ద అడుగు వేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నేటి నుండి అందరికీ తీపి కబుర్లు అందుతాయన్నారు. పొదుపు పండుగ నుండి అందరూ ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కొత్త రేట్లు అనేక వస్తువుల ధరలను తగ్గిస్తాయని, సామాన్యులకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తాయని అన్నారు.




## హెచ్1బీ వీసా నిబంధనల మార్పు



6 లో

- టెక్ దిగ్గజాల వ్యూహం మారుతోంది
- న్యాయస్థానాల్లో కంపెనీలు సవాలు చేసే అవకాశం
- అమెరికాలోకి విదేశీ ఉద్యోగులు అడుగు పెట్టకుండా అడ్డుకోవాలని ట్రంప్ ఆలోచన
- ఫీజుతో ఉద్యోగాలకు తిలోదకాలు ఇవ్వాలని కొత్తయోచన

### నేడు మోడీ అరుణాచల్

## పర్యటన

- రూ.5100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- త్రిపురనూ సందర్శించనున్న ప్రధాని మోడీ
- పునరుద్ధరించిన మాతా త్రిపుర సుందరి ఆలయాన్ని ప్రారంభం

పునరాభివృద్ధి చేసిన మాతా త్రిపుర సుందరి ఆలయాన్ని ప్రారంభిస్తారు. ప్రధానమంత్రి ముందుగా అరుణాచల్ ప్రదేశ్ను సందర్శిస్తారు, అక్కడ ఇటానగర్లో రూ.5,100 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.


6 లో

### రాష్ట్రం అంతా

## సౌభాగ్యంగా ఉండాలి

ప్రకృతిలో లభించే అనేక రకాల పూలతో తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫలప్రదమై రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాడు రాత్రి వరంగల్ లో తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.



2 లో

- ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగతో సుఖశాంతులు పెంపొందాలి
- మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి
- వరంగల్లో బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

### జలాల్లో హక్కు కోసం ఏ రాష్ట్రంతోనైనా

## పోరాడుతాం

- ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపుకు తెలంగాణ తీవ్ర వ్యతిరేకత
- సుప్రీంకోర్టులో తెలంగాణ తరఫున వాదనలు వినిపించనున్న ఉత్తమ్
- కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు
- జలాల్లో హక్కు వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాటం

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన జలాల విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, అవసరం అయితే ఏ రాష్ట్రంతోనైనా పోరాడతామని జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదులలో తెలంగాణకు చట్టబద్ధంగా లభించాల్సిన హక్కు వాటాను కచ్చితంగా సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు ప్రతిపాదనపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోందని గుర్తుచేశారు.


2 లో

### నాకు నోబెల్ బహుమతి

## ఇవ్వాల్సిందే


6 లో

- భారత్-పాక్ సహా 7 యుద్ధాలు ఆపాను
- మరోసారి ట్రంప్ నోటి నుంచి అవే మాటలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి మరోసారి అవే మాటలు వచ్చాయి. తానే ఇండియా-పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని ఆపానంటూ మరో సారి క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేశారు.

### మేడారంలో రేపు సీఎం పర్యటన

## రంగంలోకి దిగిన సీతక్క

### మేడారంలో అధికారులు, పూజారులతో సమీక్షలు


2 లో

రేపు మేడారం పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో మంత్రి సీతక్క రంగంలోకి దిగారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు ఆమె మేడారంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికార యంత్రాంగంతో పాటు సమ్మక్క సారలమ్మల పూజారులతో సమీక్ష చేపట్టారు.

## తెలంగాణ జిల్లాలకు భారీ వర్షం

తెలంగాణ జిల్లాలకు అలర్ట్. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కాసేపట్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది రంగారెడ్డి, యాదాద్రి, నల్గొండ, వరంగల్, సూర్యాపేట, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో కాసేపట్లో వర్షం ప్రారంభమయ్యే అవకాశం ఉందని ముందస్తు హెచ్చరిక జారీ చేసింది.


2 లో

### అంతా ఇంతే!




ఇన్ని రోజులు భారం మోపి ఇప్పుడు దించితే ఏం లాభం సార్

### సుప్రీంకు వెళ్లినా

## ఫలితం శూన్యం

- హైకోర్టు తీర్పును అమలు చేయరా..?
- ప్రభుత్వ నిర్లక్ష్యం దేనికి సంకేతం
- గ్రూప్ 1 ఉద్యోగాలపై హై కోర్టు తీర్పును అమలు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

గ్రూప్ 1 ఉద్యోగాలపై హై కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్లినా ఫలితం ఉండదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ బెంచి అప్పీల్ కు పోయిన ఆ తరువాత సుప్రీం కోర్టుకు వెళ్ళిన ఇదే తీర్పు వస్తుంది. అనవసరంగా జాప్యం చెయ్యద్దు అన్నారు.


3 లో

### ప్రతి ఇంటికి ఇంకుడు

## గుంత తప్పనిసరి

- వర్షపు నీటిని భూమిలో ఇంకిద్దాం
- భూగర్భజలాలను పెంపొందిద్దాం
- వర్షపు నీటి సంరక్షణతోనే నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం
- భూగర్భ జలాలు పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరు సైన్యంలాగ కదలాలి
- ఇంకుడు గుంతలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి
- హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పని సరి అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. వర్షపు నీటి సంరక్షణతోనే నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారమని, భూగర్భ జలాలు పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరు సైన్యంలాగ కదలాలని, ఇంకుడు గుంతల పై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి అని మంత్రి తెలిపారు.


2 లో



"సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటే విజయవంతం అవుతారు."
- రతన్ టాటా



"మీరు చేయగలిగే వరకు ప్రయత్నించండి."
- కోబీ బ్రయంట్



"ప్రయత్నించడమే మొదటి విజయం."
- కె.ఎల్. రాహుల్

# రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

● ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగతో సుఖశాంతులు పెంపొందాలి ● మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి ● వరంగల్‌లో బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పకృతిలో లభించే అనేక రకాల పూలతో తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫలప్రదమై రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాడు రాత్రి వరంగల్ లో తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభం అయింది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారని గౌరమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు అన్నారు. ఈ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పలవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళలంతా ఆర్థికంగా ఎదగడంతో పాటు శక్తివంతులుగా ఎదగాలని అన్నారు. అంతకుముందు కాకతీయ నృత్య నాటకోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పై రూపొందించిన నృత్య నాటకాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. వరంగల్ వెయ్యి స్తంభాల ఆలయంలో బతుకమ్మ సంబరాలు ఇవాళ(ఆదివారం) ఘనంగా ప్రారంభమయ్యాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభించారు. పూల జాతరకు భారీగా మహిళలు తరలివచ్చారు. బతుకమ్మ సంబరాల నేపథ్యంలో అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.

ప్రకృతి పండగ బతుకమ్మని.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కోరుకుంటున్నాని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మహిళలు దీవించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమంలో అందరినీ ఏకం చేసింది బతుకమ్మ పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 'గతంలో మన సంస్కృతిని గుర్తించలేదు, ధ్వంసం చేశారు. బతుకమ్మకు రెండు వందల ఏళ్ల చరిత్ర ఉంది' అని జూపల్లి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఏడాదికొకసారి వచ్చే బతుకమ్మకు చాలా చరిత్ర ఉందని మంత్రి సీతక్క అన్నారు. 'కాకతీయుల కాలం నుంచి బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నాం. చెరువులకు మొక్కుకునే ఆనవాయితీ మనది. ఆడబిడ్డలు కష్టసుఖాలు పంచుకునే సందర్భం బతుకమ్మ. మన పండుగలకు సైంటిఫిక్ రీజన్ ఉంది. పూర్వీకులు ఇచ్చిన ఆచారాలు, సంప్రదాయాలు కాపాడుకుందాం' అని సీతక్క అన్నారు. తెలంగాణ పచ్చగా ఉండాలని మహిళలు దీవించాలని మంత్రి కొండా సురేఖ కోరారు. కనివిని ఎరుగని రీతిలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కొండా సురేఖ 'చిత్తూ చిత్తూల బొమ్మ' అంటూ బతుకమ్మ పాట పాడగా.. మంత్రి సీతక్క, ఎంపీ కావ్య, మేయర్ గుండు సుధారాణి, గద్దర్ కూతురు వెన్నెల, మహిళలు కోరస్ ఇచ్చారు.

## మేడారంలో రేపు సీఎం పర్యటన రంగంలోకి దిగిన సీతక్క

### మేడారంలో అధికారులు, పూజారులతో సమీక్షలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రేపు మేడారం పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో మంత్రి సీతక్క రంగంలోకి దిగారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు ఆమె మేడారంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికార యంత్రాంగంతో పాటు సమ్మక్క సారలమ్మల పూజారులతో సమీక్ష చేపట్టారు. మంగళవారం నాడు మేడారం అభివృద్ధి ప్రణాళికను ఖరారు చేయనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులు చురుగ్గా చేపడుతుండగా... ఎలాంటి లోటుపాట్లు లేకుండా సీతక్క స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రతి విభాగానికి మార్గనిర్దేశం చేస్తూ, చేపట్టాల్సిన పనులపై ఆదేశాలు ఇస్తున్నారు. ఎంగిలిపూల బతుకమ్మ పండుగ నాడు కూడా తన భాధ్యతలను విస్మరించకుండా ఉదయం 10 గంటలకు మేడారానికి చేరుకున్న మంత్రి సీతక్క సీఎం పర్యటన ఏర్పాట్లను సమీక్షించారు. ఆలయ ప్రాంగణంలో చేయాల్సిన మార్పులపై పూజారుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి సూచనలను అధికారులు అనుసరించేలా చర్యలు చేపట్టారు. మేడారం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో అభివృద్ధి ప్రణాళికను ఖరారు చేస్తారని.. అనంతరం అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి

● వర్షపు నీటిని భూమిలో ఇంకిద్దాం ● భూగర్భజలాలను పెంపొందిద్దాం ● వర్షపు నీటి సంరక్షణతోనే నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం ● భూగర్భ జలాలు పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరు సైన్యంలాగ కదలాలి ● ఇంకుడు గుంతలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి ● హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పని సరి అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. వర్షపు నీటి సంరక్షణతోనే నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారమని, భూగర్భ జలాలు పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరు సైన్యంలాగ కదలాలని, ఇంకుడు గుంతల పై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి అని మంత్రి తెలిపారు. ఇటీవల నగరంలో సాధారణం కన్నా అధికంగా వర్షపాతం నమోదవుతున్నా... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న నివాస, వాణిజ్య సముదాయలతోపాటు ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాలన్నింటిని కాంక్రీట్‌తో కప్పేస్తుండటంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేక భూగర్భజలాలు అడిగంటిపోతున్నాయి. ఫలితంగా తాగు నీటి కంటే నిత్యావసరాల నీటికోసం ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోంది. నగర తాగు నీటి అవసరాల కోసం జలాలను సుదూర ప్రాంతాల జలాశయాల నుంచి తరలించి శుద్ధి చేసి సరఫరా చేస్తుందుకు కోట్లాది రూపాయలు ఖర్చు అవుతుండగా... నగరంలో కురుస్తున్న వర్షపు మిలియన్ కొద్ది చుక్కలు వరద ప్రవాహంగా మారి మురుగు నాలల్లో వృధాగ కలిసి పోతున్నాయి. భూగర్భజలాలను పెంచితే సీజన్‌తో సంబంధం లేకుండా నిత్యావసరాల కోసం సరఫరా చేసే ట్యాంకర్ తాకిడి తగ్గుతుంది. నీటి సంరక్షణలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాలను పెంచవచ్చు. మరోవైపు భారీ వర్షాలు కురిసినప్పుడు నగరంలో వరదలను నివారించవచ్చు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత మహానగంలో నీటి సంరక్షణ చర్యల ద్వారా ప్రతి ఇంటా భూగర్భ జలాలను రీస్టోర్ చేసుకునే దిశగా ఇప్పటికే నల్లా కనెక్షన్ ఉన్న వారితో పాటు కొత్త కనెక్షన్ తీసుకోవాలనుకునే వారి ఇంటి ప్రాంగణంలో ఇంకుడుగుంతల ఏర్పాటు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ తప్పనిసరి చేసింది. నగరంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పథకంలో భాగంగా 'ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత'అనే పేరుతో గతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇంకుడు గుంత నిర్మించుకోవడానికి అర్హత కలిగిన జియాలజిస్టులతో అవసరమైన సాంకేతిక సహకారాన్ని జలమండలి అందించనుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీరణంలో నిర్మించే ఇళ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి. నల్లా కనెక్షన్కు సంబంధించిన పర్మిషన్ లెటర్ లో సైతం ఇంకుడు గుంతల ఏర్పాటు షరతు ఉంటుంది. అయితే భవన నిర్మాణం సమయంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నా.. కాలక్రమేణా దాన్ని పునరుద్ధరించుకోవడంలో ఆసక్తి చూపని వాళ్లను, మరి కొందరు అసలు ఇంకుడు గుంతలు నిర్మాణమే చేపట్టకుండానే ఇళ్లు నిర్మించుకున్న వాటిని గుర్తించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించడం జరిగింది.

శాస్త్రీయ పద్ధతిలో ఇంకుడు గుంతల నిర్మాణం

హైదరాబాద్ లో భూగర్భ జలాలు క్షీణత లేకుండా ఉండేందుకు శాస్త్రీయ పద్ధతిలో ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టే విధంగా వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. భూగర్భజలాల పెంపు కోసం ప్రజా స్థలాలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్థలాలు,కాలనీలు,ప్రభుత్వ సముదాయాలు, విద్యా సంస్థలు,రోడ్డు పక్కన గల నివాస, వాణిజ్యసముదాయల రూఫ్ టాప్ నుండి కిందికి పడే వర్షపు నీటిని పైపుల ద్వారా సంరక్షణ కోసం ప్రజా ఇంకుడు గుంతల ఏర్పాటుకు సిద్దమైంది. ఇప్పటికే జలమండలి బృందాలు ఎన్జీవోల సహకారంతో సర్వే ద్వారా ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలని ప్రాంతాలు గుర్తించింది. ఈ సంవత్సరం కాలనీలు మరియు ప్రభుత్వ పాఠశాల భవనాలలోని సాధారణ ప్రాంతాలలో ఎండిపోయిన/నిర్జీవమైన హ్యాండ్/పవర్ పంపుల బోర్ బావుల చుట్టూ వర్షపు నీటి సేకరణ నిర్మాణాలను చేపట్టడం జరిగింది. ఈ సంవత్సరం సుమారు 16000 వాటర్ హార్వెస్టింగ్ నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జీహెచ్ ఎంసీ, హెచ్ఎండీఏ సమన్వయంతో లక్ష్యం దిశగా సాగుతుంది.

## ఆదర్శ రైతు కొల్లూరి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన తెలంగాణ మంత్రి తుమ్మల

### వక్క, కోకో పంటల దిగుబడిపై ఆరా



ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని లక్ష్మీపురం లో ఆదర్శ రైతు కొల్లూరి రాంబాబు వ్యవసాయ క్షేత్రాన్ని తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు. ఆదివారం లక్ష్మీపురం లోని కొల్లూరి వ్యవసాయ క్షేత్రంలో పండిస్తున్న వక్క, కోకో ఉద్యాన పంటలు, వాణిజ్య పంటల గురించి వివరాలు తెలుసుకున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో వక్క, కోకో పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్త రకాల పంటలు పండిస్తున్న కొల్లూరి రాంబాబును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ కొల్లూరి రాంబాబు, ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి, దమ్మపేట మాజీ జడ్పిటిసి సభ్యులు శ్రీ పైడి వెంకటేశ్వరరావు, దమ్మపేట సొసైటీ అధ్యక్షులు రాఘవరావు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కుక్కల ధర్మరాజు, చిత్తపురి శేఖర్, దొడ్డ ప్రసాద్,చౌదరి రెడ్డి, కాసాని మంగేశ్వరరావు, మద్దిపాటి ప్రసాద్, అడ్వకేట్ గంగరాజు రైతులు పాల్గొన్నారు.

# జలాల్లో హక్కు వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాడుతాం

● ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపుకు తెలంగాణ తీవ్ర వ్యతిరేకత ● సుప్రీంకోర్టులో తెలంగాణ తరఫున వాదనలు వినిపించనున్న ఉత్తమ్ ● కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన జలాల విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, అవసరం అయితే ఏ రాష్ట్రంతోనైనా పోరాడతామని జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదులలో తెలంగాణకు చట్టబద్ధంగా లభించాల్సిన హక్కు వాటాను కచ్చితంగా సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు ప్రతిపాదనపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోందని గుర్తుచేశారు. రేపు ఢిల్లీకి వెళ్లి తెలంగాణ తరఫున బలమైన వాదనలు వినిపిస్తానని, ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపును అడ్డుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తామని ఆయన స్పష్టం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న విచారణను ప్రస్తావిస్తూ, ఈ ప్రాజెక్టులో ఎవరైనా తప్పు చేసి ఉంటే వారు ఎంతటి వారైనా చట్టానికి అతీతులు కాదని మంత్రి హెచ్చరించారు. తగిన ఆధారాలు బయటకు వస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన వెల్లడించారు.

జలాల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని వివరించిన ఉత్తమ్, ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో ఎవరితోనైనా, ఏ స్థాయిలోనైనా పోరాటానికి వెనుకాడమని ఆయన పునరుద్ఘాటించారు.

## గ్రూప్-2 సర్వీసెస్ సర్టిఫికెట్ల పరిశీలన తేదీలు విడుదల

● హైదరాబాద్‌లో నాంపల్లి పాత క్యాంపస్‌లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్
● టీఎస్‌పిఎస్సీ వెబ్‌సైట్‌లో వెబ్ ఆప్షన్లకు తుది గడువు
● నిర్ణీత తేదీల్లో హాజరు కాకపోతే అభ్యర్థిత్వం రద్దు





తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పిఎస్సీ) గ్రూప్–2 సర్వీసెస్ (సాధారణ నియామకం) కింద వివిధ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన తేదీలను ప్రకటించింది. కమిషన్ వెబ్సైట్‌లో ఇప్పటికే ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లను ఉంచింది. ధృవపత్రాల పరిశీలన సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరగనుంది. రిజర్వ్ డే సెప్టెంబర్ 25గా నిర్ణయించారు. ఈ పరిశీలన సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీ (గతంలో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ) పబ్లిక్ గార్డెన్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్ (పాత క్యాంపస్)లో నిర్వహించబడుతుంది. అభ్యర్థులు సెప్టెంబర్ 22 నుండి 25 వరకు టీఎస్‌పిఎస్సీఅధికారిక వెబ్సైట్‌లో వెబ్ ఆప్షన్లను వినియోగించుకోవాలి. ఈ ఆప్షన్లు తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకుంటారని కమిషన్ స్పష్టం చేసింది. కాబట్టి అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఇస్తున్నప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నిర్ణీత తేదీల్లో ధృవపత్రాల పరిశీలనకు హాజరు కాని అభ్యర్థుల అభ్యర్థిత్వం తదుపరి ప్రక్రియలో పరిగణించబడదని టీఎస్‌పిఎస్సీ హెచ్చరించింది. మరిన్ని వివరాల కోసం కమిషన్ అధికారిక వెబ్సైట్ ను సందర్శించాలని సూచించింది

# తెలంగాణ జిల్లాలకు అలర్ట్.. భారీ వర్షం..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జిల్లాలకు అలర్ట్. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కాసేపట్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది రంగారెడ్డి, యాదాద్రి, నల్గొండ, వరంగల్, సూర్యాపేట, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో కాసేపట్లో వర్షం ప్రారంభమయ్యే అవకాశం ఉందని ముందస్తు హెచ్చరిక జారీ చేసింది. అలాగే రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని తెలిపింది.

గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని కూడా హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది అలాగే ఈ నెల 25వ తేదీ నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. అది ఈనెల 26 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, తీర ప్రాంతంలో ఈనెల 27 నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. అలాగే హైదరాబాద్‌లోనూ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. జీహెచ్ఎమ్‌సీ పరిధిలోని ఎల్బీ నగర్, ఛార్మినార్, ఉప్పల్, అబిడ్స్, రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల్లో రాబోయే కొన్ని గంటల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని ట్వీట్ చేసింది.

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

మయన్మార్–దక్షిణ బంగ్లాదేశ్ తీరాలకు ఆనుకుని ఉన్న ఈశాన్య బంగాళాఖాతం మీదుగా సముద్ర మట్టానికి సగటున 5.8 కి.మీ ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు గురువారం (సెప్టెంబర్25) నాటికి తూర్పుమధ్య, ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇది పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ శుక్రవారం(సెప్టెంబర్ 26) దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకుని వాయువ్య, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇది శనివారం(సెప్టెంబర్ 27) దక్షిణ ఒడిశా – ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. దీని ప్రభావంతో గురు, శుక్ర, శనివారాల్లో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వేటకు వెళ్లిన మత్స్యకారులు బుధవారం లోపు తిరిగి రావాలని సూచించారు. రైతులు ఇప్పటి నుంచే వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అటు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు



కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల క్రింద నిలబడరాదన్నారు.

ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రకాశం(జి) సింగరాయకొండలో 69.5మిమీ, చిత్తూరు(జి) యడమర్రిలో 61మిమీ, బాపట్ల(జి) మూల్పూరులో 60.5మిమీ,గుంటూరు(జి) తెనాలిలో 58.2మిమీ, మన్యం(జి) గంగన్నదొర వలసలో 57మిమీ,నెల్లూరు(జి) కారేడులో 55మిమీ,ప్రకాశం(జి) దర్శి, పల్నాడు(జి) బెల్లంకొండ, విజయనగరం(జి) గార్భంలో 54మిమీ వర్షపాతం నమోదైందని తెలిపారు. కృష్ణానది వరద ప్రవాహం ప్రకాశం బ్యారేజి వద్ద దాదాపు మొదటి హెచ్చరిక స్థాయి వరకు చేరనున్నదని, నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# గాజుల రామారంలో కబ్జా చేసినవారిలో నేతలు, ఉన్నతాధికారులు

## హైడ్రా కమిషనర్ రంగనాథ్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: గాజుల రామారంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసినవారిలో రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు ఉన్నారని చెప్పారు. 40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. అధికారులతో స్థానిక నేతలు కుమ్మక్కై పేదలకు స్థలాలు విక్రయించారని పేర్కొన్నారు. 6 నెలల్లో ఐదుసార్లు స్థానికులతో హైడ్రా, రెవెన్యూ అధికారులు మాట్లాడారన్నారు. కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు వివరించారు. "పేదలు నివసిస్తున్న ప్రాంతాలను హైడ్రా తొలగించట్లేదు. వాణిజ్య షెడ్లు, కాంపౌండ్ గోడలు, గదులు నిర్మించిన వాటిని తొలగిస్తాం. కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని వెనక్కి తీసుకుని కంచె ఏర్పాటు చేస్తాం. రూ.13 వేల కోట్ల విలువైన 275 ఎకరాలకు పైగా భూమిని స్వాధీనం చేసుకుంటాం" అని రంగనాథ్ తెలిపారు

100 ఎకరాలకుపైగా కబ్జా

గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతలు

నగరంలోని గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఇక్కడ 100 ఎకరాలకుపైగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించారు. 60 నుంచి 70 గజాల్లో ఇళ్లను నిర్మించి రూ.10 లక్షల చొప్పున విక్రయిస్తున్నారు. దీనిపై ఫిర్యాదు అందడంతో హైడ్రా రంగంలోకి దిగింది. ఆక్రమణదారుల చేతుల్లో రూ.4,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఉన్నట్లు గుర్తించింది. సర్వే నంబర్ 397లో నిర్మించిన అక్రమ ఇళ్లను కూల్చివేసింది. మరోవైపు కూల్చివేతలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. తామంతా డబ్బులకు ఇళ్లను కొనుక్కున్నామని.. వాటిని అమ్మిన వాళ్లపై చర్యలు తీసుకోవాలంటూ చిన్న పిల్లలతో కలిసి జేసీబీ వాహనాలకు అడ్డుగా నిల్చొని నిరసన తెలిపారు. ఇక్కడ మొత్తం 300 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. 100 ఎకరాలు కబ్జాకు గురైంది. అక్రమ కట్టడాల కూల్చివేత అనంతరం రూ.15 వేల కోట్ల విలువైన 300 ఎకరాల భూమికి హైడ్రా కంచె వేయనుంది. హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌కు 10 కి.మీ. దూరంలో ఉన్న గాజులరామారంలోని వందల ఎకరాల ప్రభుత్వ భూముల్లో పక్కా నిర్మాణాలు వెలిశాయి. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, టీజీఐఐసీ, హెచ్ఎండీఏ, హౌసింగ్‌బోర్డు విభాగాలకు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వాలు భూములిచ్చాయి. ఆయా విభాగాలు తమ కార్యకలాపాలు ప్రారంభించకపోవడంతో కొందరు అక్రమార్కులు గత మూడు, నాలుగేళ్లుగా పథకం ప్రకారం భూములను కబ్జా చేస్తున్నారు. గాజులరామారంలోని ప్రభుత్వ స్థలాలను అక్కడున్న కొందరు చోటామోటా నేతలు క్రమంగా సొంతం చేసుకుంటున్నారు. మూడున్నరేళ్లలో ఏకంగా 103 ఎకరాల భూములు ఆక్రమించేశారు. ఈ ప్రాంతాల్లో



ఎకరా మార్కెట్ విలువ రూ.40–50 కోట్ల వరకు ఉంటుంది. ఆ లెక్కన రూ.4500 కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయి. కుత్బుల్లాపూర్, గాజులరామారం, చింతల్ పరిసర ప్రాంతాల్లో పనులు చేసుకుంటున్న వారికి సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి అమ్మేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, విద్యుత్ అధికారుల్లో కొందరు వీరికి సహకరిస్తుండడంతో కరెంటు మీటర్లొస్తున్నాయి. నల్లా కనెక్షన్లూ ఇస్తున్నారు. దీంతో కొందరు అప్పులు చేసి మరీ సొంత ఇళ్లు కొంటున్నారు. వీటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారులు బహుళ అంతస్తుల భవనాలను కట్టుకుని, ఖరీదైన కార్లలో తిరుగుతున్నారు.

# ఇదే నా మరణ వాంగ్మూలం

## మాజీ డీఎస్పీ నళిని బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన డీఎస్పీ నళిని రాష్ట్ర ప్రజలకు రాసిన బహిరంగ లేఖ సంచలనంగా మారింది. 'మరణ వాంగ్మూలం' అంటూ ఫేస్‌బుక్‌లో ఆమె పోస్టు చేశారు. తన ఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా ఆందోళనకరంగా ఉందని, రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నానని లేఖలో పేర్కొన్నారు. " నా జీవితం ముగియబోతోంది. సాయం కోసం నేను సీఎంకు పెట్టిన దరఖాస్తు బుట్టదాఖలైంది. ఇప్పటి వరకు నన్ను ఏ నాయకుడూ సన్మానించలేదు. నేను చనిపోయాక రాజకీయ లబ్ధి కోసం నా పేరు వాడుకోవద్దు. ప్రధాని మోదీని కలవలేకపోయాను. నా మరణానంతరం నా లక్ష్య సాధన కోసం మోదీ ఏమైనా చేయాలి. నేను స్థాపించిన వేదామృతం ట్రస్టుకు సాయం చేయాలి. వచ్చే జన్మలో మోక్ష సాధన కోసం ప్రయత్నిస్తా." అని నళిని తన లేఖలో పేర్కొన్నారు.



"సమయం విలువైనది. దాన్ని వృథా చేయవద్దు."
- బెంజమిన్ ఫ్రాంక్లిన్



"స్వప్నాలు కంటే సరిపోదు, వాటిని నెరవేర్చే ప్రయత్నం చేయాలి."
- డా. అబ్దుల్ కలాం



"నేడు మీరు చేసే పనే రేపటి విజయానికి బాటలు వేస్తుంది."
- డేల్ కార్నెగీ

# సుప్రీంకు వెళ్లినా ఫలితం శూన్యం

● హైకోర్టు తీర్పును అమలు చేయరా..? ● ప్రభుత్వ నిర్లక్ష్యం దేనికి సంకేతం
● గ్రూప్ 1 ఉద్యోగాలపై హై కోర్టు తీర్పును అమలు చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధి: గ్రూప్ 1 ఉద్యోగాలపై హై కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్లినా ఫలితం ఉండదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ బెంచి అప్పీల్ కు పోయిన ఆ తరువాత సుప్రీం కోర్టుకు వెళ్ళిన ఇదే తీర్పు వస్తుంది. అసమర్థంగా, అక్రమంగా జాప్యం చెయ్యడం అన్యాయం. టీజీపీఎస్సీ నిర్వాకం వల్లే గ్రూప్-1 ప్రిలిమ్స్, మెయిన్స్ అభాసుపాలైందని, హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని, ఈ తీర్పుపై ప్రభుత్వం అప్పీలు వెళ్లినా ఉపశమనం దొరకదని జరిగిన తప్పిదాలను సరిదిద్దుకొని హైకోర్టు తీర్పులో స్పష్టంగా చెప్పారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు తమ వారిని కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాల్లో నియమించుకునేందుకే ఇంటర్వ్యూ విధానానికి సృష్టి పలికారు. ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో, రాజకీయంగా ఉన్న స్థానంలో ఉన్న వారి పిల్లలకు లబ్ధి చేకూర్చడానికి అవక తవకలకు పాల్పడినట్లు తెలుస్తుంది. అదే విధంగా కొందరు కోట్ల రూపాయలు లబ్ధి పొందడానికి అవినీతికి పాల్పడానికి ఇలా అవక తవకలకు పాల్పడ్డట్లు విమర్శలు యున్నవి. దీనిపై సమగ్ర విచారణ జరపాలి. ప్రతి దశలో అన్యాయం జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తుంది తెలుగు మీడియం అభ్యర్థులకు తక్కువ మార్కులు వేశారు తక్కువ నిష్పత్తిలో పాసయ్యారు మోడరేషన్స్ చేయలేదు పరీక్ష కేంద్రాల విషయంలో కొన్ని పరీక్ష కేంద్రాల్లో ఎక్కువమంది కొన్ని పరీక్ష కేంద్రాల్లో చాలా తక్కువ మందిని పాసయ్యారు. అలాగే వాల్యుయేషన్ చేసిన విధానం లో అవకతవకలు జరిగాయి. కొందరికి తక్కువ %-% ఎక్కువ మార్కులు వచ్చాయి. సివిల్ సర్వీసులో ఉత్తర రాష్ట్రాల్లో చేసినట్లు మోడరేషన్స్ చేయలేదు. బీసీ/ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లను అమలు చేయలేదు. కొత్తగా జీవో నెంబర్ 29 తెచ్చి ఈ వర్గాలకు అన్యాయం చేశారు. రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేయకుండా ఈ కులాలకు తీరని ద్రోహం చేశారు. జీవో నెంబర్ 29ను రద్దుచేసి ఈ వర్గాలకు న్యాయబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంఘాలు - నిరుద్యోగులు ఎన్ని సార్లు ఉద్యమం చేసిన ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలుగులో పరీక్ష రాసిన వారి జవాబు పత్రాలను సరైన విధానంలో దిద్దలేదు. రూల్సు ప్రకారం యూనివర్సిటీ ప్రొఫెసర్లు దిద్దాలి. కాని కాంట్రాక్టు లెక్చరర్లు డిగ్రీ కాలేజీ లెక్చరర్లు ఇంగ్లిషు, తెలుగు మాధ్యమాల్లో బోదిస్తారని, వారు రెండింటినీ మూల్యాంకనం చేస్తారని కమిషన్ చెప్పి వారి చేత వాల్యువేషన్ చేశారు. అనర్హులతో పూర్తి విషయం పరిజ్ఞానం లేని వారితో పేపర్లో దిద్దించి వేల్యూషన్ చేయించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 60 పేపర్లు దిద్దవలసిన వారిచే 200 పేపర్లు దిద్దించారు. ఇలా మూల్యంకనం లో ఘోర తప్పిదాలు జరిగాయి. ఈ పరీక్షలో 12,381 మంది ఇంగ్లిషులో హాజ రైతే 506 మంది ఎంపికయ్యారు. తెలుగులో 8,694 మంది హాజరైతే 56 మందే ఎంపికయ్యారు. ఉర్దూలో 10 మందికి ఒకరు ఎంపికయ్యారు. ఎంపికైన వారి శాతాన్ని పరిశీలిస్తే తెలుగు మీడియం వారికి అన్యాయం జరిగి నట్లు స్పష్టమవుతోంది. మహిళా అభ్యర్థులను 28 కేంద్రాల్లో కేటాయించ చగా కోఠి ఉమెన్స్ కాలేజీలోని రెండు సెంట ర్లలో 71 మంది ఎంపికయ్యారు. మిగిలిన 26 సెంటర్లలో 139 మంది మాత్రమే ఎంపిక య్యారు. ఈ రెండు సగటులను పరిశీలిస్తే అసమానత స్పష్టంగా ఉంది. అవతవకలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. కొన్ని సెంటర్లలో ఒక్కరు కూడా అర్హత సాధించ లేదు.పరీక్షలు రాసిన 719 మందికి ఒకే మార్కులు రావడం ఎలా సాధ్యం. ఇక్కడ అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా కన్పిస్తుంది. కమిషన్ సమర్పించిన మూల్యాంకనదారుల జాబి తాను పరిశీలిస్తే.. సోషియాలజీ, ఎన్విరాన్ మెం టల్ సైన్సుకు ప్రత్యేక ప్రొఫెసర్లు, తెలంగాణ ఉద్యమాలపై అవగాహన ఉన్నవారు, ఆర విభాగాల జనరల్ స్టడీస్ సంబంధించిన విభాగాల వారీగా ప్యానెల్ లేదు. వాల్యుయేషన్ చేసిన వారిలో డిగ్రీ కాలేజీ లెక్చరర్లు, సబ్జెక్టులపై తాజా అవగాహన లేని, చాలాకాలం క్రితం పదవీ విరమణ చేసిన వారే ఉన్నారు. దీని మూలంగా మూల్యంకంలో న్యాయం జరుగలేదు. తెలంగాణ ఉద్యమం గురించి ఒకరు ఒక పేజీలో, కొందరు 10 పేజీల్లో రాస్తే ఎలా ఒక రకమైన మార్కులు వేస్తారన్న ప్రశ్నకు కమిషన్ నుంచి సమా ధానం లేదు. గ్రూప్ 1 పరీక్షలలో అడుగడుగునా తప్పిదాలు జరిగాయి. వేలాది మంది జీవితాలతో - భవిష్యత్తుతో చెలగాటమాడారు. ఇది చాలా పెద్ద రిక్రూట్ మెంట్ ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఒకసారి 563 గ్రూప్ 1 అధికారులను గతంలో ఎప్పుడు రిక్రూట్ చేయలేదు. ఇంత ప్రాముఖ్యత కలిగిన ఈ రిక్రూట్మెంట్లో ఇందులో ప్రాముఖ్య గల డిప్యూటీ కలెక్టర్ పోస్టులు 45 పైగా, అలాగే డీఎస్పీ పోస్టులు 95 కు పైగా ఉన్నవి. ఈ పోస్టులు 5-6 సంవత్సరాల సర్వీస్ తర్వాత ఐఏఎస్ - ఐపీఎస్ లుగా జిల్లా కలెక్టర్లు %-% జిల్లా పోలీస్ సూపరిండెంట్లుగా ప్రమోషన్ పొందుతారు. మొత్తం రాష్ట్ర పాలన, 33 జిల్లాల పాలన వీరు చేతుల్లో ఉంటుంది. సమర్థుల కాకుండా దొడ్డి దారిన వచ్చిన అసమర్థులకు ఇస్తే పరిపాలన కుప్ప కూలిపోతుంది. అవినీతిమయం అవుతుంది. ఇది రాష్ట్ర అభివృద్ధి ఆటంకంగా మారుతుంది. ఇప్పటికే రాష్ట్రపాలన సరిపోని ఐఏఎస్ - ఐపీఎస్ లు లేక పాలన సామర్థ్యం దెబ్బతింటుంది. సమర్థులైన అధికారులను నియమించనప్పుడే రాష్ట్ర వేగవంతంగా అభివృద్ధి చెందుతుంది.గతంలో ఈ అవకతవకలపై నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన జరిపారు. కానీ ప్రభుత్వం సర్వీస్ కమిషన్ దిగి రాలేదు. దీనిపై సమగ్ర న్యాయ విచారణ జరపాలి. అవకతవకలు జరిపినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిపై ఆపిల్ ఆలోచన మానుకొని వెంటనే పరీక్షలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం. తప్పులు పై జరిగినట్లు బలమైన అదారాలు, తప్పులు స్రష్టంగా కన్పిస్తున్నాయి. సుప్రీం కోర్టుకు వెళ్ళిన ఇదే తీర్పు వస్తుంది. టీజీపీఎస్సీ సర్వీస్ కమిషన్ బాధ్యతలలో ముఖ్యమైనవి – పేపర్ సెట్టింగ్, పరీక్ష నిర్వహణ మూల్యాంకనం, ఫలితాల ప్రకటన. ప్రశ్నాపత్రం తయారీకి కమిషన్ నిష్ణాతులైన ప్రొఫెసర్లను ఎంపిక చేయకపోవడం వల్ల పరీక్షలో ఇచ్చిన ప్రశ్నాపత్రంలో 10, 11 తప్పులున్నట్లు అభ్యర్థులు ఆరోపించారు. టీజీపీఎస్సీ పరీక్ష నిర్వహణ అస్తవ్యస్తంగా సాగింది. సహజంగా ప్రిలిమ్స్ పరీక్షకు క్వాలిఫై అయి మెయిన్స్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఒకే హాల్టికెట్ నెంబర్ ఉంటుంది. కానీ టీజీపీఎస్సీ ఈసారి మెయిన్స్ పరీక్షకు కేటాయించడంలోనే అభ్యర్థులు అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. సెంటర్ల కేటాయింపులలోను మరొక హాల్ టికెట్ నెంబర్ గోల్మాల్ జరిగిందని ఆరోపణలున్నాయి. హాజరైన అభ్యర్థుల సంఖ్య కూడా 21075 నుండి 21085కు పెరిగింది. పక్క పక్కన, దగ్గర దగ్గర, వరుస హాల్ టికెట్ నెంబర్లపై పరీక్ష రాసిన అభ్యర్థులకు ఒకే మార్కులు రావడం పరీక్షా నిర్వహణ విధానాన్ని మొత్తాన్ని ప్రశ్నిస్తోంది. ఇలాంటివి కొన్ని వందల కేసులు ఉన్నాయి. కొన్ని పరీక్షా కేంద్రాల్లో బాగా మార్కులు సాధించిన వారు 72శాతం నుండి 76శాతం ఉండగా కొన్ని కేంద్రాల నుండి పరీక్ష రాసిన వారు 22 నుండి 38శాతం మాత్రమే ఉండడం గమనార్హం. టాపర్ల జాబితాలోనూ కేవలం రెండు సెంటర్ల నుండే 74 మంది ఉన్నారు. మొత్తం719 మందికి ఒకే మార్కులొచ్చాయి. ఇవన్నీ మూల్యాంకనం తర్వాత బయటపడ్డ అవకతవకలు. పేపర్లు దిద్దవలసిన విదానం ప్రక్రియ బ్లూ ప్రింట్ లేకుండానే జరగడం విడ్డూరం. సహజంగా రాష్ట్రంలో నిర్వహించే పోటీ పరీక్షలకు తెలుగు అకాడమీ పుస్తకాలే ప్రమాణంగా భావిస్తారు. వాటిలోని సమాచారమే ప్రామాణికమైనదిగా స్వీకరించి మూల్యాంకనం ఉంటుంది. కానీ విచిత్రంగా మన సర్వీస్ కమిషన్ వికీపీడియాలోని సమాచారాన్ని ప్రాతిపదికగా తీసుకొని మార్కులు కేటాయించడం దారుణం. ప్రొఫెసర్లు దిద్దవలసిన పేపర్లు కొత్తగా డిగ్రీ కళాశాలలకు లెక్చరర్లుగా పదోన్నతి పొందినవారు, కాంట్రాక్టు సిబ్బంది కోచింగ్ సెంటర్ల ఫ్యాకల్టీ కూడా ఈ మూల్యాంకన ప్రక్రియలో పాల్గొనడం న భూతో న భవిష్యతి. తెలుగు మీడియం పేపర్లు కూడా ఇంగ్లీష్ మీడియం ఎగ్జామినర్లు దిద్దడంతో తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్రమైన అన్యాయం జరిగినట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇంగ్లీష్ మీడియం అభ్యర్థులు దాదాపు 90 శాతం ఎంపిక కాగా తెలుగుమీడియం అభ్యర్థులు పదిశాతంలోపే యున్నారు. ఇది అనేక అనుమానాలను బలపరు స్తున్నాయి. ఏ రకమైన మెటీరియల్ అందుబాటులో లేకున్నా ఉర్దూ మీడియం అభ్యర్థి టాప్ మార్కులతో నిలవడం దేనికి సంకేతం? అసలు చేతిరాత చూసి మార్కులు వేసి అభ్యర్థుల తలరాత మార్చే శారని వింటున్నాం. రోజుకు వందకు పైగా జవాబు పత్రాలు దిద్దడం ఎలా సాధ్యమవుతుంది? రీకౌంటింగ్ కూడా హడావుడిగా ఆరు రోజు ల్లోనే తొమ్మిది వేల పేపర్లకు పూర్తి చేశారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## ఎవరి ఆంక్షలకు భయపడేది లేదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మనం తెలంగాణ వాళ్లమని.. ఎవరి ఆంక్షలకు భయపడేది లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. ఎవరికీ ఈ అడ్డా జాగీరు కాదని చెప్పుకొచ్చారు. ఈ నా జన్మభూమి భవిష్యత్తులో కర్మ భూమి కావచ్చని పేర్కొన్నారు. సిద్దిపేట రావాలంటే కొందరు ఇదేదో ప్రైవేట్ ప్రాపార్టీగా కేజీఎఫ్ అడ్డాగా భావిస్తున్నారని తెలిపారు. చింతమడక కేసీఆర్‌ను కన్న గడ్డ అని.. ఇక్కడ ఎవరి ఆంక్షలు చెల్లవని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అడ్డా నుంచి కవిత సంచలన కామెంట్స్ చేశారు.

ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో కవిత పాల్గొన్నారు. రామాలయం నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు బతుకమ్మను తీసుకొచ్చి మైదానంలో ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు కవిత. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు కవిత. తెలంగాణ రాష్ట్రం వస్తుందన్న నమ్మకం ఎవరికీ లేని నాడు గులాబీ జెండాతో పాటు ముందుకు కేసీఆర్ సాగారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి బాటలు వేసింది చింతమడక అని ఉద్ఘాటించారు. ఎవరికైనా సొంత గ్రామానికి వెళ్తే సంతోషం కలుగుతోందని చెప్పుకొచ్చారు. ఈ గడ్డ నుంచి ఒక ఉద్యమం పుట్టిందని, దాని నుంచి దేశ చరిత్ర మారిందని నొక్కిచెప్పారు. ఈ ఏడాది ప్రత్యేక పరిస్థితిలో తాను చింతమడకకి వచ్చానని తెలిపారు. చింతమడక నేర్పిన సంప్రదాయం, ధైర్యంతో తెలంగాణ అంతా తిరిగి బతుకమ్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటానని కవిత ఉద్ఘాటించారు.

## లైంగిక వేధింపుల ఆరోపణలు.. కేఏ పాల్‌పై కేసు నమోదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తనను లైంగికంగా వేధించాడంటూ కేఏ పాల్‌పై ఓ యువతి ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మరో 24 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాగల 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ పరిస్థితులపై విపత్తుల నిర్వహణ సంస్థ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, రాబోయే 24 గంటల్లో ఏర్పడనున్న అల్పపీడనంతో పాటు, సోమవారం నాటికి తూర్పు మధ్య, ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది మంగళవారం నాటికి మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది.

ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరాన్ని దాటవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వాతావరణ మార్పుల కారణంగా రాష్ట్రంలో సోమవారం నాడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం అధికంగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించింది. అధికార యంత్రాంగం కూడా ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

8 రాష్ట్రాలకు భారీ వర్ష సూచన : జాబితా విడుదల చేసిన ఐఎండీ

నేడు సెప్టెంబర్ 22 (సోమవారం) ఎనిమిది రాష్ట్రాల్లో భారీ వర్షపాతం నమోదు కానున్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ ) తెలిపింది. అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నట్లు పేర్కొంది. అండమాన్ నికోబార్ దీవుల్లో ఈదురు గాలులు (40-50 కి.మీ. వేగంతో), ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఇప్పటికే తెలంగాణలో శ్రీశైలం జలాశయానికి జూరాల ) , సుంకేశుల ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టుకు 2,52,524 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 3,72, 246 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35, 315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,311 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అటు నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు నిండు కుండలా మారింది. ఈ క్రమంలో సాగర్ 26 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేశారు.

## ఆర్ఆర్ఆర్ అల్కైన్‌మెంట్‌పై
# ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అల్కైన్‌మెంట్ మార్పు, తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం తన స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. మొత్తం 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో ఈ రోడ్డుకు 100 మీటర్ల వెడల్పుతో నిర్మించాలని హెచ్ఎండిఏ నోటిఫికేషన్‌ను ఇచ్చింది. దీనికోసం భూములు తీసుకుంటామని ప్రకటించారు. అట్లాగే రైల్వే ట్రాక్ కొరకు మరొక 40 అడుగులవెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నది. ఇంతకు ముందు మొదటి అల్కైన్‌మెంట్ తయారుచేశారు. తర్వాత దాన్ని మార్చి రెండవసారి అల్కైన్‌మెంట్ చేశారు. ఇప్పుడు మూడో అల్కైన్‌మెంట్‌ను తయారుచేసి విడుదల చేశారు. ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి వున్న వారి భూముల్లోకి రోడ్డు మార్గం లేకుండా ఎకరం, రెండెకరాలు, మూడెకరాలున్న చిన్న సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డుకోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయి. ఈ భూములను నమ్ముకునే బ్రతుకుతున్నామని, మరో అవకాశం లేదని, భూములు ఇవ్వడానికి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రింగ్‌రోడ్డు అల్కైన్‌మెంటును ఎందుకు మార్చుతున్నదో స్పష్టత నివ్వాలి. కేవలం కొద్దిమంది పెద్దల ప్రయోజనాల కోసం సామాన్యమైన చిన్నరైతుల జీవితాలను దెబ్బతీసేటువంటి వైఖరిని సిపిఐ(ఎం) పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఆర్ఆర్ఆర్ భూబాధితుల సమస్యలపై సెప్టెంబర్ 23న హైదరాబాద్‌లో ఆయా జిల్లాల, మండలాల బాధ్యులతో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని జాన్ వెస్లీ తెలిపారు.

# సాగర తీరంలో అద్భుత ప్రదర్శన

● నర్సరీ మేళాకు పోటెత్తిన పచ్చదన ప్రియులు ● కన్నులపండుగ చేస్తోన్న మొక్కలు, సేంద్రియ ఎరువులు
● విత్తనాలు, ఔషధ, అలంకార, విదేశీ పండ్లు, పూల మొక్కలు సహా 150కి పైగా స్టాల్స్‌లో ఉత్పత్తుల ప్రదర్శన



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సాగరతీరంలోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో నర్సరీ మేళా సందర్శకులను ఆకర్షిస్తోంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన అరుదైన మొక్కలు, సేంద్రీయ ఎరువులు, విత్తనాలు, ఔషధ మొక్కలు, అలంకార మొక్కలు, విదేశీ పండ్ల రకాలు, పూల మొక్కలు సహా 150కి పైగా స్టాల్స్‌లో వివిధ ఉత్పత్తులు ప్రదర్శనకు ఉంచారు. హుసేన్ సాగర్ తీరంలో ఈ అద్భుతమైన పచ్చదన ప్రదర్శన సందడిగా సాగుతోంది. ఇండోర్, అవుట్‌డోర్ మొక్కలు, బోన్సాయ్, క్రీపర్స్, వాటర్ లిల్లీస్, ఎగ్జాటిక్ ప్లాంట్స్, కోకో పీట్, గార్డెన్ పరికరాలు, పూల కుండీలు, స్టాండ్లు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఆధునిక సాంకేతికతలైన వర్టికల్ గార్డెనింగ్, టెర్రస్ గార్డెనింగ్‌పై పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఏపీ, కోల్‌కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, పుణె, షిర్డీ, కడియం, చెన్నై, వెస్ట్ బెంగాల్ వంటి ప్రాంతాల నుంచి వచ్చిన పూల మొక్కలు కొలువుదీరాయి. వెస్ట్ బెంగాల్‌లోని కాలీపంగ్ నుంచి తీసుకొచ్చిన ఎగ్జాటిక్ ప్లాంట్స్ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో రూ.30 నుంచి రూ.3 లక్షల వరకు విలువైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి. కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరాల్లో టెర్రస్ గార్డెనింగ్‌లో పెంచడానికి అనువైన అరుదైన రుద్రాక్ష, మందారం, బే లీఫ్, ఔషధ మొక్కలు, హైబ్రిడ్ రకాలు, విదేశీ పండ్ల మొక్కలు సహా వివిధ రకాల అలంకార మొక్కలు, పండ్ల, పూల మొక్కలు ఈ మేళాలో సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. నగరవాసులు, గృహిణులు, యువత ఈ మేళాను సందర్శించి, సిటీ గార్డెనింగ్, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన పెంచుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ సంరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. రసాయన ఎరువులకు ప్రత్యామనాయంగా సహజ, సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా ఉత్పత్తి చేసిన పంటలు, ఆహారంపై ఆసక్తి పెరుగుతోంది. ఈ క్రమంలో ఈ మేళాలో వేపపిండి, కానుగ పిండి, ఆముదం, ఆవాల పొడి, సీతాఫలం విత్తనాల పొడి వంటి సేంద్రీయ ఎరువులు, సేంద్రీయ పురుగుమందులు నర్సరీ మేళాలో అందుబాటులో ఉన్నాయి. "మొక్కలు పెంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం, సేంద్రీయ జీవనం సాధ్యమవుతుంది. ఇంట్లో టెరారియం వంటి చిన్న ఎకోసిస్టమ్‌ను సృష్టించడం ద్వారా పచ్చదనాన్ని పెంచవచ్చు," అని ఓ నర్సరీ నిర్వాహకుడు తెలిపారు. సందర్శకులు నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి, అరుదైన మొక్కలు, విత్తనాలు, సేంద్రీయ ఎరువులను కొనుగోలు చేస్తున్నారు. "షో ప్రారంభంలో వస్తే తాజా మొక్కలు, కావలసిన రకాలు సులభంగా దొరుకుతాయి. గార్డెనింగ్ చేయడం వల్ల మనసు ఆహ్లాదంగా ఉంటుంది," అని ఓ సందర్శకుడు చెప్పారు. "చెట్ల ప్రేమికులు, గార్డెనింగ్ ఔత్సాహికులు తప్పకుండా ఈ మేళాను సందర్శించాలి. పాట్స్, పాటింగ్ మిక్స్‌ల నుంచి అన్ని రకాల మొక్కల వరకు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి," అని నర్సరీ మేళా ఇంచార్జ్ ఖాలీద్ అహ్మద్ వివరించారు.

## టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులను
# ప్రభుత్వంలో విలీనం చేయాలి

● వారి సమస్యలను పరిష్కరించాలి ● ఆర్టీసీ టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.హనుమంతు ముదిరాజ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలన్నింటినీ ఒకటి రెండు మినహా దాదాపుగా పూర్తిగా నెరవేర్చడం జరిగింది. కానీ ఆర్టీసీ ఉద్యోగులకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలను మాత్రం నెరవేర్చడం లేదు. ఆర్టీసీ ఉద్యోగులు రోజుకు 16 గంటల వరకు పనిచేస్తూ శారీరకంగా మానసికంగా అలసిపోయారని అందువలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఉద్యోగులపై దృష్టి పెట్టి వెంటనే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసి యూనియన్లను అనుమతించి వేతనాలు పెంచి సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి ని టీజీఎస్ ఆర్టీసీ టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , వికారాబాద్ జిల్లాడిసిసి ప్రధాన కార్యదర్శి కావలి హనుమంతు ముదిరాజ్ కోరారు. ఆర్టీసీ ఉద్యోగులు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మీరు ముఖ్యమంత్రిగా రావాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేసి బీఆర్ఎస్ పార్టీ ఓటమికి కూడా కారణమైన ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను మరచి పోవడం ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గా దాన్ని గుర్తించాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తే ఆర్టీసీ ఉన్నంతవరకు మీ పేరు చిరస్థాయిగా నిలుస్తుందని హనుమంతు ముదిరాజ్ గుర్తు చేశారు. ఆర్టీసీలో యూనియన్ లు లేక యాజమాన్యం నియంతగా వ్యవహరిస్తుందని అందువల్ల తప్పకుండా ఆర్టీసీలో యూనియన్ అనుమతించి సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా 2021,2025 వేతన సవరణలు చేయాలని రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఇట్టి సమస్యలతో ఆర్టీసీ ఉద్యోగులు నిరాశకు లోనయ్యారని నీ మీద నమ్మకాన్ని వాము చేయకుండా వెంటనే మా సమస్యలు పరిష్కరించాలని హనుమంతు ముదిరాజ్ కోరారు. మహాలక్ష్మి స్కీంతో ఆర్టీసీ మంచిగా నడుస్తున్నప్పటికీ యాజమాన్యం నానా రకాలుగా వేధిస్తూ ఆర్టీసీ ఉద్యోగులను డబ్బులు తీసుకురావాలని ఫ్రీ టికెట్లు కాకుండా డబ్బులు ఇచ్చేవారిని ఎక్కించుకోవాలని ప్రతి ఒక్కరి డిపోలో అధికారులు వేధిస్తున్నారని ఫ్రీ క్రికెట్ లతో మాకు సంబంధం లేదు అనే విధంగా వ్యవహరిస్తున్నారని వెంటనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ దీని పైన తగిన చర్యలు తీసుకోవాలని హనుమంతు ముదిరాజ్ కోరారు.

## బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా ఆరంభ మయ్యాయి. ఈ క్రమంలో ఆదివారం నాడు బీ ఆర్ ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో తెలంగాణ భవన్ లో కనువిందుగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలతో భవన్ ప్రాంగణం భవన్ హోరెత్తింది. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ఉమ తో పాటు పలువురు బీ ఆర్ ఎస్ ముఖ్య మహిళా నేతలు బతుకమ్మ ఆడుతు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం, తెలంగాణ భవన్ లో మధ్యాహ్నం 12.00 నుండి (భోజనం తర్వాత) ఘనంగా నిర్వహించారు. వీరితో పాటు ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ ప్రస్తుత , మాజీ మహిళా ప్రజాప్రతినిధులు (ఎమ్మెల్యేలు , మాజీ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ,మాజీ ఎంపీ లు , జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్లు , కార్పొరేషన్ మాజీ ఛైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కమిషన్ సభ్యురాలు, మాజీ రీజనల్ ఆర్గనైజర్లు, పార్టీ సీనియర్ నాయకురాలు, కార్యకర్తలు) తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవడంలో సర్కార్ విఫలం

● బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు విమర్శ ● తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. ప్రీ మాన్ సూన్ ముందు నాలాలన్నీ క్లీన్ చేయాలని, . గతంలో కేసీఆర్ నాయకత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నీ క్లీన్ చేయించేవారని గుర్తు చేశారు. వరద ముంపుకు గురైన 1500 కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది. ఈ మేరకు ఆదివారం సికింద్రాబాద్ రాంగోపాల్ పేట డివిజన్ లోని కస్తూర్బానగర్ లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయానా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ నాలాలు క్లీన్ చేయకపోవడం వల్ల నాళాల నుండి వరద వచ్చిందన్నారు. ఈ వరద వల్ల ఇంట్లో ఉన్నటువంటి నిత్యవసర వస్తువులు కూడా కొట్టుకుపోయాయి. తినడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రి స్వయానా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ ఒక రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదు. హైదరాబాద్ నగరంలో 7 , 8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారు.. చనిపోవడానికి కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. ప్రజలకు కనీస సహాయ సహకారాలు కూడా చేయలేదు. శ్రీనివాస్ యాదవ్ గారు వివిధ బస్తీలో 1500 మంది కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందించారు. ప్రభుత్వం విఫలమైంది.రేవంత్ రెడ్డి పట్టించుకోలేదు కానీ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు మాత్రం తన వంతు సహాయంగా బస్తీ వాసులను ఆదుకుంటున్నారు. రోడ్లు గుంతల మాయమైపోయాయి. గుంతలు పూడ్చే తెలివి లేదు గాని ఫోర్త్ సిటీ గురించి మాట్లాడుతున్నాడు. ఉన్న సిటీలో నాలాలు బాగా చెయ్. రోడ్లు బాగా చెయ్. ఫోర్త్ సిటీ కాంట్రాక్టర్ల కోసం ఆరాటం చేస్తున్నాడు.

రేవంత్ రెడ్డి పూర్తిగా పరిగణించి బజార్లో నిలిచి ఉన్నాడు.. కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదట. ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు మేమే పార్టీ మారినమని ట్విట్టర్ లో పెట్టుకున్నరు.. పదిమందిని పార్టీలో చేర్చుకున్నామని పిసిసి మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించాడు.. మీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజం సమీక్షలో పార్టీ మారిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.. ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయంలో రాహుల్ గాంధీకి కనిపిస్తడు.. కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని కండువా కప్పుకున్నంత మాత్రాన పార్టీ మారినట్టు కాదని సిగ్గు లేకుండా చెబుతున్నాడు.. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సరైన సమయంలో మీకు బుద్ధి చెబుతారు.. రాష్ట్రంలో ఎక్కడైతే వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో సహాయం అందించాలి.బతుకమ్మ పండుగ వచ్చింది. పండుగ పూట వీధి దీపాలైనా వెలిగేటట్టు చూడు. రాష్ట్ర ప్రజలందరికీ, అక్క చెల్లెలు అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు. పల్లెటూర్లలో గ్రామాల్లో కేసీఆర్ ఉన్నప్పుడు మిషన్ కాకతీయలో చెరువులు బాగా చేసి బతుకమ్మ మెట్లు కట్టించాడు. బతుకమ్మ ఘాట్లు కట్టించాడు. పండుగను అద్భుతంగా జరిపించుకోవడానికి ఫ్లడ్లైట్లు, రోడ్లు, సౌకర్యాలు ఏర్పాటు చేసేవాడు. ఈరోజు బతుకమ్మకి రేవంత్ రెడ్డి ఒక రూపాయి ఇవ్వలేదు.. లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు.. పండుగ పూట చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లో డీజిల్ పోయడానికి లేదు.. మాటలకు ఎక్కువ చేతులకు తక్కువ ఇది రేవంత్ పాలన.. ఈ పండుగ పూటైనా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసి అతిపెద్ద పండుగైన బతుకమ్మ పండుగను జరుపుకునేటట్టు చెయ్.. నీ రెండు సంవత్సరాల పాలనలో గ్రామాలు మురికి కూపాలుగా మారాయి.. వరదల్లో మునిగిపోయినటువంటి పంట పొలాలకు నష్టపరిహారం అందించు.. వరదల్లో మునిగిపోయిన పేద ప్రజలకు నిత్యవసర వస్తువులను అందించు అని హరీష్ రావు అన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 22 సెప్టెంబర్ 2025

suryaeditpage@gmail.com

## ప్రకృతికి వికృతి గతి ??

చెట్టులెక్కగలవా?
చెట్లు ఉంటేగదా!!
గుట్టలెక్కగలవా?
ఎక్కడి గుట్టలు !!
అన్నీ కంకర కంకర !
నదుల నీళ్లు తాగగలవా??
నదుల నీరంతా మురికి మురికి విషం !
తాగితే మహా ప్రస్థానం !
వికారాల మానవుడు
ప్రకృతిని వికృతి చేసే దానవుడు !!

౨ కందాళై రాఘవాచార్య
8790593638

## బతుకమ్మ ఉయ్యాలో



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
బంగారు బతుకమ్మ ఉయ్యాలో
శిబ్బి పెట్టి పేర్చె ఉయ్యాలో
చిత్రమైనదమ్మ ఉయ్యాలో
తంగేడు పువ్వుల ఉయ్యాలో పసుపు
బంగారంమైపోయే ఉయ్యాలో
మందార పూవ్వుల ఉయ్యాలో
కుంకుమ్మ ఎరుపాయె ఉయ్యాలో
పోక బంతి పూల ఉయ్యాలో
సొగసైన బతుకమ్మ ఉయ్యాలో
చామంతి పూవుల్ల ఉయ్యాలో
చక్కనైన దమ్మ ఉయ్యాలో
కట్ల పులు పెడితే ఉయ్యాలో
కంటి నిండ రంగు ఉయ్యాలో
బంతి, గునుగు పూలు ఉయ్యాలో
ఎంతో ఎత్తు పెరుగు ఉయ్యాలో
గుమ్మడి పువ్వు పెడితే ఉయ్యాలో
గౌరి తాను నిలిచు ఉయ్యాలో
అన్ని రకముల పుల ఉయ్యాలో
అందమైన తల్లి ఉయ్యాలో

- బొమ్మిదేని రాజేశ్వరి,
9052744215

## బతుకమ్మ - బ్రతుకమ్మ



రాతిరి ఆకాశంలో నక్షత్రాలు
ఉదయం భువిపై విరిసే విరులు
చీకటింట్లో పెట్టని చిరు దివ్వెలు
ఆహ్లాద అనురాగాల పరిమళాలు!
వానలు కురిసి పూలు పూసే కాలంలో
వాగులు వంకలు నిండిన సమయంలో
క్రిమి కీటకాలు నీటిలో చేరిన వేళల్లో
నివారించు బతుకమ్మ పూలు నీళ్ళల్లో!
బతుకమ్మ పండుగ ప్రారంభం గా
బొడ్డెమ్మ ను భక్తితో పేర్చి ఆడంగా
రంగురంగుల పూలతో ప్రకృతి నిండుగా
తీరొక్క పూలు ఏరేరి తెచ్చిరి ఇష్టంగా!
ఆశీస్సులు అందించుమని బతుకమ్మ
ఆడిరి అమ్మలక్కలు బొడ్డెమ్మలు
అతిథులై వచ్చిన ఆడపడుచులు
అందరు కలిసి గౌరికి మొక్కిరి మొక్కులు!
ఏడాది కొకసారి బతుకమ్మ
ఎనుక ముందైనా వచ్చి పోవమ్మ
ఎనుకటి జ్ఞాపకాలు ఒకసారి బతుకమ్మ
ఎరుకచేసుకొన్న వెనక్కిపోలేని బ్రతుకమ్మ!

పట్లొళ్ళ బక్కారెడ్డి
9705315250

## ఈరోజు... అద్వితీయం

మనసు గుడిలో
స్నేహవలపు తలపులను కలబోసిన
ఓయీ భాస్కరా!
అద్వితీయం, అపూర్వం
నీ...జన్మదినోత్సవ,ఉద్యోగప్రవేశాల
కలయికైన నేటి ఈ శుభదినం.

ఆనందోత్సాహాలు,ఆర్థికప్రోత్సాహాలు,
ఆయురారోగ్యాలు
సమకూరే సాధనోత్సవమిది.
ప్రతిభతోనే పదవులు ప్రాప్తిస్తాయి,
ప్రతిభావంతులకు అవి ఎదురొస్తాయని
నిరూపిస్తూ,
ప్రయోజకత్వానికి పరమార్థంగా,
ఉద్యోగ శిక్షణా శిబిరానికి
నీకై...స్వాగతద్వారాలు తెరుచుకున్నాయి,
భవిష్యత్ బాటకు పూలు పరిచాయి.

నీ విశేష భవిత
మూడు పువ్వులు,
ఆరు కాయలుగా వర్ధిల్లాలని,
పదోన్నతులతో సాగాలని,
జీవితం ఆనందమయం కావాలని
ఈ మమతానుబంధం ఆకాంక్షిస్తోంది.

చిన్న మాట...
పట్టువదలని తత్వం,
నిరంతర కృషి,శ్రమే ధ్యేయంగా కలిగి
ప్రేమతో ఒలకబోసే
పలకరింపుల ఖజానానుండి
మితమైన మాటల మొగ్గలతో,
ఆత్మీయతతో కూడిన
మనసు పూల సుగంధాలతో,
అమితమైన చిరునవ్వుల తోరణాలతో
సాగిపో మున్ముందుకు
విజయశిఖరాల చుంబనకై.

వేమూరి శ్రీనివాస్
9912128967

# బలరామకృష్ణుల బాల క్రీడా విన్యాసాలు

## శ్రీ మహాభాగవత కథ-53





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

**కంll చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

గర్గ మహాముని వల్ల నామకరణం పొందిన బలరామకృష్ణులిరువురు బాల్యక్రీడలు ఆరంభించారు. వచ్చీరాని ముద్దుమాటలు పలకడం మొదలు పెట్టారు. వారిని చూసి గోపకులంలో వారంతా ఆనందించసాగారు. వీరి బాల్యక్రీడలు గమనించిన ఋషులంతా, ఇక త్వరలోనే తమకు మేలు కలగబోతున్నదని సంతోషించారు. బాల్యక్రీడలలో భాగంగా వారిద్దరూ ఏం చేసినా చూడాలనే తన్మయ భావం కలిగేది అందరికీ. శ్రీమహావిష్ణువు బాలకృష్ణుడి అవతారంలో తన లీలలు చూపించసాగాడు. బాలలంతా చిన్ని కృష్ణుడిని తమ నాయకుడిగా భావించి భక్తితో చూసేవారు. అల్లరి చేయవద్దని తల్లి యశోద బెదిరిస్తే చిన్ని కృష్ణుడు వెంటనే అలకను అభినయిస్తూ దూరంగా వెళ్లిపోయేవాడు. గోపికల ఇండ్లలో వెన్నంతా తిని, తన ఇంటికి వచ్చి, ఏమీ తెలియనివాడిలాగా తల్లిదగ్గరికి చేరి బువ్వపెట్టమనేవాడు. గోపకుమారులతో కలిసి రకరకాల క్రీడా విన్యాసాలను ప్రదర్శించేవాడు. బాలకృష్ణుడు బాల్యదశను నటిస్తూ లీలలు చేస్తుంటే, ఆ అల్లరిని భరించలేని గోపకాంతలు సహనం నశించిపోగా యశోద దగ్గరికి వచ్చి ఇలా మొరపెట్టుకునేవారు.

**క: బాలురకు బాలు లేవని, బాలెంతలు మొరలు వెట్ట పకపక నగి**
**బాలుండాలము సేయుచు నాలకు గ్రేపులను విడిచె నంభోజాక్షీ!!**
**క: పడతీ! నీ బిడ్డడు మా, కడవలలో నున్న మంచి కాగిన పాలా**
**పడుచులకు బోసి చిక్కిన, కడవల బో నడిచె నాజ్ఞ గలదో లేదో?**
**క: ఆడం జని వీరల పెరు, గోడక నీసుతుడు త్రావి యొకయించుక తా**
**గోడలి మూతిం జరిమిన, గోడలు ముచ్చనుచు నత్త గొట్టె లతాంగీ!!**

ఆవుల దూడలను వదిలేస్తున్నాడనీ, కడవలలో పాలు తోటి పిల్లలకు పోస్తున్నాడనీ, పెరుగు తాగి కొంత కోడలు మూతికి రాసి పోతున్నాడనీ, ఒక ఇంటి కడవలు మరో ఇంట్లో పెడుతున్నాడనీ, చన్ను పట్టి గీరేసి పారిపోతున్నాడనీ, పేరేమిటి బాబూ అని అడిగితె పెదవి కొరికాడనీ, స్నానం చేస్తున్న అమ్మాయి చీర ఎత్తుకుపోయాడనీ, ఎత్తుకు పోతా వస్తావా అని ఆడపిల్లను అడుగుతున్నాడనీ, బిడ్డ జుట్టును లేగదూడ తోకకు కట్టాడనీ, గోపికల వెనుక చేరి చేయకూడని పనులు చేస్తున్నాడనీ పిర్యాదు చేశారు. ఇంకా ఇలా అన్నారు:

**క: ఓ యమ్మ ! నీ కుమారుడు, మాయిండ్లనుబాలు బెరుగు మననీడమ్మా !**
**పోయెద మెక్కడికైనను మా యన్నల సురభులాన మంజుల వాణీ !**

తమ ఇళ్లలో పాలుగాని, పెరుగు గాని ఉండనీయడం లేదని, ఆవుల సాక్షిగా తామెక్కడికైనా పోతామని, ఇక్కడైతే వుండలేమని, తమకు వేరే దారి తోచడం లేదని యశోదతో చెప్పుకున్నారు గోపకాంతలు. అలా తన చిన్ని కృష్ణుడి మీద అభియోగాలు మోపుతున్న గోపికలతో యశోదాదేవి, "ఓ గోపికలారా! చిన్ని కృష్ణుడు ఎక్కడికీ పోకుండా నా దగ్గరే కూర్చుని పాలు తాగుతున్నాడు. మా కన్నయ్య నన్ను విడిచి పోనేపోడు. పొరుగింటికి పోయే మార్గం కూడా ఎరుగడు. ఇలాంటి పసిబిడ్డను పట్టుకుని అల్లరి చేయడం మీకు తగదు. నా బిడ్డకు ఏమీ తెలియదు. నా బిడ్డమీద నిందలు మోపకండి" అని అన్నది. గోపికలను సమాధానపరచి పంపించిందే కాని కొడుకును మందలించ లేదు. గోపికలు తన మీద పిర్యాదు చేస్తుంటే చిన్ని కృష్ణుడు ఏమీ తెలియని అమాయకుడిలాగా, తనలో ఎలాంటి కపటం కనబడనీయకుండా తల్లి రొమ్ముకు తల ఆనించి ముచ్చటగా ఆడుకోసాగాడు.

ఇదిలా వుండగా ఒకనాడు, బలరాముడు, తోటి గొల్లపిల్లలతో కలిసివచ్చి, కృష్ణుడు మన్ను తిన్నాడని తల్లి యశోదకు చెప్పాడు. మన్నెందుకు తిన్నావని తల్లి కొడుకును చెయ్యి పట్టుకుని ప్రశ్నించింది. తాను మన్ను తినడానికి పసిబిడ్డను కాననీ, ఆకలితో కూడా లేననీ, తాను వెర్రివాడిని కాననీ, వాళ్ల మాటలు నమ్మవద్దనీ, తనను ఆమెతో కొట్టించాలని వారు అలా చెప్పుతున్నారనీ, తాను చెప్పేది తప్పో-ఒప్పో తన నోరు చూసి చెప్పమనీ, అప్పుడు దండించమనీ అంటూ లీలామానుష విగ్రహుడైన ఆ కృష్ణుడు తన నోరు తెరిచి చూపించాడు తల్లి యశోదాదేవికి.

అప్పుడి యశోదకు కృష్ణుడి నోటిలో సముద్రాలు, పర్వతాలు, అరణ్యాలు, భూమండలం, అగ్ని, సూర్యుడు, చంద్రుడు, అష్టదిక్పాలకులు మొదలైన వారితో కూడి వున్న బ్రహ్మాండం మొత్తం కనిపించింది. చూసి విభ్రాంతురాలై ఇలా అనుకున్నది:

**మ: కలయో ! వైష్ణవ మాయయో ! యితర సంకల్పార్థమో ! సత్యమో!**
**తలపన్ నేరక యున్నదాననొ ! యశోదాదేవి గానో ! పర**
**స్థలమో ! బాలకుండెంత ! యీతని ముఖస్థంబై యజాండంబు ప్ర**
**జ్వలమై యుండుట కేమి హేతువొ ! మహాశ్చర్యంబు చింతింపగన్!**

చిన్న పిల్లాడేమిటి, అతడి నోట్లో బ్రహ్మాండం కనిపించడం ఏమిటి! అనుకుంది. ఇతడు బాలుడిలా కనిపిస్తున్న శ్రీమహావిష్ణువే! ఇది యథార్థం అని మనసులో నిశ్చయించుకుని అతడిని స్తుతించింది. ఆమెలో వైష్ణవ మాయను ఆవరింపచేశాడు కృష్ణుడు. కాసేపట్లో ఆ మాయనుండి తేరుకుని, కొడుకు విషయం మరచిపోయింది. బాలుడిని తన ఒడిలో కూచోబెట్టుకుని వేడుకగా బుజ్జగించింది.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## కౌలు రైతు..!



గింజ గింజకు ముక్కుబడి
అరువు రాశిలో
కూరుకుపోతూ
గిట్టని పంట కింది
నలిగిపోతూ
కన్నీళ్ళను తాగి దప్పిక
తీర్చుకుంటాడు
బురద మట్టిలో అడుగులేస్తూ
విధి విదిలించిన గింజల్ని
హత్తుకుని
అకాల వర్షానికి
ప్రణమిల్లుతాడు
గూడు చెదిరిన జీవితానికి
అతుక్కుపోతూ కాలం
గడుపుతాడు
పంపకాలకే పంటను
ధారపోస్తూ
పిప్పికాయలతోనే
మురిసిపోతూ
అదునుకు రాని చేను
సెలకల్లో ఒదిగి
నాలుగు గింజల కోసం
వెంపర్లాడుతాడు
కొండంత కూలి రేటుకు
సొమ్మసిల్లుతూ
ఇసుమంత గిట్టుబాటుకు
తలొంచుతూ
దళారీ వ్యవస్థలో
సతమతమౌతాడు
మట్టిని నమ్మిన కౌలు రైతు
వెట్టి చాకిరీ చేతుల్లో
చిక్కిపోతూ
చెమట చుక్కల సాక్షిగా
ఒట్టి చేతులతో
సన్నగిల్లిపోతున్నాడు
నష్టాల ఊబిలో
కూరుకుపోతున్నాడు
కోలుకోలేని కౌలు రైతు
కరిగిపోతున్నాడు

- నరెద్దుల రాజారెడ్డి
9666016636

## కాలం నిర్ణయిస్తుంది



ఏదైనా కాలం
నిర్ణయిస్తుంది సోదరా నీవు నేను
ఎంటబడితే వస్తుందా
ఎవరితో ఏం చేయించాలో కాలం
నిర్ణయించాలి మనం ఎప్పటికీ
నిమిత్త మాత్రమే..
నీవేదో ఊగిపోతూ ప్రసంగిస్తావు
లేనిదాని కోసం పరుగులు తీస్తూ
అన్నీ కావాలని
ఎండమావుల వెంట తిరుగుతూ
కాలం బోధించే సత్యం ాగ్రహించలేవా...
నీవేదో గొప్పోడివని భ్రమపడి
నలుగురిని నిందిస్తూ ఉంటావు
కాలం చేసే
మాయాజాలములో నీవెంత
కాలగర్భంలో కలిసిన
చరిత్రను అడుగు..
సత్కారమనేది ఆభరణం కావచ్చు
కానీ దాన్ని ధరించే అర్హతలు కావాలి
నీవు సృష్టించిన కొత్త పోకడలు ఏవి
నలుగురు మెచ్చిన వాక్యము ఏది..?
మట్టి గర్భంలో విత్తుకేమి తెలుసు
నింగిని ముద్దాడుతానని
కొమ్మల చేతులు చాచి ఎదుగుతానని
కాలంతో పుట్టింది కాలంతో
కలిసిపోయింది..
కాలమే ఎన్నుకుంటుంది మనిషిని
అతనిలో దాగిన సృజన
బయటికి తీసేందుకు
కాలం తపనపడి సృష్టిస్తుంది
ఒక రూపం
శాశ్వతంగా కాలంతో
ఉండిపోయేందుకు..

కొప్పుల ప్రసాద్ 9885066235

## మృత్యు గీతం



జననమే చావుకి జాడ
చావే జననానికి విత్తనం
గాలిలో దీపం ఆరినదంటే
వెలుగు అంతమని అనుకోరాదు
ఆ వెలుగు నక్షత్రమై
ఆకాశంలో చిరునవ్వు చిందిస్తుంది
వెలుగు చీకటిలో లీనమయినా
ఆ వెలుగే శాశ్వతం
చక్రంలా తిరుగుతూనే ఉంటుంది
జీవరహస్యం
చావే కడవగా,బతుకే అలలుగా
మనం కేవలం బుడగల మాత్రమే
బుడగ జలంలో కలిసిపోతే
జలమే నిత్య జ్ఞాపకం
పుట్టిన క్షణాన్నే
మన శ్వాసలో చేరుతుంది మృత్యువు
ఎంతదూరం పరుగెత్తినా గమ్యం అదే
మనుష్యుల గోడలు కూల్చి
నిశ్శబ్దాన్ని మాటలుగా
మలుస్తుంది మరణం
దుర్మార్గుని హృదయంలో
సజ్జనత్వపు దీపాన్ని
వెలిగిస్తుంది మరణం
మృత్యువును ఆపగల వీరుడు లేడు,
అర్థం చేసుకోగల తాత్వికుడు
లేడు.చావును జయించినవాడెవడు?
చావుతో మోసపోయినవాడెవడు?
చావే నిజానికి మనిషి గుండెలో
చిరకాలం దాగి ఉన్న మిత్రుడు
మరణం ఓ ప్రయాణం
గమ్యం వద్దు అనుకున్నా తీరం
చేరడం తప్పదు
అన్నమయ్య పలికిన పాదములలో
గీతలోని యోగములలో
భారతపు వీరుని మరణంలోనూ
మృత్యుసత్య జ్వాలలు మెరుస్తాయి
మరణము అసమానం,
మరణమే సమాధానం,
మరణమే మనిషి నిజస్వరూపం

డా. ఐ. చిదానందం
8801444335

## ఒంటరి తీరం



తీరం వెంబడి
నీ తోడుగా సాగిన
మృదు,మధుర మాటల
ప్రయాణం
నేటికీ అలలు కొన్ని
గుర్తుచేస్తూ మదిని ఇంకా
మండిస్తూనే ఉన్నాయి
కాలం చేరిపేసిన
కొన్ని గతాల గుర్తుల్ని
ఏ కరిమబ్బో నన్ను ఇంకా
తడుపుతూ
కాలం వెనక్కి నెట్టేస్తోంది
కాస్తో కూస్తో ఇంకా మిగిలిన
అజరామర దృశ్యాల్ని
కన్నీటి చారికలు గుర్తు
చేస్తూ
ఇసుక మేటలపై నీ దృశ్య
రూపాన్ని
కొత్తగా ఆవిష్కరిస్తోంది
గడచిన ఆ పాత
మధురిమల్ని
దుఃఖ భరితమై కొత్త
పల్లవుల్ని లిఖిస్తోంది

ఇన్నాళ్లూ నీ కోసం
ఎదురుచూసిన నా దేహం
ఒంటరి ఒడ్డులా
నిస్సహాయంగానే ఉంది
సాగర ఘోసల నడుమ
సందేహాల అలలు
ఇంకా ఉక్కిరిబిక్కిరి చేస్తూనే
ఉన్నాయి
కాలం కంటిపై
నీ జ్ఞాపకాల పూలు
ఇంకా గుభాలిస్తూనే
ఉన్నాయి...!

మహబూబ్ బాషా చిల్లెం
9502000415

## సామాజిక స్పృహతో... రేపటి కాలం కవిత్వం...!




%ూశీవం ఖతీవ్ ష్త్రవ బఖఱషఎఎఅశీషశ్రీవసస్త్రవస శ్రీవస్త్రఱంశ్రీఛ్‌శీతీం శీట ్ష్త్రవ ఫశీతీశ్రీస% అంటారు షెల్లీ. ఎదిరెపల్లి కాశన్న కొన్ని సందర్భాల్లో రాసిన కొన్ని కవితలు చదివితే మనకు షెల్లీ మాటలు గుర్తుకు వస్తాయి. మూల చుక్క తిరుగబడే నిషిద్ధున్ని తర్వాత ముచ్చటగా మూడోసారి తనదైన శైలి కవనాలతో సమాజాన్ని ప్రభావితం చేయడానికి "రేపటి కాలం" పేరుతో మన ముందుకు వచ్చారు కాశన్న."ఆకలి, అవమానం,అంటరానితనం, పేదరికం నన్ను వెంటాడినవి. ఆ గాయాల బాధలు అధిగమించి సామాన్య ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తుతూ, ఎన్నో ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ 'అస్తిత్వ చైతన్యం' కోసం కవిత్వం ద్వారా సమాజ పోకడలో ప్రశ్నిస్తూనే ఉంటానంటారు" కవి.

**"పుట్టలా పెరిగిన ఆస్తులుంటే/ పెద్దల సభ కు అర్హులు/ త్యాగం సేవ/ సామాజిక న్యాయం దండగ"అంటూ పుస్తకంలోని మొదటి కవితలోనే నేటి రాజకీయాలపై 'అందరిదీ అదే దారంటూ 'వ్యంగ్యాస్త్రాలు సంధించారు.**

మాట్లాడాల్సిన సమయంలో మౌనంగా ఉన్నవాళ్లు పోట్లాడాల్సిన సమరంలో వెనకడుగు వేసిన వాళ్ళు పదవుల పందెంలో విజేతలైంద్రు! అంటూ తన అసహనాన్ని అక్షరాలుగా వ్యక్త పరుస్తున్నారు. విజయం అనేది తొలిమెట్టు

రేపటి కాలానికి ఆమె విజయపతాకమనీ, నికత్ విజయాన్ని,స్వర్ణ పతాకాన్ని తెలంగాణ కీర్తిగా అభివర్ణించారు. ఓ కవితలో కులం కంపుతో నిండిన కడుపులను చూడండి/ దేశం వెనుకబడడానికి మీలాంటి అజ్ఞానులే /అంటూ తన అక్షరావేశాన్ని ప్రదర్శిస్తారు. వీరుల త్యాగాన్ని పడమరలో ఉరితీస్తే/తూర్పున ఉదయిస్తుంది!! అంటూనే శాంతి మార్గంలో మబ్బులెన్నో కమ్మినా / విప్లవ తోవన చైతన్యపు పోరుతో నిరంతర గానం చేస్తున్నారు. చిన్న మొక్కను చూసి ఆకాశానికి జ్వరం మొదలైంది! కళ్ళు మూసుకొని పిల్లి పాలు తాగుతుంది/అబద్ధం ఏనాటికీ నిజం కాదంటూ... ఇంకా యుద్ధం మొదల వ్వలేదని ఇప్పుడిప్పుడే కాస్త భూమి వేడెక్కుతుందని ముందస్తుగా హెచ్చరిస్తున్నారు. ఎదుగుతున్న కొద్దీ/ కాలం ఆత్మవంచనకు గురి చేసిందని,ప్రలోభాల ఉచ్చులో పడి పతనం దరికి చేరితే, వాళ్ళు చేసే తప్పుడు పనులకు శిక్ష మనం అనుభవించాలంటూ క్షమించరాని నేరాన్ని లెక్కించారు.

అధికారాలు మీకు/అవమానాలు మాకు/ నీటిమీద రాతల/గాలి మాటల, బూటకాలే నీదంతా/ శూన్య హస్తాల స్వాతంత్ర్యం! మాకెందుకంటూ మేము మనుషులమే/ఈ దేశ మూలవాసుల బతుకుల గురించి గట్టిగానే ప్రశ్నించారు పనికిరాని పాఠాలు చెప్పే కన్నా/ జాతీయవాదం నూరి పోయండి/మనకు,దేశానికి మంచిదే పంతుళ్లూ/ ఇకనుం డైనా దేశభక్తి పాఠాలు బోధించండంటూ దేశాన్ని రక్షించడం కోసం... ఉపాధ్యాయులు నేటి నవభారత నిర్మాణంలో విద్యార్థుల్ని కీలక భాగస్వాములుగా మార్చమని ఓ కవితలో చెప్పారు

దేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్, ప్రపంచం మెచ్చిన లౌకిక,ధృఢ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్, శాంతి,అహింస మార్గాలతో మన దేశ స్వాతంత్ర్యానికి బాటలు వేసిన మహాత్మా గాంధీజీ వంటి మహానుభావుల త్యాగ పరిమళాలను తన అక్షరాల గుండా ప్రసరింప జేశారు.

**అతని పాట రోదన/ రోదనే మంచి పాట/కన్నీటి చుక్క ఒక దృశ్యం/ ఒక్కటొక్కటిగా రాలి సముద్రమైతది/దాహంతో దేపరిల్లు తున్న పెదాలు/ వినసొంపైన పాటను/చెవులు రెక్కించి వింటున్నా యి/ఒకడు పుడతాడు/సమాజంకై జీవిస్తాడు!!** వంటి బలమైన వాక్యాలు పుస్తకంలోని చాలా కవితల్లో పాఠకుల్ని ప్రభావితం చేస్తూనే ఉంటాయి. మనలోని ప్రశ్నల్ని మనమే ప్రశ్నించుకొని, జవాబు వెతుక్కోమంటూ కొంచెం ఘాటుగానే చెప్తుంటాయి.

**ఇవి చౌకీదారు మాటలా/ చౌకబారు మాటలా/ చావు నోట్లో తలపెట్టి ప్రజలు మింగలేక కక్కలేక చస్తున్నారు/ ఆకలి చావుల్లో,అత్యాచారాల్లో, హత్యల్లో నా దేశం ప్రపంచంలోనే నెంబర్ వన్!** అంటూ ఆవేదన తడిసిన అక్షరాలతో తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వెల్లడించారు రచయిత.

**జీవన పోరాటంలో ఆమె రాల్చిన కన్నీటి చుక్కలు మేఘమై,ఒక రాగమై వెళ్ళిపోయిం దని,నువ్వు నా కళ్ళ ముందు లేని వేళ/నిన్ను ప్రపంచానికి పరిచయం చేస్తున్న/ కన్నీటి సిరా నై రాస్తున్న..! అమ్మా** ...అంటూ రచయిత తన అమ్మ గురించి నీ ముద్దుల కొడుకుగా నన్ను గారాబంగా పెంచావు కదా..! అందుకే నువ్వంటే నాకు చాలా ఇష్టం అమ్మ..! నీకు వందనం అంటూ అమ్మ జ్ఞాపకాలలో...కొన్ని కన్నీటి చుక్క లనురాలుస్తారు. పాఠకుల గుండెల్ని తన కన్నీటి అక్షర తడిలో తడిసిపోయేలా చేశారు.

**ఎర్ర బస్సుగా పురుడు పోసుకుని / పల్లె వెలుగై వికసించి/ పొద్దుతో పోటీపడుతున్న ఆర్టీసీ జీవితాంతం పోరాటమంటూ** ఆర్టీసీ కార్మికుల గురించి, ప్రయాణికుల గురించి తనదైనశైలిలో ఓ కవితలో పేర్కొన్నారు.

ఇలా పుస్తకం నిండా అన్ని కవితల్లో సామాజిక అంశాలను ముడిపెట్టి,ప్రజా సమస్య లపై కొంచెం వ్యంగంగా, కొన్ని సందర్భాల్లో సూటిగా కాశన్న తన ఆలోచన లను అక్షరాగ్నులుగా మలిచారు. ఎవరు అవునన్నా

కాదన్నా రేపటి కాలం నలుపుదే!! అంటూ ఒక కవితలో తన ఆత్మవిశ్వాసాన్ని ప్రకటిం చారు. కాశన్న ఆలోచనలతో,భావాలతో మనం ఏకీభవించిన, ఏకీభవించక పోయినా సరే..! ఆయన రచనలు చదివి మనం విశ్లేషించవచ్చు. ఆయన నమ్ముకున్న సిద్ధాం తం,ఆయన జీవన విధానం ఏదైనాప్పటికీ ప్రజాస్వామ్య బద్ధంగా కాశన్న రచ నలను మనం స్వాగతించి ఓ కరచాలనం అందిద్దాం. అంతిమంగా ఏం గెలుస్తుందో.. "రేపటి కాలం" మనుగడకు,సత్యానికి వదిలేసి వారి కలం నుంచి ఇంకా ఎన్నో కవిత్వ సంపుటాలు రావాలనీ, అభినందిస్తూ... మనఃస్ఫూర్తిగా ఆహ్వానిద్దాం.

ఫిజిక్స్ అరుణ్ కుమార్ 9394749536

## గడ్డం లింగస్వామి జాతీయ సాహిత్య పురస్కారానికి ఎంపిక



నల్లగొండ జిల్లా దోమలపల్లి గ్రామానికి చెందిన గడ్డం లింగస్వామిని జాతీయస్థాయిలో శ్రీ శ్రీ కళావేదిక సాహితీ కిరీటి పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీశ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం తెలిపారు. మొట్టమొదటగా ISO గుర్తింపు పొంది ప్రపంచంలోనే అతిపెద్ద సాహిత్య సంస్థ అయిన శ్రీశ్రీ కళావేదిక తెలుగు సాహిత్యంలో కృషి చేస్తు న్న వారికి ప్రతి ఏడాది సాహితీ పట్టాభిషేకం మహోత్సవంలో పురస్కారాలను ప్రదానం చేస్తుంది. ఈ సంవత్సరానికి గానూ సాహితీ కిరీటి పురస్కారం గడ్డం లింగస్వామికి లభించడం హర్షాన్ని వ్యక్తపరిచారు. ఈనెల 28వ తేది ఆదివారం హైదరాబాద్ లోని బిర్లా ఆడిటోరియంలో జరిగే సాహితీ పట్టాభిషేకం మహోత్సవంలో పురస్కారం ప్రదానం చేయనున్నట్లు కవి రచయిత వ్యాసకర్త గడ్డం లింగస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లింగస్వామిని సాహితీవేత్తలు,ఆత్మీయులు, కళాకారులు అభినందించారు.

## 'ఆమె' ప్రేమలో రజా హుస్సేన్




ఈ ముసలోడికి 68 ఏళ్ల వయసులో ఈ ప్రేమ కవిత్వం ఏమిటని లోకులు ఆడిపోసుకుంటారన్న ఆలోచన, కించిత్తు భయం ప్రముఖ సాహితీవేత్త, విమర్శకుడు, కవి అబ్దుల్ రజా హుస్సేన్కు ఉన్నాయి. అయినా, అది ప్రేమ కవిత్వం. దానిని ఆపడం ఎవరికీ సాధ్యం కాదు. చివరకు ఎప్పుడూ ప్రేమ కవిత్వం జోలికి వెళ్లని రజా హుస్సే న్కు కూడా సాధ్యం కాలేదు. ఈ వయసులో మనసులో ఉన్న ప్రేమంతా ఒక్కసారిగా తన్నుకొచ్చింది. అతనిలోని గాఢమైన ప్రేమి కుడు బయటపడ్డాడు. పైగా " ఉష్! నేను ప్రేమలో వున్నా చప్పుడు చేయకండి.!!"అని కోరుకోవడంతోపాటు "కళ్లముందెప్పుడూ 'ఆమె' రూపమే. నిద్రలో, మెలకువలో, అంతెందుకు? ఊపిరిలో కూడా 'ఆమే'." అని స్పష్టంగా చెప్పేశారు. తెలుగు సాహిత్యంలో మాస్టర్ డిగ్రీ చేయడంతోపాటు ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ఔపాసన పట్టిన రజా హుస్సేన్ 'ఆమె'పై ప్రేమతో చక్కటి భాష, భావంతో ఈ ప్రేమ కవిత్వం అద్భుతంగా రాశారు. "ప్రేమ అనేది అంతులేని రహస్యం, ఎందుకంటే దానిని వివరించగల సహేతుకమైన కారణం లేదు " అని రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పారు. "అందాన్ని ఆస్వాదించు, కావాలని కోరుకోకు" అన్నాడు కవీంద్రుడు. "నా ప్రేమ కవిత్వం లౌకిక వాసనలం టనిది. అలౌకికమైంది" అని రజా హుస్సేన్ అన్నారంటే దాదాపు కవీంద్రుని ధోరణి లోని ఈ కవిత్వం సాగిందని నాకు అనిపించింది. "ప్రేమంటే ఇదీ అని ఇదమిద్ధంగా చెప్పడం కష్టమే. పరిమళాన్ని కళ్లకు చూపడం ఎంత కష్టమో, ప్రేమని చూపడమూ అంతే కష్టం."అని తేల్చి చెప్పి ప్రేమకు సలాంచేసి గులామైపోయారు రజా హుస్సేన్. అంటే, అంతగా ప్రేమలో మునిగిపోయాడు. చూసినకొద్దీ చూడాలనిపించేదే ప్రేమ ఏమో?..కరుకుదనం, బాధ లేని గాయాలు..నడిచే నీ పాదాల అడుగుల సడి శ్రవణా నందమే...గుప్పుమంటున్న పాదముద్రల పరిమళం.. ఉలిక్కి పడి నిద్రలేస్తే ఎదురుగా నీ రూపం... రాచపుండు వంటి ప్రేమకు మందు ప్రేమించడమే...ప్రేమంటే లౌకిక వాసనలకు అందనిది...ఆమె కోసం కన్నీటితో దీపం వెలిగించడం...దాగుడు మూతల ప్రేమ... కోయిల పాట- నిశ్శబ్దం-నువ్వున్నప్పుడు -లేనప్పుడు...ఆ అందాన్ని కొలిచే కల మానం నా హృద యమే సుమా!...మనసు విలువ తెలియాలంటే మన సుందా లి..... అని 'ఆమె' కవిత్వం సాగింది. ఈర్ష్యా ద్వేషాలు, కులమ తాల కొట్లాటలు, కుత కుత ఉడికిపోతున్న సంక్షోభం... వంటి వాటికి దూరంగా కాస్తంత ఉపశమనం, ప్రశాంతత కోసం ప్రేమవైపు పరు గులు తీశారు. ప్రేమ లోతులకు వెళ్లారు. ఆస్వాదించి అలౌకికానందం పొందారు. జీవితంలో 'ఆమె'తో పెనవేసుకున్న ప్రేమ జ్ఞాపకాలు, అనుభవించడం, ఆనందించడం, ప్రేమలోని సౌందర్యం, మాధుర్యం, ప్రేమ భావన, బాధలు, వెదలు, వేదనలు ....... అంతా రజా హుస్సేన్ అనుభవించి మనకు 'ఆమె' కవిత్వ రూపంలో అందించారు. అయినా, ఆయన ప్రేమ దాహం తీరలేదు. "56 అక్షరాలతో ఏకరువుపెట్టినా నీ మీద ప్రేమ వర్ణించలేను!!" అన్నది ఆయన భావన. దిష్టి తగిలి తమ ప్రేమ ఒట్టిపోయిం దన్నది ఆయన బాధ. ప్రతి కవితకి తగిన విధంగా తన ఊహా సుందరి లేదా ఉంది, లేదని చెప్పిన 'ఆమె' అందమైన ఫొటోలను అద్భుతంగా అద్దారు. అక్కడ కూడా అలౌకిక ప్రేమతో 'ఆమె'ను అన్నిరూపాలలో, భంగిమలలో చూపడం విశేషం. **'ఆమె' పుస్తకం వెల:రూ.100 కాపీలకు : 9063167117**

**సమీక్షకులు: శిరందాసు నాగార్జున, సీనియర్ జర్నలిస్ట్ -9440222914**

## పుస్తకాల తోటలో (57)

డా: అమ్మిన @ 77298 83223




సృజనకు వయసుతో సంబంధం లేదు అని మరో మారు నిరూపించాడు సిద్దిపేట కథా సింధువు బి. విశ్వతేజ, పసిడికి పన్నీరు పూసినట్టు సహజ సృజన శీలి అయిన తేజకు బాల సాహితీ నిస్వార్థ కృషివలుడు బైతి దుర్గం సార్ గురువుగా లభించడం అదృష్టం. సిద్దిపేట జిల్లా అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి విశ్వతేజ వ్రాసిన ఎంపిక చేసిన 18 కథలతో విలువరించిన విశ్వతేజ బాలల కథా సంపుటి నేటి ఆధునిక తెలుగు బాలసాహిత్యంలో మకుటాయమానంగా నిలుస్తుంది.

అక్షర సేద్యంలో ఇంకా పసివాడని ఈ బుడతడి సహజ పరిశీలన దృష్టి, సృజనాత్మకత తీరు, చూస్తే ఔరా! అనిపిస్తుంది, తను నిత్యం చూసే సంఘటనలనే ఈ బాల రచయిత ఎంచక్కని కథలుగా అక్షరీకరించాడు. "బుద్ధి బలం" మొదలు "బైక్" వరకు సాగిన ఈ కథలలో చాలావరకు వివిధ పోటీలలో బహుమతులు పొందినవి కావడం మరో విశేషం.అలాగే ప్రతిష్టాత్మకమైన పత్రికల్లో ప్రసించబడినవి కూడా ఉన్నాయి,

జిత్తుల మారి నక్క మాట విని బలమైన సింహాలు సైతం తమ బుద్ధిబలం కోల్పోయి అనవసరంగా పోరాడి గాయాల పాలవుతాయి "బుద్ధి బలం" కథలో.. కండబలంలో గొప్ప వైన సింహాలు బుద్ధి బలంలో ఓడిపోయిన ఈ కథ పిల్లలకే కాదు పెద్దలకు ఆదర్శనీయమే..!! ముఖ్యంగా చెప్పుడు మాటలు వల్ల కలిగే ప్రమాదం గురించి ఈ తొలి కథలో చెప్పబడింది, సృజనకు తెలివికి వయసుతో సంబంధం లేకపోయినా కోరికలకు మాత్రం విధిగా వయసుతో సంబంధం ఉండి తీరాలని లేకపోతే కష్టాలు కలుగుతాయి అంటూ కళ్ళకు కట్టినట్టు వివరించే శైలిలో చెప్పిన కథ "బైక్", కథల నిడివి బాల రచయిత తేజ వయసు వలె చిన్నగా ఉన్న చివరిలో తళుక్కున మెరిసే మెరుపులాంటి నీతి, సందేశాలు, కలబోసుకుని ప్రతి కథకు వన్నెలు చేకూరాయి.

నేటి పిల్లలలో ఆనందం కోసం మొదలై చివరకు ప్రాణాంతకంగా మారి అనేక నష్టాలకు కారణం అవుతున్న "వీడియో గేమ్స్" వస్తువుగా తీసుకొని వ్రాసిన చక్కని కథ ఇది.. నాయక్ లక్ష్మీ అనే దంపతులు తమ కొడుకు శివకు అలవాటైన వీడియో గేమ్స్ అనే వ్యసనాన్ని ఎలా దూరం చేశారో తెలియాలి అంటే "బెట్టింగ్ గేమ్" కథ చదవాల్సిందే.!!

చదువుకుంటే ఉద్యోగం మాత్రమే చేయాలన్నది ఒక మూఢనమ్మకంగా భావించిన రచయిత తేజ, చదువు ద్వారా లభించిన జ్ఞానం ద్వారా ఏ పనినైనా ఉన్నతంగా చేయవచ్చు అని భరోసాతో కూడిన సందేశాన్ని అందించాడు "చదువుకున్న రైతు" కథలో, మనం ఎప్పుడూ చెప్పుకునే "ఐకమత్యమే బలం" అనే విషయాన్ని సరికొత్తగా చెప్పాడు "కలిసి ఉంటే కథ" లో.... ప్రతి రచయితకు, సృజన కారుడుకి, సామాజిక స్పృహ ఎంత ఎక్కువగా ఉంటే అంత పటిష్టంగా తన రచనలు వెలువరించగలడు అనే విషయాన్ని నిజం చేస్తూ చిన్నారి తేజ రాసిన సింధూరం కథ, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ అంశంతో యుద్ధం వల్ల నష్టాలు వివరించే ప్రయత్నం చేశాడు,

ఇలా ఇతడు రాసిన కథలన్నీ వాస్తవ సంఘటనల చిత్రమాలికలే....! తద్వారా నేటి తరం పిల్లలు ఏమి కోరుకుంటున్నారో తమకు ఎలాంటి కథలు కావాలో కూడా ఈ చిన్నారి నేటి తరం ఆధునిక బాలల పక్షాన ఇందులో తెలిపాడు అనిపిస్తుంది ఈ కథలు చదువుతుంటే.!!

సమకాలీన అంశాలే కథా వస్తువులుగా తీసుకొని వ్రాసిన ఈ కథల్లో రచయిత తేజ సామాజిక కార్యకర్త భావిశాస్త్రవేత్త పర్యావరణవేత్త వంటి ప్రజా ప్రయోజన పాత్రలు ధరించి భావి రచయితలు అందరికీ ఆదర్శంగా నిలిచాడు భవిష్యత్తులో ఈ రచయిత బాధ్యతయుత పౌరుడిగా సిద్ధిపేట బాల కథా సింధువై వెలుగొందాలని అనిపిస్తుంది, ఇటువంటి కథా శిల్పాలను దుర్గం సార్ మరెన్నో తయారు చేయాలి, ఈ "విశ్వతేజం'ను ప్రతి బాల సాహితీ పౌరుడు బాధ్యతగా సొంతం చేసుకోవాలి,

విశ్వతేజం (బాలల కథలు) పేజీలు: 32, ధర: 50/- రూ, ప్రతులకు : అక్షర సేద్యం ఫౌండేషన్, సంపాదకులు సెల్:9959007914.

# బిజినెస్

## ఆధ్యాత్మిక గురువు అచ్యుత గోపి వర్చువల్ మీడియా సమావేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 20, 2025: చల్ మన్ వృందావన్ సంస్థ ఆధ్వర్యంలో, రాధాకృష్ణ అకేషన్స్ సహకారంతో నిర్వహించిన "అచ్యుత గోపి లైవ్ స్పిరిచ్యువల్ కాన్సర్ట్" సెప్టెంబర్ 20న హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హెచ్ఐసీసీ - నోవోటెల్ (ఎచ్ఐసీ1) వేదికగా విజయవంతంగా జరిగింది. ప్రఖ్యాత ఆధ్యాత్మిక గాయని అచ్యుత గోపి తన ఆత్మీయమైన గీతాలు, భక్తిపూరిత సంగీతంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నోవాటెల్‌లో నిర్వహించిన వర్చువల్ మీడియా సమావేశంలో ఆధ్యాత్మిక గురువు అచ్యుత గోపి మాట్లాడుతూ, భగవద్గీత గొప్పతనం, భాగవతం, భగవద్గీత గొప్పతనం, భారత సంప్రదాయం, సంస్కృతి గొప్పదనం గురించి వివరించారు. హైదరాబాద్‌కి రావడానికి చాలా ఉత్సాహంగా ఉన్నానన్నారు. చల్‌మన్ వృందావన్ చేస్తున్న సేవాకార్యక్రమాలు గురించి వివరించారు. కృష్ణ ఎంచుకున్న ప్రజల మధ్య జీవిస్తున్నందుకు సంతోషంగా ఉందని, తన జీవితంలోకి వెలుగు తెచ్చిన కృష్ణ, గోవింద అంటే ఎప్పటికీ తనకు అపార భక్తిభావం అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల్లో భక్తిభావం వెల్లివిరుస్తుందని, హైదరాబాద్‌లో కాన్సర్ట్ చేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానన్నారు. రాధాకృష్ణుల జీవితంలోని గొప్పవిషయాలు, నేర్చుకోదగిన విషయాలను వివరించారు. మరో పదిహేను రోజుల్లో తెలుగు ప్రజలను కలుస్తానన్నారు. అచ్యుత గోపి భారతదేశ యాత్ర సందర్భంగా తన అమృతగానంతో అక్టోబర్ 4న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే కార్యక్రమంలో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ ఈవెంట్ ఆధ్యాత్మికత, సంగీతం కలగలిసిన మరో మరపురాని అనుభవాన్ని అందించనుంది. అక్టోబర్ 4న జరిగే కాన్సర్ట్ టికెట్లు డిస్ట్రిక్ట్ బై జొమాటోలో అందుబాటులో ఉన్నాయి. మీరూ ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగం అవ్వాలంటే వెంటనే టికెట్స్ బుక్ చేసేయండి.

అచ్యుత గోపి భారతదేశ యాత్ర సందర్భంగా తన అమృతగానంతో అక్టోబర్ 4న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే కార్యక్రమంలో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ ఈవెంట్ ఆధ్యాత్మికత, సంగీతం కలగలిసిన మరో మరపురాని అనుభవాన్ని అందించనుంది. అక్టోబర్ 4న జరిగే కాన్సర్ట్ టికెట్లు డిస్ట్రిక్ట్ బై జొమాటోలో అందుబాటులో ఉన్నాయి. మీరూ ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగం అవ్వాలంటే వెంటనే టికెట్స్ బుక్ చేసేయండి.

### హైదరాబాద్ పెట్టుబడిదారుల ఆసక్తి టాటా ఫండ్స్‌పై పెరుగుతోంది



ఈ మధ్యకాలంలో మార్కెట్లు తీవ్ర అస్థిరతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, హైదరాబాద్ పెట్టుబడిదారులు స్థిరత్వం మరియు వృద్ధి కలిగించే వ్యూహాలవైపు మొగ్గు చూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ మరియు టాటా మల్టీ అసెట్ అలొకేషన్ ఫండ్‌లు విశ్వసనీయ పరిష్కారాలుగా నిలుస్తున్నాయి. ఒకటి అన్ని మార్కెట్ క్యాపిటలైజేషన్‌లలో పెట్టుబడులకు అవకాశం కల్పిస్తే, మరొకటి ఈక్విటీస్, బాండ్లు, బంగారం మరియు వస్తువుల వంటి వేర్వేరు ఆస్తుల్లో పెట్టుబడులు పెట్టి రిస్కును సమతుల్యం చేస్తుంది. 2025లో దేశవ్యాప్తంగా ఈ ఫండ్లలో పెట్టుబడులు పెరిగినట్టు ఏఎంఎఫ్ఐ గణాంకాలు చూపుతున్నాయి. ప్రత్యేకంగా హైదరాబాద్ నుండి టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌లో పెట్టుబడులు 74% పెరిగినట్టు నమోదయ్యాయి, ఇది పెట్టుబడిదారుల అవగాహన మరియు విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.

### ఐసీఐసీఐ ప్రుడెన్షియల్‌కు అగ్రస్థానం క్లెయిమ్ సెటిల్మెంట్

2025 ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలానికి గాను, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 99.60% క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తితో పరిశ్రమలోనే అగ్రస్థానాన్ని పొందింది. సగటు సమయం కేవలం 1.1 రోజుల్లో క్లెయిమ్ పరిష్కారం చేయడం విశేషం. కంపెనీ 'క్లెయిమ్ ఫర్ షూర్' సేవా కార్యక్రమం ద్వారా అన్ని అవసరమైన పత్రాలు అందిన తర్వాత ఒకరోజులో క్లెయిమ్‌ను పరిష్కరిస్తోంది. ఈ త్రైమాసికంలో మొత్తం ₹406.89 కోట్ల మరణ క్లెయిమ్‌లు పరిష్కరించగా, ₹74.72 కోట్ల క్లెయిమ్‌లు 'క్లెయిమ్ ఫర్ షూర్'లో చెల్లించబడ్డాయి. డేటా అనలిటిక్స్, ఏఐ, ఎంఎల్ సాంకేతికతలతో క్లెయిమ్ ప్రక్రియను వేగంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని కంపెనీ తెలిపింది.

### ఎల్జీ కొత్త టెక్నాలజీ: డిమాండ్‌కు సరిపోయే సమర్థత పరిష్కారం




ఎల్జీ ఈక్విప్మెంట్స్ తన తాజా ఆవిష్కరణ డిమాండ్=మ్యాచ్ సిస్టమ్‌ను విడుదల చేసింది, ఇది స్థిర–వేగం కంప్రెసర్ల పనితీరును విప్లవాత్మకంగా మార్చే సాంకేతికత. ఈ స్మార్ట్ సిస్టమ్ ప్లాంట్‌కు అవసరమైన గాలి మాత్రమే విడుదల అయ్యేలా చేస్తూ, వృథా వినియోగాన్ని తగ్గిస్తుంది. దీని ద్వారా శక్తి వినియోగం 17% వరకు తగ్గుతుంది, యంత్రాల జీవితకాలం పెరుగుతుంది, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. స్థిర వేగం కంప్రెసర్లకు వీవీఎఫ్‌డి లాంటి లాభాలు అందిస్తూ, అధిక పెట్టుబడి లేకుండా స్థిరమైన పనితీరును అందిస్తుంది. డిమాండ్ ఆధారంగా గాలి ప్రసరణను సర్దుబాటు చేయడం ద్వారా ఈ టెక్నాలజీ వాయు ఒత్తిడిని స్థిరంగా ఉంచుతుంది. ఇది టెక్స్టైల్, ఆటోమొబైల్, ఫార్మా, ఫుడ్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలకు తక్కువ ఖర్చుతో అధిక సమర్థతను అందించే మార్గంగా నిలుస్తోంది.

### సామ్‌సంగ్ పండుగ ఆఫర్లు: గెలాక్సీ ఫోన్లపై భారీ తగ్గింపు



సామ్‌సంగ్ భారత వినియోగదారులకు పండుగ సంబరాల్లో భాగంగా గెలాక్సీ స్మార్ట్‌ఫోన్లపై అనూహ్య డిస్కౌంట్లు ప్రకటించింది. గెలాక్సీ ఎస్24 అల్ట్రా ₹129999 నుండి ₹71999కి, గెలాక్సీ ఎస్24 ₹39999కి, ఎస్24 ఎఫ్ఈ ₹29999కి అందుబాటులోకి వచ్చింది. గెలాక్సీ ఎ55 5%+ ₹%23999కి, ఎ35 5జి ₹17999కి లభిస్తోంది. మధ్యస్థ స్థాయి వినియోగదారుల కోసం ఎం సిరీస్ లో ఎం36 5జి ₹13999కి, ఎం16 5జి ₹10499కి, ఎం06 5జి ₹7499కి, అలాగే ఎఫ్ సిరీస్ లో ఎఫ్36 5జి ₹13999కి, ఎఫ్06 5జి ₹7499కి అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఏఐ ఫీచర్లు, శక్తివంతమైన కెమెరాలు, సూపర్ అమోలేడ్ డిస్‌ప్లేలు వంటి ఫీచర్లతో కూడిన ఈ ఫోన్లు సెప్టెంబర్ 22, 2025 నుండి ప్రత్యేక ధరల్లో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి.

### అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సెప్టెంబర్ 22 నుంచి ప్రారంభం




ఈ పండుగ సీజన్‌ను మరింత స్పెషల్‌గా మార్చేందుకు, అమెజాన్ సెప్టెంబర్ 22 నుంచి ప్రైమ్ సభ్యుల కోసం ప్రత్యేకంగా గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌ను ప్రారంభించనుంది. ఇందులో ఐఫోన్ 15 ₹43,749కి, శామ్సంగ్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా₹71,999కి, రియల్‌మే నార్జో 80 లైట్ ₹8,999కి, వన్‌ప్లస్ నార్డ్ బడ్స్ 3 ₹1,599కి లభించనున్నాయి. 1 లక్షకుపైగా ఉత్పత్తులపై ఆఫర్లు, 30,000 కొత్త లాంచ్‌లు, ప్రీమియం బ్రాండ్స్‌పై భారీ డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. ప్రైమ్ సభ్యులు అదనంగా 10% డిస్కౌంట్, నో–కాస్ట్ ఈఎంఐ, ఉచిత సేమ్–డే లేదా నెక్స్ట్–డే డెలివరీ, అమెజాన్ పే ద్వారా ట్రావెల్ బుకింగ్స్‌పై డిస్కౌంట్లు పొందగలుగుతారు. ప్రైమ్ వీడియో, ఎమ్ఎక్స్ ప్లేయర్ ద్వారా బ్లాక్‌బస్టర్ ఎంటర్టైన్‌మెంట్ కూడా భాగంగా ఉంటుంది. ప్రైమ్ మెంబర్‌షిప్ రూ.399 నుండి ప్రారంభమవుతోంది, ఇది కొనుగోలుదారులకు సేవింగ్‌తో పాటు వినోదాన్ని కలిపిన అద్భుత అనుభవాన్ని అందిస్తోంది.

### జావా యెజ్డీ బైకులు ఇప్పుడు రూ.2 లక్షలలోపే




జీఎస్టీ 2.0 సంస్కరణలతో 350సీసీకి లోపల ఉన్న బైకులపై పన్ను రేటు 28% నుంచి 18%కి తగ్గించడంతో, క్లాసిక్ లెజెండ్స్‌వా మరియు యెజ్డీ మోటార్‌సైకిళ్లు భారీగా ధరలు తగ్గించబడ్డాయి. ఈ తగ్గింపును వినియోగదారులకు 100% వెసులుబాటు అందిస్తూ, బైకులను రూ.2 లక్షల లోపలే అందుబాటులోకి తీసుకువచ్చారు. 293సీసీ మరియు 334సీసీ లిక్విడ్–కూల్డ్ ఆల్ఫా2 ఇంజిన్‌లతో వచ్చిన ఈ బైకులు అధిక శక్తిని, నమ్మకమైన పనితీరును అందిస్తున్నాయి. 4 సంవత్సరాల లేదా 50,000 కిలోమీటర్ల వారంటీ, రోడ్సైడ్ అసిస్టెన్స్‌తో కూడిన యాజమాన్య హామీ కార్యక్రమం ద్వారా మెయింటెనెన్స్ ఖర్చులు కూడా తగ్గించబడ్డాయి. దేశవ్యాప్తంగా 450కి పైగా సేల్స్, సర్వీస్ సెంటర్లతో జావా యెజ్డీ మళ్లీ భారత మోటార్‌సైక్లింగ్ కల్చర్‌ను పునరుద్ధరించడానికి సిద్ధంగా ఉంది.

### షావోమి దీపావళి ఆఫర్లు: స్మార్ట్ డీల్స్ ప్రారంభం!




దీపావళి పండుగను మరింత ప్రకాశవంతంగా మార్చేందుకు షావోమి ఇండియా భారీ డిస్కౌంట్లను ప్రకటించింది. సెప్టెంబర్ 22 నుంచి ప్రారంభమయ్యే ఈ ఫెస్టివల్ సేల్‌లో స్మార్ట్‌ఫోన్‌లపై 45% వరకు, క్యూఎల్ఇడి టీవీలపై 55% వరకు, టాబ్లెట్‌లు మరియు ఇతర ఉత్పత్తులపై 60% వరకు తగ్గింపులు లభించనున్నాయి. ముఖ్యంగా రెడ్‌మి నోట్ 14 ప్రో 5 జి ఇప్పుడు ₹24,999కి, షావోమి ప్యాడ్ 7 ₹22,999కి, షావోమి క్యూఎల్ఇడి టీవీ ₹21,999కి లభిస్తున్నాయి. పవర్‌బ్యాంకులు, ఎయిర్ ప్యూరిఫైయర్లు, వాచ్‌లు, ఇయర్‌బడ్స్ వంటి అనేక ఎకోసిస్టం ఉత్పత్తులపై భారీ తగ్గింపులు ఉన్నాయి. ఎంపిక చేసిన బ్యాంకు మరియు ఈఎంఐ ఆఫర్లతో ₹5000 అదనపు లాభం పొందవచ్చు. మై. కామ్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ మరియు షావోమి రిటైల్ స్టోర్‌లలో ఈ ప్రత్యేక డీల్స్ అందుబాటులో ఉంటాయి.

## దసరా, దీపావళికి షాపింగ్ చేస్తున్నారా?




పండగ సీజన్ వచ్చిందంటే చాలు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ–కామర్స్ సంస్థలు, బ్యాంకులు, రిటైలర్లు పలు ఆఫర్లను ప్రకటిస్తాయి. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, గృహోపకరణాలపై నో–కాస్ట్ ఈఎంఐ సదుపాయాన్ని అందిస్తామని ఆఫర్ చేస్తాయి. జీరో కాస్ట్ ఈఎంఐ, నో డౌన్ పేమెంట్స్, ఇన్‌స్టాంట్ అప్రూవల్స్ ఇస్తామని ప్రకటిస్తుంటాయి. అయితే ఇంత వరకు బాగానే ఉంటుంది. ఈ ఆకర్షణీయమైన ఆఫర్లు, సబ్సిడీలకు, డబ్బులు లేకపోయినా నో–కాస్ట్ ఈఎంఐ సదుపాయం ఉండడంతో కస్టమర్లు తమకు అవసరం లేకపోయినా వస్తువులను కొనుగోలు చేసేందుకు వెనుకాడరు. మొదట్లో నో–కాస్ట్ ఈఎంఐ బాగానే అనిపించినా తర్వాత నెలవారీ ఈఎంఐలు కట్టేందుకు చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో బతుకమ్మ, దసరా, దీపావళికి ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు ఆఫర్ల ట్రాప్‌లో పడకుండా ఎలా జాగ్రత్తపడాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**మొదట్లో ఫర్వాలేదు– తర్వాతే ఇబ్బందులు**

భారతీయులకు దసరా, దీపావళి, బతుకమ్మ (తెలంగాణ) ముఖ్యమైన పండగలు. ఈ పర్వదినాల్లో ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, గృహోపకరణాలను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తారు. అందుకే ఈ–కామర్స్ సంస్థలు సైతం ఆఫర్లను ప్రకటిస్తాయి. ముఖ్యంగా నో– కాస్ట్ ఈఎంఐ ఆప్షన్‌ను అందిస్తాయి. ఈ సదుపాయం మొదట్లో ఆకర్షణీయంగా అనిపించినప్పటికీ, తర్వాత అప్పుల ఊబిలోకి నెట్టే అవకాశం లేకపోలేదు. కొందరు ఈ పండగల సమయంలో తమకు అవసరం లేని వస్తువులను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తారు. దీంతో ఏడాది పాటు ఈఎంఐ భారాన్ని మోయాల్సి వస్తుంది.

**ఈ వస్తువులను కొనేటప్పుడు ఆలోచించండి**

పండగల సమయంలో ఈఎంఐ పెట్టి వస్తువులు, టీవీలు, సెల్ ఫోన్లు కొనేటప్పుడు బాగానే ఉంటుంది. తర్వాత వాటి నెలవారీ ఈఎంఐలు కట్టాలంటే కాస్త ఇబ్బంది అనిపిస్తుంది. దీర్ఘకాలిక రుణ భారంగా మారుతుంది. ఈఎంఐల ఆఫర్ల రూపకల్పన చాలా తెలివిగా ఉంటుంది. నొప్పిలేకుండానే గాయం చేస్తుంది. ఉదాహరణకు రూ.80,000 ఖరీదు చేసే టీవీ రేటును అంకెల్లో గమనించినప్పుడు భయంకరంగా కనిపిస్తుంది. నెలకు ఈఎంఐ రూ.6,600గా 12 నెలలపాటు విభజించినప్పుడు చిన్నగా అనిపిస్తుంది. అందుకే విక్రయ సంస్థలు ఈఎంఐ ఆప్షన్లకు ఇలా సెట్ చేస్తాయి. దీంతో రూ.80 వేలు చెల్లించినా కస్టమర్లు నెలకు కొంత కట్టడంతో తక్కువగానే అనిపిస్తుంది.

**అధిక ఖర్చు**

నెలకు కొంత మొత్తం చెల్లించాలనే భావన కస్టమర్ మదిలో వచ్చినప్పుడు తాను కొనుగోలు చేయాలనుకునే వస్తువుల బడ్జెట్ పెరిగిపోతుంది. ఉదాహరణకు రూ.20,000 ధర ఉన్న ఫోన్ కొనాల్సినవారు మంచి ఫీచర్లు ఉన్న రూ.35,000 విలువైన మొబైల్‌ను కొంటారు. ఎందుకంటే మరికొంత ఎక్కువ మొత్తంలో ఈఎంఐ చెల్లించాల్సి వస్తుందనుకుంటారు. అప్పుడు బాగానే ఉంటుంది, కానీ నెలవారీ ఈఎంఐ చెల్లించేటప్పుడు అసలు నొప్పి తెలుస్తుంది.

**ఎక్కువ ఈఎంఐలతో ఇబ్బందులు**

కొత్త ఫోన్, వాషింగ్ మెషిన్, సోఫా సెట్ ఇలా అన్నింటిని ఈఎంఐలో తీసుకుంటారు కొందరు. ఒక్కొక్కదానికి తక్కువ మొత్తంలోని నెలకు ఈఎంఐని కట్టాల్సి ఉండొచ్చు. కానీ అన్ని వస్తువుల ఈఎంఐలు కలిపితే పెద్ద మొత్తం అవుతుంది. దీంతో ఆర్థిక ఇబ్బందులు తప్పవు.

**నో కాస్ట్ ఈఎంఐ గురించి ఈ విషయాలు తెలుసా?**

డబ్బు చేతిలో లేని చాలా మంది నో–కాస్ట్ ఈఎంఐ ఆప్షన్‌ను ఎంచుకుంటారు. ఈ సదుపాయాన్ని ఎంచుకుంటే కస్టమర్ ప్రొడక్ట్‌ను కొన్న వెంటనే దాని ధర మొత్తాన్ని ఒకేసారి చెల్లించాల్సిన పనిలేదు. ఎలాంటి వడ్డీ భారం లేకుండా అసలు ధరను వాయిదాల రూపంలో చెల్లించాలి. అయితే, వాస్తవంగా వడ్డీ భారాన్ని రద్దు చేయడమేమీ ఉండదు. డబ్బులు పెట్టి కొన్న వినియోగదారుడు కంటే ఎక్కువ మొత్తాన్నే చెల్లిస్తాడు. కొన్నిసార్లు నో–కాస్ట్ ఈఎంఐ ఎంచుకున్న కస్టమర్లకు రాయితీ, ఆఫర్లను రద్దు చేసి ప్రొడక్ట్ వాస్తవ ధరను ఈఎంఐ కిందకు మార్చేస్తారు. ఇంకొన్ని సమయాల్లో వడ్డీ భారాన్ని వస్తువుల ధరలో కలిపేసి ఆ మొత్తాన్ని ఈఎంఐగా మార్చుతారు. పండుగ షాపింగ్ ఉత్సాహంలో నో–కాస్ట్ ఈఎంఐ గురించి చాలా జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోండి.

**క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం**

ఎవరి జీవితం ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పలేం. కొన్నిసార్లు ఉద్యోగాలు మారాల్సి రావొచ్చు. కొన్ని సార్లు జాబ్ పోవచ్చు. అలాంటప్పుడు ఆర్థిక అత్యవసర పరిస్థితులు తలెత్తుతాయి. అప్పుడు ఈఎంఐ కట్టడంలో ఇబ్బందులు వస్తాయి. ఈఎంఐ చెల్లించడంలో విఫలమైనవారికి పెనాల్టీలు పడతాయి. దీంతో క్రెడిట్ స్కోర్ తగ్గిపోతుంది.

**అనవసరమైన వస్తువులు కొనొద్దు**

పండగల సీజన్‌లో నో–కాస్ట్ ఈఎంఐ పెట్టి కొందరు తమకు అవసరం లేని వస్తువులను కొనేస్తున్నారు. తర్వాత ఈఎంఐలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆర్థిక ఒత్తిడిలోకి కూరుకుపోతున్నారు.

భారతీయులు ఎక్కువగా ఖర్చు చేయడానికి ఇష్టపడే సమయం పండుగల సీజన్ అని ఈ–కామర్స్ సంస్థలు, బ్యాంకులు, రిటైలర్లకు తెలుసు. అందుకే పండగల సీజన్ కు కొన్ని నెలల ముందుగానే ఫెస్టివల్ ఫైనాన్స్ పథకాలను రూపొందిస్తారు. తమ దీపావళి అమ్మకాలను వాస్తవ ఉత్పత్తి తగ్గింపుల కంటే ఈఎంఐల చుట్టే ప్రచారాన్ని సాగిస్తాయి. మొబైల్ యాప్స్ కూడా "నో–కాస్ట్ ఈఎంఐ" ఆప్షన్లనే హైలైట్ చేస్తాయి. అక్టోబర్, నవంబర్ వంటి పండుగ నెలల్లో క్రెడిట్ కార్డుల వాడకం కూడా విపరీతంగా పెరుగుతుంది. వాటిలో ఉచ్చులో పడొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అక్టోబర్‌లో మీరు కార్డును స్వైప్ చేస్తున్నప్పుడు అది ప్రమాదకరంగా అనిపించదు. పండగ సెలబ్రేషన్‌లా అనిపిస్తుంది. నెలవారీ ఈఎంఐలు కట్టేటప్పుడు అసలైన కష్టం కనిపిస్తుంది. పండుగల సమయంలో అవసరమైన వస్తువులను కొనుక్కోవాలి. కానీ అనవసరమైన వస్తువులను కొనుగోలు చేసి ఆర్థిక సమస్యల్లో కూరుకుపోవద్దు.

## ఇన్నోవేషన్, స్టాఫ్ ఎంగేజ్‌మెంట్‌లో కాంటినెంటల్‌కు రెండు జాతీయ అవార్డులు

హైదరాబాద్, సెప్టెంబర్ 21, 2025: హైదరాబాద్ తాజ్ దెక్కన్‌లో తెలంగాణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్(%యూనానా%) సహకారంతో నిర్వహించిన 3వ ఎహెచ్‌పిఐ లీడర్‌షిప్ సమ్మిట్ 2025లో కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ డాక్టర్ గురు ఎన్. రెడ్డి ప్రధానోపన్యాసం చేశారు. "గ్లోబల్ ట్రెండ్స్ ఇన్ హెల్త్‌కేర్ లీడర్‌షిప్: ఇండియా ఏమి నేర్చుకోవచ్చు?" అనే అంశంపై ఆయన ప్రసంగం 500 మందికి పైగా వైద్యరంగ నాయకులు, వైద్యులు, నిపుణులను ఆకట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా రూపుదిద్దుకుంటున్న ఆధునిక వైద్యపద్ధతులను విశదీకరించిన ఆయన, భారతదేశం త్వరితగతిన ఆధునిక ఆరోగ్య వ్యవస్థలను స్వీకరించాల్సిన అవసరాన్ని ప్రాధాన్యంగా వివరించారు.

అత్యాధునిక ఆవిష్కరణల ప్రోత్సాహకంగా,



కాంటినెంటల్ హాస్పిటల్స్‌కి రెండు సర్వీస్ ఎక్సలెన్స్ **అవార్డులు లభించాయి:**

న్నోవేటివ్ హాస్పిటల్ గవర్నెన్స్ స్ట్రక్చర్‌లో ఎక్సలెన్స్. హోలిస్టిక్ స్టాఫ్ ఎంగేజ్‌మెంట్ %ఉ% రికగ్నిషన్‌లో ఎక్సలెన్స్. ఈ అవార్డులు కాంటినెంటల్ హాస్పిటల్స్ ప్రతి సిబ్బందిని రోగ సంరక్షణలో భాగస్వామిగా భావించే నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి. అలాగే, సహకార పాలనా విధానం మరియు సమగ్ర సిబ్బంది భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తున్నాయి. రెండు రోజులపాటు సాగిన 3వ ఎహెచ్‌పిఐ లీడర్‌షిప్ సమ్మిట్ 2025 సెప్టెంబర్ 20న విజయవంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఆరోగ్యరంగ నాయకులు పాల్గొని, భారత ఆరోగ్యరంగ భవిష్యత్ రూపకల్పనపై ఆలోచనలు పంచుకున్నారు.

**ఎహెచ్‌పిఐ గురించి:**

అసోసియేషన్ ఆఫ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ ఇండియా (ఎహెచ్‌పిఐ) దేశవ్యాప్తంగా ఉన్న హెల్త్‌కేర్ ప్రొవైడర్లకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఉత్తమ పద్ధతులు మరియు అభివృద్ధి చెందుతున్న వైద్య విధానాల కోసం కృషి చేస్తుంది.

**టిఎస్‌హెచ్‌ఎ గురించి:**

తెలంగాణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (టిఎస్‌హెచ్‌ఎ), ఎహెచ్‌పిఐతో భాగస్వామ్యంగా తెలంగాణ మరియు దేశవ్యాప్తంగా వైద్య ప్రమాణాలు, నాయకత్వ విధానాలను మెరుగుపరచడంలో సహకరిస్తోంది.

## సెప్టెంబర్ 30 డెడ్‌లైన్ మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్!

మీ జన్ ధన్ అకౌంట్ 2014, 2015 మధ్య తెరిచి ఉంటే.. ఈ విషయం మీరు కచ్చితంగా తెలుసుకోవాలి. ఆ సమయంలో జన్ ధన్ అకౌంట్ తెరిచినవారంతా ఇప్పుడు ఆ బ్యాంక్ అకౌంట్‌ను కెవైసి పూర్తి చేయాల్సి ఉంది. ఈ నెల 30వ తేదీలోపు రీ వెరిఫికేషన్ చేయాలి. అలా చేయకుంటే బ్యాంక్ మీ ఖాతాను క్లోజ్ చేయవచ్చు.

**రీ–కెవైసి అంటే ఏమిటి?**

రీ–కెవైసి అనేది ఒక సులభమైన ప్రక్రియ. దీనికి మీరు మీ గుర్తింపు, చిరునామా సమాచారాన్ని బ్యాంకుకు తిరిగి అందించాలి. అంటే మీ ఖాతా ఇప్పటికీ మీ పేరు మీద ఉందో లేదో బ్యాంక్ ధృవీకరిస్తుంది. దీన్ని చేయడానికి, మీరు మీ ఆధార్ కార్డ్, ఓటరు ఐడి లేదా ఇతర గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోను బ్యాంకుకు చూపించాలి.




**ప్రతి గ్రామంలో కెవైసి అప్డేట్..**

ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆర్థిక సమ్మిళిత సంతృప్తి ప్రచారం అనే ఒక ప్రధాన ప్రచారాన్ని జూలై 1, 2025 నుండి ప్రారంభించింది. ఈ చొరవ కింద గ్రామాల్లో ముఖ్యంగా గ్రామ పంచాయతీలలో శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు, ఇక్కడ ప్రజలు తమ జన్ ధన్ ఖాతాల రీ–కెవైసిని సులభంగా పూర్తి చేయవచ్చు. ఇప్పటివరకు, ఈ శిబిరాలు దాదాపు 100,000 పంచాయతీలలో నిర్వహించారు. లక్షలాది మంది ప్రజలు తమ ఖాతా సమాచారాన్ని అప్డేట్ చేసుకున్నారు. మీరు మీ సమీప బ్యాంకు శాఖ, బ్యాంక్ మిత్రను సందర్శించడం ద్వారా లేదా నేరుగా పంచాయతీ శిబిరంలో దీన్ని చేయవచ్చు. దీనికి ఎటువంటి రుసుము లేదా సమయం తీసుకునే ప్రక్రియ లేదు.

**ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన అంటే ఏమిటి?**

ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ను 2014లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి పేద, సామాన్యులకు బ్యాంకింగ్ సేవలను అందించడం, ప్రతి కుటుంబంలో కనీసం ఒక సభ్యుడు బ్యాంకింగ్ వ్యవస్థతో కనెక్ట్ అయ్యేలా చూడటం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం కింద, ఎవరైనా ఒక్క పైసా కూడా జమ చేయకుండా, అంటే జీరో బ్యాలెన్స్‌తో ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం కింద ఇప్పటివరకు 550 మిలియన్లకు పైగా ఖాతాలు తెరిచారు. అతిపెద్ద బ్యాంకింగ్ చొరవలలో ఒకటిగా నిలిచింది.

## 10 ఏళ్లలో భారీగా పెరిగిన రాష్ట్రాల అప్పులు..

భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ. ఇటీవల, జపాన్‌ను అధిగమించి ప్రపంచవ్యాప్తంగా నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. రాబోయే 2.5 నుంచి 3 సంవత్సరాలలో జర్మనీని అధిగమించే అవకాశం ఉందని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం ఇటీవల అంచనా వేశారు. కానీ.. అప్పులు కుప్పలు సైతం అంతే వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశంలోని 28 రాష్ట్రాల ఉమ్మడి అప్పు గత దశాబ్దంలో మూడు రెట్లు పెరిగిందని తాజాగా కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2013–14లో ₹17.57 లక్షల కోట్ల నుంచి 2022–23 నాటికి ₹59.60 లక్షల కోట్లకు పెరిగిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ తాజా నివేదిక తెలిపింది.

రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిపై దశాబ్దంగా చేసిన సమీక్షను శుక్రవారం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శుల సమావేశంలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) చీఫ్ కె. సంజయ్ మూర్తి సమర్పించారు. 2022%–%23 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి, రాష్ట్రాల మొత్తం ప్రజా అప్పు – అంతర్గత రుణాలు, కేంద్రం నుంచి వచ్చిన రుణాలు సహా – ₹59,60,428 కోట్లుగా ఉందని నివేదిక పేర్కొంది. ఇది వాటి మొత్తం




స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి లో 22.96%. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం.. 2013–14 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర అప్పు ₹17,57,642 కోట్లు లేదా స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో 16.66%గా ఉండేది. కానీ.. 2022–23 ఆర్థిక ఏడాదిలో అప్పు 3.39 రెట్లు పెరిగి లో 16.66 శాతం నుంచి 22.96 శాతానికి పెరిగిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. రాష్ట్రాల విషయానికి వస్తే.. 2022%–%23 చివరి నాటికి.. దేశంలోనే అప్పుల్లో టాప్ ప్లేస్ లో ఉంది పంజాబ్. ఆ రాష్ట్రం జీఎస్‌డీపీలో అప్పులు 40.35% ఉన్నాయి. ఇక జీఎస్‌డీపీలో నాగాలాండ్ 37.15%, పశ్చిమ బెంగాల్ 33.70%తో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. మరోవైపు, ఒడిశా 8.45%తో కనిష్ట నిష్పత్తిని నమోదు చేయగా, మహారాష్ట్ర 14.64%, గుజరాత్ 16.37%తో కొనసాగుతున్నాయి. మార్చి 31, 2023 నాటికి, ఎనిమిది రాష్ట్రాలు వాటి జీఎస్‌డీపీలో 30% కంటే ఎక్కువ రుణ స్థాయిలను కలిగి ఉన్నాయి. ఆరు రాష్ట్రాలు 20% కంటే తక్కువగా ఉన్నాయి. మిగిలిన 14 రాష్ట్రాలు 20%, 30% మధ్య ఉన్నట్లు కాగ్ విశ్లేషణ తెలిపింది.

అసలు జీఎస్‌డీపీ అంటే ఏంటి?

దేశానికి జీడీపీ మాదిరిగా రాష్ట్రానికి జీఎస్‌డీపీ ఉంటుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, పురోగతిని తెలియజేస్తుంది. దేశంలో సంవత్సర కాలంలో జరిగిన అన్ని రకాల వస్తు, సేవల ఉత్పత్తి విలువను లెక్కకట్టినట్లే రాష్ట్ర స్థాయిలోనూ గణించి వృద్ధి రేటును ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రగతికి ప్రామాణిక సూచీ అయిన జీఎస్‌డీపీ లెక్కింపులో పరిగణనలోకి తీసుకునే అంశాలు, పాటించే విధానాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి సంవత్సరాల్లో నమోదైన వృద్ధి రేట్లు, రంగాలవారీగా ఉన్న అభివృద్ధి తీరుతెన్నులు, సంబంధిత గణాంకాలను అర్థం చేసుకోవాలి. ఒక ఆర్థిక సంవత్సర కాలంలో రాష్ట్ర భౌగోళిక సరిహద్దుల్లో ఉత్పత్తి అయ్యే అంతిమ వస్తువులు, సేవల విలువను స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డీపీ) అంటారు.

### టాటా మోటార్స్ కొత్త ఏస్ గోల్డ్ం డీజిల్ ట్రక్ విడుదల




టాటా మోటార్స్ తాజా గా ఏస్ గోల్డ్ం డీజిల్ మినీ ట్రక్‌ను ₹5.52 లక్షల (ఎక్స్–షోరూమ్) ప్రారంభ ధరకు విడుదల చేసింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను అందించడానికి రూపొందించిన ఈ వాహనం, లీన్ ఎన్ఓఎక్స్ ట్రాప్ (ఎల్ ఎన్ టి)టెక్నాలజీతో డిఇఎఫ్ అవసరం లేకుండా చేస్తుంది, తద్వారా నిర్వహణ వ్యయాలు తగ్గుతాయి. 22పి.ఎస్. పవర్, 55ఎన్ఎమ్ టార్క్ కలిగిన టర్బోచార్జ్ డికార్ ఇంజిన్‌తో శక్తివంతంగా పని చేస్తుంది. 900కిలోలు పేస్ లోడ్ సామర్థ్యం మరియు వివిధ లోడ్ డెక్ ఆప్షన్లతో వ్యాపార అవసరాలకు అనుకూలంగా ఉంటుంది. టాటా మోటార్స్ సంపూర్ణ సేవ 2.0 ద్వారా ఎఎంసి, స్పేర్ పార్ట్స్, 24/7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్ లాంటి సేవలతో పూర్తి సహకారం అందిస్తోంది. ఏస్ గోల్డ్ం చిన్న వ్యాపారులకు సరైన ఎంపికగా నిలవనుంది.

### అమెజాన్ ఫెస్టివల్ ఆఫర్లు: ఫ్యాషన్, బ్యూటీపై భారీ రాయితీలు




అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సెప్టెంబర్ 23న ప్రారంభం కానుంది (ప్రైమ్ మెంబర్లకు సెప్టెంబర్ 22 నుంచే). ఈ సందర్భంగా అమెజాన్ ఫ్యాషన్ %ఉ% బ్యూటీ విభాగం ఫ్యాషన్ మరియు బ్యూటీ ప్రొడక్ట్స్‌పై 50% నుండి 80% వరకు భారీ డిస్కౌంట్లను ప్రకటించింది. లీవైస్, లిబాస్, బీబా, అడిడాస్, టైటాన్, మైఖేల్ కోర్స్, స్వారోవ్‌స్కి, గివా, లాక్మే వంటి ప్రముఖ బ్రాండ్ల ఉత్పత్తులు తక్కువ ధరల్లో అందుబాటులో ఉండనున్నాయి. చక్కని మోజారీలు, క్లచ్ బ్యాగ్స్, గోల్డ్ టోన్ జ్యూవెలరీ, లగ్జరీ బ్యూటీ ప్రోడక్ట్స్ వంటివి ఇప్పుడు ఫెస్టివ్ లుక్‌ను పూర్తి చేయడానికీ, ప్రత్యేకమైన శైలిని చూపించడానికి ఉత్తమ ఎంపికలు. శీఘ్ర డెలివరీ, సులభమైన రిటర్న్స్ మరియు వ్యక్తిగతీకరించిన స్టైల్ సజెషన్లతో అమెజాన్ ఈ పండుగ సీజన్‌ను మరింత స్టైలిష్‌గా మార్చుతోంది.

### రామ్‌కీకి రూ. 2,085 కోట్ల గోదావరి జల ప్రాజెక్టు కాంట్రాక్ట్

హైదరాబాద్‌కు గోదావరి నీటిని సరఫరా చేయడంలో భాగంగా, రామ్‌కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌కు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి) నుండి రూ. 2,085 కోట్ల విలువైన కాంట్రాక్ట్ లభించింది. ఈ ప్రాజెక్టు గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ %–% ఫేజ్ 2 %ఉ% 3 కింద, ఉస్మాన్ సాగర్ మరియు హిమాయత్ సాగర్ రిజర్వాయర్లను గోదావరి నీటితో నింపడం ద్వారా మూసి నది పునరుజ్జీవనానికి దోహదం చేస్తుంది. మల్లన్నసాగర్ వాటర్ సప్లై లిమిటెడ్ అనే అనుబంధ సంస్థ ద్వారా హైబ్రిడ్ అన్యుయిటీ మోడల్ (హామ్) పద్ధతిలో ప్రాజెక్టును నిర్మించి, అనంతరం 10 సంవత్సరాలు నిర్వహణ చేపడతారు.

## భారీగా తగ్గనున్న టీవీ ధరలు



నేటి నుంచి కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను బదిలీ చేసేందుకు టెలివిజన్ తయారీదారులు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించారు. టీవీల మీద రూ.2,500 నుంచి రూ.85,000 వరకు తగ్గింపు ప్రకటించారు. దీంతో వినియోగదారులకు పండగ సీజన్ ఆఫర్లతో పాటు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనమూ కలిసి రానుంది. 32 అంగుళాల పైబడిన టీవీలపై జీఎస్టీ రేటు 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింది. దీంతో తయారీదారులు స్క్రీన్ సైజులు, స్పెసిఫికేషన్ల ఆధారంగా ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. సోనీ, ఎల్‌జీ, పానాసోనిక్ వంటి అగ్ర టీవీ బ్రాండ్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చే కొత్త ధరల జాబితాను విడుదల చేశాయి. టీవీలతో పాటు సౌండ్ బార్లు, పార్టీ స్పీకర్ల అమ్మకాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అంచనా. ఏ టీవీపై ఎంత రేటు తగ్గిందో చూద్దాం.

**సోనీ ఇండియా..**

43 నుంచి 98 అంగుళాల వరకు ఉన్న బ్రావియా టీవీ మోడళ్లపై రూ.5వేల నుంచి రూ.71 వేల వరకు ధరలు తగ్గించనుంది. 43 అంగుళాల బ్రావియా 2 రూ.59,900 నుంచి రూ.54,900కి తగ్గనుంది. 55 అంగుళాల టీవీ 7 ధర రూ.2.80 లక్షల నుంచి రూ.2.50 లక్షలకు తగ్గింది. 98 అంగుళాల టాప్ ఎండ్ బ్రావియా 5 రూ.9 లక్షల నుంచి రూ.8.29 లక్షలకు దిగి రానుంది.

**ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా..**

43 అంగుళాల నుంచి 100 అంగుళాల వరకు ఉన్న మోడళ్లపై రూ.2,500 నుంచి రూ.85,800 వరకు ధరలు తగ్గిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. 43 అంగుళాల మోడల్ రూ.30,990 నుంచి రూ.28,490 వరకు తగ్గనుంది. 65 అంగుళాల టీవీ ధర రూ.71,890 నుంచి రూ.68,490 తగ్గనుంది. 100 అంగుళాల టీవీపై రూ.5,85,590 నుంచి రూ.4,99,790కి తగ్గించారు. పానాసోనిక్ 43 అంగుళాల మోడళ్లపై రూ.3,000 నుంచి రూ.4,700 తగ్గిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. కొత్త ధరలను రూ.33,990, రూ.45,990, రూ.54,290గా సవరించింది. గతంలో వీటి ధరలు రూ.36,990, రూ.49,990, రూ.58,990గా ఉండేవి. 55 అంగుళాల మోడళ్ల రూ.7 వేలు తగ్గించి.. కొత్త ధరలు రూ.65,990–76,990గా నిర్ణయించింది. 65 అంగుళాల టాప్ మోడళ్ల రూ.3.20 లక్షల నుంచి రూ.2.94 లక్షలకు తగ్గించారు. 75 అంగుళాల టీవీ ధర రూ.4 లక్షల నుంచి రూ.3.68 లక్షలకు వస్తుంది.

## అమూల్ ఉత్పత్తుల ధరలు తగ్గింపు




దిల్లీ: అమూల్ బ్రాండ్‌పై డెయిరీ ఉత్పత్తులను తయారు చేసే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జీసీఎంఎంఎఫ్) తన 700కు పైగా ఉత్పత్తుల ధరలను ఈ నెల 22 నుంచి తగ్గించబోతున్నట్లు ప్రకటించింది. వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) కోత ప్రయోజనాన్ని వినియోగదార్లకు అందించాలనే ఉద్దేశంతో ధరలు తగ్గిస్తున్నట్లు తెలిపింది. నెయ్యి, బట్టర్ ఐస్‌క్రీమ్, యూహెచ్‌టీ పాలు, ఐస్‌క్రీమ్, వెన్న, పన్నీర్, చాక్లెట్లు, బేకరీ, ఫ్రోజన్ స్నాక్స్, పొటాటో స్నాక్స్ పీనట్ స్ప్రెడ్, మాల్ట్ ఆధారిత డ్రింక్స్‌తో పాటు 700కు పైగా ఉత్పత్తుల ధరలు తగ్గాయని పేర్కొంది. 100 గ్రాముల వెన్న ధర రూ.62 నుంచి రూ.58కు, నెయ్యి ధర లీటరుకు రూ.40 తగ్గి రూ.610కు, అమూల్ ప్రాసెస్డ్ వెన్న బ్లాక్ (కిలో) ధర రూ.30 తగ్గి రూ.545కు, ఫ్రోజన్ పన్నీర్ (200 గ్రాములు) ధర రూ.99 నుంచి రూ.95కు దిగొచ్చాయి.

## కొత్తగా డెలివరీ సేవను అందిస్తున్నబిఎస్ ఎన్ ఎల్




**బుక్ చేసుకున్న తర్వాత మొబైల్ కు కన్ఫర్మేషన్ మెసేజ్**

బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు కొత్తగా డెలివరీ సేవను అందిస్తోంది. ఎవరైనా సిమ్ కోసం ఆన్లైన్ లో ఆర్డర్ చేస్తే.. మీరు స్టోర్ కు వెళ్లవలసిన అవసరం లేకుండానే హోమ్ డెలివరీ చేస్తోంది. కెవైసి కూడా ఇంట్లోనే కూర్చుని చేసుకోవచ్చు. పూర్తి వివరాల్లోకి వెళితే.. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా ఉన్న తన కస్టమర్ల కోసం సిమ్ కార్డ్ హోమ్ డెలివరీ సేవను అందిస్తోంది. దీని వలన ప్రజలు స్టోర్‌ను సందర్శించకుండానే భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సిమ్‌ను పొందవచ్చు. మీరు మీ సిమ్‌ను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసి మీ ఇంటి వద్దకే డెలివరీ అవుతుంది.

సిమ్ కోసం భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ అధికారిక పోర్టల్ కు వెళ్లి అప్లై చేసుకోవచ్చు. గూగుల్ లో "భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సిమ్ హోమ్ డెలివరీ" ని సెర్చ్ చేయడం ద్వారా సిమ్ ని బుక్ చేసుకోవచ్చు. బుక్ చేసుకున్న తర్వాత మొబైల్ కు కన్ఫర్మేషన్ మెసేజ్ లేదా ఇమెయిల్ వస్తుంది. డోర్‌స్టెప్ వద్ద కెవైసి . డెలివరీ ఎగ్జిక్యూటివ్ వచ్చినప్పుడు, తక్షణ కెవైసి ధృవీకరణ కోసం మీ ఆధార్ కార్డు లేదా ఐడి ప్రూఫ్‌ను సిద్ధంగా ఉంచుకోండి. సిమ్ యాక్టివేషన్.. విజయవంతమైన ధృవీకరణ తర్వాత, మీ కొత్త భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సిమ్ కొన్ని గంటల్లో యాక్టివేట్ అవుతుంది.



"కష్టాలను ఎదుర్కొనే ధైర్యమే మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంది."
- ఆర్నాల్డ్ ష్వార్జ్నెగ్గర్



"మీరు అనుకున్నదాన్ని నిజం చేయగలిగితే, అదే విజయం."
- వాల్ట్ డిస్నీ



"మంచి ఆలోచనలతో ముందుకు వెళితే విజయం మీ ధైన్యం అవుతుంది."
- బిల్ గేట్స్

# నేటి నుంచి జీఎస్టీ పొదుపు పండుగ

- అందరూ సంతోషంగా ఉంటారు: ప్రధాని మోడీ
- సంస్కరణలు భారతదేశ వృద్ధి మరింత వేగవంతం
- నవరాత్రి మొదటి రోజున స్వావలంబన దిశగా ఒక పెద్ద అడుగు
- కొత్త రేట్లు అనేక వస్తువుల ధరలను తగ్గిస్తాయి
- పెట్టుబడుల ప్రవాహం - ప్రజల పొదుపు పెరుగుతుంది



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. కొత్త జీఎస్టీ రేట్లు రేపు, సెప్టెంబర్ 22న అమలులోకి వస్తాయి. దానికి ముందు, ప్రధాని మోడీ నేడు జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. నవరాత్రి మొదటి రోజున స్వావలంబన దిశగా ఒక పెద్ద అడుగు వేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నేటి నుండి అందరికీ తీపి కబుర్లు అందుతాయన్నారు. పొదుపు పండుగ నుండి అందరూ ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కొత్త రేట్లు అనేక వస్తువుల ధరలను తగ్గిస్తాయని, సామాన్యులకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. జీఎస్టీ అమలు తర్వాత ఇది అతిపెద్ద సంస్కరణగా భావిస్తున్నారు. ఇదిలావుంటే, సెప్టెంబర్ 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వం ఒక ప్రధాన నిర్ణయం తీసుకుంది.జీఎస్టీ సంస్కరణలు తదుపరి తరం సంస్కరణలని ప్రధాని మోదీ అన్నారు. దేశ అవసరాలకు అనుగుణంగా మేము వాటిని అమలు చేసాము. ఈ సంస్కరణలు భారతదేశ వృద్ధిని వేగవంతం చేస్తాయి, వ్యాపారాన్ని సులభతరం చేస్తాయి. పెట్టుబడిని మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. అభివృద్ధి రేసులో ప్రతి రాష్ట్రాన్ని సమాన భాగస్వామిగా చేస్తాయి. ఈ జీఎస్టీ సంస్కరణలు "నాగరిక్ దేవో భవ" (ప్రజలే దేవుళ్ళు) అనే మంత్రాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తాయి. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడానికి, మనం స్వావలంబన భారతదేశం వైపు పయనించాలి." అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.ఈ కొత్త రేట్లు అనేక వస్తువుల ధరలను తగ్గిస్తాయని, సామాన్యులకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తాయని భావిస్తున్నారు. జీఎస్టీ అమలు తర్వాత ఇది అతిపెద్ద సంస్కరణగా పరిగణించబడుతుంది. ఇప్పుడు దేశం మొత్తం ప్రధాని మోదీ ప్రసంగంపై దృష్టి సారించింది. ఈ ప్రసంగం ఆర్థిక మరియు ప్రపంచ సమస్యల నుండి మాత్రమే కాకుండా సాంస్కృతిక, మతపరమైన దృక్కోణాలలో ముఖ్యమైనది."గతంలో అనేక పన్నులతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. 2017లో తీసుకొచ్చిన జీఎస్టీ ద్వారా కొత్త అధ్యాయం మొదలైంది. దేశంలోని అన్ని వర్గాలతోనూ చర్చించి ఈ సంస్కరణలు తెచ్చాం. రేపటి నుంచి కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. తాజా మార్పులతో వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుంది. ప్రజల పొదుపు పెరుగుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ధరల భారం దించుతూ జీఎస్టీ మండలి ఇటీవల కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల బదులు ఇకపై రెండే కొనసాగనున్నాయి. వాటిలో ఒకటి 5% కాగా రెండోది 18%. దీని ప్రకారం 12%, 28% పన్ను శ్లాబులు ఇక ఉండవు.

# నేడు మోడీ అరుణాచల్ పర్యటన

- రూ.5100 కోట్ల అభివృద్ధి పనులకు..శంకుస్థాపన
- త్రిపురనూ సందర్శించనున్న ప్రధాని
- పునరుద్ధరించిన మాతా త్రిపుర సుందరి ఆలయాన్ని ప్రారంభం



న్యూఢిల్లీః ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సెప్టెంబర్ 22 అరుణాచల్ ప్రదేశ్, త్రిపురలను సందర్శిస్తారు, అక్కడ ఆయన అనేక కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. పునరాభివృద్ధి చేసిన మాతా త్రిపుర సుందరి ఆలయాన్ని ప్రారంభిస్తారు. ప్రధానమంత్రి ముందుగా అరుణాచల్ ప్రదేశ్ను సందర్శిస్తారు, అక్కడ ఇటానగర్లో రూ.5,100 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ఒక సభలో కూడా ప్రసంగిస్తారు. ఈ ప్రాంతంలో విస్తారమైన జలవిద్యుత్ సామర్థ్యాన్ని ఉపయోగించుకుంటూ, స్థిరమైన ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ, ప్రధానమంత్రి ఇటానగర్లో రూ.3,700 కోట్లకు పైగా విలువైన రెండు ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.ప్రభుత్వ పత్రికా ప్రకటన ప్రకారం.. హియో హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ (240 మెగావాట్లు), టాటో–ఐ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ (186 మెగావాట్లు) అరుణాచల్ ప్రదేశ్లోని సియోమ్ సబ్–బేసిన్లో అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. తవాంగ్ సరిహద్దు జిల్లాలో 9,820 అడుగుల ఎత్తులో ఉన్న ఈ కేంద్రం, జాతీయ, అంతర్జాతీయ సమావేశాలు, సాంస్కృతిక ఉత్సవాలు, ప్రదర్శనలను నిర్వహించడానికి ఒక ల్యాండ్మార్క్ సౌకర్యంగా ఉపయోగపడుతుందని, తవాంగ్లో అత్యాధునిక కన్వెన్షన్ సెంటర్కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు.1,500 మందికి పైగా ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యంతో, ఈ కన్వెన్షన్ సెంటర్ ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. ఈ ప్రాంతం పర్యాటక, సాంస్కృతిక సామర్థ్యానికి మద్దతు ఇస్తుంది. ప్రధానమంత్రి రూ.1,290 కోట్లకు పైగా విలువైన బహుళ కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కూడా ప్రారంభిస్తారు, ఇవి కనెక్టివిటీ, ఆరోగ్యం, అగ్నిమాపక భద్రత, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు వంటి వివిధ రంగాలకు ఉపయోగపడతాయి. ఈ కార్యక్రమాలు ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని, జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయని, కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని భావిస్తున్నారు.

# హెచ్1బీ వీసా నిబంధనల మార్పు

- టెక్ దిగ్గజాల వ్యూహం మారుతోంది
- న్యాయస్థానాల్లో కంపెనీలు సవాలు చేసే అవకాశం
- అమెరికాలోకి విదేశీ ఉద్యోగులు అడుగు పెట్టకుండా అడ్డుకోవాలని ట్రంప్ ఆలోచన
- ఫీజుతో ఉద్యోగాలకు తిలోదకాలు ఇవ్వాలని కొత్తయోచన

న్యూఢిల్లీ : హెచ్1బీ వీసాల ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఆ దేశ లేబర్ మార్కెట్ను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. కొన్ని రంగాల్లోని దిగ్గజ సంస్థలకు సమస్యాత్మకంగా మారనుంది. అమెరికా ఏటా 85 వేల హెచ్1బీ వీసాలను జారీ చేస్తోంది. దీనికి అదనంగా మరో 20 వేల వీసాలను అక్కడి ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్న వారికి ఇస్తోంది. ట్రంప్ నిర్ణయం నేపథ్యంలో వివేక్ రామస్వామి, ఎలాన్ మస్క్ విదేశీ ఉద్యోగుల సేవలను కంపెనీలు వాడుకోవడాన్ని సమర్థిస్తున్నారు. ట్రంప్ నిర్ణయాన్ని అక్కడి కంపెనీలు న్యాయస్థానాల్లో సవాలు చేసే అవకాశాలున్నాయి.

**అమెరికాలో ఏ పరిశ్రమలపై ప్రభావం?**

2024 ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన హెచ్1బీ వీసాల్లో 64 శాతం కంప్యూటర్ సంబంధిత రంగాలకే దక్కాయి. ఈ విషయాన్ని యూఎస్ సిటిజన్షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ వెల్లడించింది. ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సర్వే రంగాలు 10 శాతంతో రెండో స్థానంలో ఉన్నాయి. మూడో ప్లేస్లో 6 శాతం వీసాలతో విద్యా సంబంధితమైనవి ఉన్నాయి. కంప్యూటర్ రంగంలో 'కస్టమ్ ప్రోగ్రామింగ్' రంగానికే అత్యధికంగా 25 శాతం వీసాలు లభించాయి. అమెరికా టెక్ దిగ్గజాలు సింహ భాగం వీసాలను దక్కించుకున్నాయి. యుఎస్ ఎస్ ఐసి డేటా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో అమెజాన్ అత్యధికంగా 9000, గూగుల్ 5364, మెటా 4844, మైక్రోసాఫ్ట్ 4725, యాపిల్ 3873 వీసాలను స్పాన్సర్ చేశాయి.

**ఫీజు ఎఫెక్ట్ ఎలా ఉండొచ్చు :** అమెజాన్, మెటా, యాపిల్, ఆల్ఫాబెట్ కంపెనీలతో పోలిస్తే.. చిన్న కంపెనీలు, స్టార్టప్లు హెచ్1బీ వీసాలు తీసుకునేందుకు వెనుకడుగు వేస్తాయి. ఎందుకంటే ఈ నాలుగు కంపెనీల సంయుక్త మార్కెట్ విలువ 11.1 ట్రిలియన్ డాలర్లు. అందుకే ఇవి వీసాల రుసుము విషయంలో పెద్దగా వెనక్కి తగ్గే అవకాశం లేదు. కాకపోతే ఎంట్రీ లెవల్ పొజిషన్లలో విదేశీ ఉద్యోగులను ఈ సంస్థలు ఇక నియమించుకోకపోవచ్చు. తక్కువ జీతం ఇచ్చే వారి కోసం లక్ష డాలర్లు చెల్లించడాన్ని సంస్థలు భారంగా పరిగణించొచ్చు. అమెరికాలో కొత్తగా కళాశాల విద్యను పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్లు, కొవిడ్ 19 తర్వాత ఆర్థిక పరిస్థితులతో ఉద్యోగాలు లభించని వారికి ఇది శుభవార్తే. అక్కడి టెక్ సంబంధిత కోర్సుల్లో గ్రాడ్యుయేషన్ చేసిన వారికి అవకాశాలు లభించనున్నాయి. ఇక హెచ్1బీ వీసాలకు మధ్యస్థంగా వార్షిక వేతనం 1,20,000 డాలర్లుగా ఉన్నట్లు యుఎస్ సిఐసి నివేదిక చెబుతోంది. ప్రతిభావంతులైన విదేశీ ఉద్యోగులకు కంపెనీలు భారీగా చెల్లిస్తున్నాయని పేర్కొంది.

**గతంలో ఫలితం ఎలా ఉంది..?**

హెచ్1బీ వీసాలపై పరిమితులు విధించడం వల్ల ప్రభావితమైన రంగాల్లో అమెరికన్లనే నియమించుకొంటారనే హామీ ఏమీ లేదని సీఎన్ఎన్ కథనంలో పేర్కొంది. ట్రంప్ తొలి కార్యవర్గం సమయంలో కొన్ని రకాల వీసాలపై తాత్కాలిక బ్యాన్ విధించారు. ఆ తర్వాత కొవిడ్ వ్యాప్తితో నియామకాలు మందగించాయి. దీంతో రికార్డు స్థాయిలో నియామకాలకు నోటిఫికేషన్లు వెలువడ్డాయి. దీంతో భారీగా ఉద్యోగుల కొరత ఉన్నట్లు తేలింది. అమెరికాలో కార్మికుల కొరత విదేశీ వలసలు లేకుండా భర్తీ కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. 2021 సీజన్లో ఆర్డర్లు వచ్చినా చేసేందుకు ఉద్యోగులు లేక చాలా సంస్థలు వ్యాపారాలను వదలుకున్నట్లు అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ చీఫ్ పాలసీ ఆఫీసర్ నెయిల్ బ్రాడ్లీ 2021లో సీఎన్ఎన్కు వెల్లడించారు.

**కోర్టుల్లో సవాలు చేసే అవకాశం :** కొత్త హెచ్1బీ వీసాలకు అప్లికేషన్ ఫీజును పెంచుతూ ట్రంప్ తీసుకొన్న నిర్ణయాన్ని అక్కడి న్యాయస్థానాల్లో సవాలు చేసే అవకాశం ఉంది. ఆ దేశ ఇమిగ్రేషన్ కౌన్సిల్ సీనియర్ ఫెలో ఆరోన్ రిచ్లిన్ ఎక్నో స్పందించారు. "అమెరికా అధ్యక్షుడు వీసా ఫీజును 1,00,000 డాలర్లకు పెంచే




అధికారం లేదు. అప్లికేషన్ ప్రాసెసింగ్కు అయ్యే వసూలు చేసుకొనే అధికారం మాత్రమే కాంగ్రెస్ నుంచి కార్యనిర్వాహక విభాగానికి లభించిన హక్కు" అని పేర్కొన్నారు. అమెరికా ఇమిగ్రేషన్ సర్వీస్ మాజీ సీనియర్ అధికారి డగ్ ర్యాండ్ న్యూయార్క్ టైమ్స్ వద్ద స్పందించారు.ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సర్వే రంగాలు 10 శాతంతో రెండో స్థానంలో ఉన్నాయి. మూడో ప్లేస్లో 6 శాతం వీసాలతో విద్యా సంబంధితమైనవి ఉన్నాయి. కంప్యూటర్ రంగంలో 'కస్టమ్ ప్రోగ్రామింగ్' రంగానికే అత్యధికంగా 25 శాతం వీసాలు లభించాయి. అమెరికా టెక్ దిగ్గజాలు సింహ భాగం వీసాలను దక్కించుకున్నాయి. యుఎస్ ఎస్ ఐసి డేటా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో అమెజాన్ అత్యధికంగా 9000, 'అమెరికాలోకి విదేశీ ఉద్యోగులు అడుగు పెట్టకుండా ఫీజుతో అడ్డుకోవాలన్న ట్రంప్ ఆలోచన కోర్టుల్లో ఐదు సెకన్లు కూడా నిలబడదు" అని వెల్లడించారు. బైడెన్ వద్ద డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీలో సీనియర్ అటార్నీగా పనిచేసిన టామ్ జావెట్జ్ స్పందిస్తూ దేశంలో చట్టాలను అమలు చేయాల్సిన విధానం ఇది కాదని పేర్కొన్నారు. ట్రంప్ ఆదేశాలపై అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీని దుష్ప్రభావం ఉద్యోగులు, వారి కుటుంబాలపై పడుతుందని పేర్కొంది.

# నాకు నోబెల్ బహుమతి ఇవ్వాల్సిందే

- భారత్-పాక్ సహా 7 యుద్ధాలు ఆపాను
- మరోసారి ట్రంప్ నోటి నుంచి అవే మాటలు

వాషింగ్టన్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి మరోసారి అవే మాటలు వచ్చాయి. తానే ఇండియా–పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని ఆపానంటూ మరో సారి క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేశారు. ఇప్పటికే 40 కన్నా ఎక్కువ సార్లు పలు సందర్భాల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 7 యుద్ధాలను ఆపినందుకు తనకు "నోబెల్ శాంతి బహుమతి" ఇవ్వాలని అన్నారు.శనివారం జరిగిన అమెరికన్ కార్నర్స్టోన్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుల విందులో ట్రంప్ మాట్లాడుతూ.. "భారత్, పాకిస్తాన్ గురించి ఆలోచించండి. నేను వాణిజ్యంతో యుద్ధాన్ని ఆపాను. వారు వ్యాపారం చేయానుకుంటున్నారు. నాకు ఇద్దరు నాయకుల పట్ల గౌరవం ఉంది" అని అన్నారు. భారత్–పాకిస్తాన్ సంఘర్షణను ముగించడానికి "వాణిజ్యం" కీలక పాత్ర పోషించిందని మరోసారి ట్రంప్ చెప్పారు.

# భర్తలు భార్యల ఇంటిపేరు తీసుకోవచ్చు: దక్షిణాఫ్రికా కోర్టు తీర్పు



దక్షిణ ఆఫ్రికాలో భర్తలు ఇకపై తమ భార్యల ఇంటిపేరును చట్టబద్ధంగా తీసుకోవచ్చని ఆ దేశ అత్యున్నత న్యాయస్థానం (కాన్స్టిట్యూషనల్ కోర్ట్) తీర్పు ఇచ్చింది. పురుషులు కూడా తమ భార్యల ఇంటిపేరును ఉపయోగించుకోవచ్చు అని కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న 'బర్త్ అండ్ డెత్స్ రిజిస్ట్రేషన్ యాక్ట్'లోని కొన్ని నిబంధనలు లింగ వివక్షను చూపుతున్నాయని, అవి రాజ్యాంగ విరుద్ధమని కోర్టు పేర్కొంది. ఇద్దరు దంపతులు దాఖలు చేసిన పిటిషన్ల ఆధారంగా ఈ తీర్పు వెలువడింది. వారిలో ఒకరైన హెన్రీ వాన్ డెర్ మెర్వే తన భార్య జానా జోర్డాన్ ఇంటిపేరును తీసుకోవడానికి హోమ్ అఫైర్స్ డిపార్ట్మెంట్ నిరాకరించింది. మరో దంపతులైన ఆండ్రియాస్ నికోలాస్ బోర్న్మన్ తన భార్య జెస్ డోనెలీ–బోర్న్మన్ ఇంటిపేరును తన ఇంటిపేరుతో కలపడానికి అనుమతి లభించలేదు. ఈ కేసుల విచారణ మార్చి 4న జరిగింది, దీనిపై గురువారం తీర్పు ఇచ్చారు.సాధారణంగా మహిళలు తమ భర్తల ఇంటిపేరును తీసుకోవడం అనేది ఒక వలసవాద సంప్రదాయమని, ఇది పురుషాధిక్య సమాజాన్ని, మహిళలు పురుషులకు లోబడినవారని సూచిస్తుందని కోర్టు తన తీర్పులో పేర్కొంది.ప్రభుత్వానికి ఈ చట్టాన్ని సవరించడానికి 24 నెలల సమయం ఇచ్చింది. ఈ కాలంలో ప్రస్తుతం ఉన్న చట్టాన్ని సవరించడం లేదా కొత్త చట్టాన్ని తీసుకురావడం ద్వారా అందరికీ తమకు నచ్చిన ఇంటిపేరును ఎంచుకునే హక్కు కల్పించాలని ఆదేశించింది. అలాగే, పిటిషన్ దాఖలు చేసిన దంపతుల ఖర్చులను కూడా హోమ్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ భరించాలని కోర్టు ఆదేశించింది.

**2) ఆర్మీ చీఫ్ పై ఇమ్రాన్ ఖాన్ సంచలన ఆరోపణలు**

పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్పై సంచలన ఆరోపణలు చేశారు. జైలులో తనకు, తన భార్య బుష్రా బీబీకి జరుగుతున్న మానసిక హింసకు జనరల్ మునీరే కారణమని, తమను అణచివేయడమే ఆయన లక్ష్యమని ఇమ్రాన్ ఖాన్ ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో పేర్కొన్నారు. రెండు సంవత్సరాలుగా జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్, రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్నారు. ఆయన భార్య బుష్రా బీబీ కూడా అల్–ఖదిర్ ట్రస్ట్ కేసులో దోషిగా తేలడంతో అదే జైలులో చేరారు. "నాపై, నా భార్యపై జరుగుతున్న ఈ మానసిక హింస వెనుక అసిమ్ మునీర్ ఉన్నాడు. మమ్మల్ని లొంగిపోయేలా చేయడమే దీని ఉద్దేశం" అని ఇమ్రాన్ ఖాన్ అన్నారు."యాజిద్, ఫరోహ్ వంటి క్రూరుల నిరంకుశత్వానికి మేము తలవంచం. మేము బతికి ఉన్నంత వరకు లొంగిపోయే ప్రసక్తే లేదు" అని శతాబ్దాల క్రితం క్రూరత్వానికి పేరుగాంచిన పాలకులను ఉద్దేశించి ఖాన్ పేర్కొన్నారు.జనరల్ మునీర్ దేశంలో అరాచకత్వం, ఫాసిజం వాతావరణాన్ని సృష్టించడానికి సైన్యాన్ని వాడుకుంటున్నారని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. తన పదవీ కాలాన్ని 10 సంవత్సరాలకు పొడిగించుకోవడానికి అసిమ్ మునీర్ ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా, అసిమ్ మునీర్ ఆర్మీ చీఫ్గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆఫ్ఘనిస్తాన్తో పాకిస్తాన్ సంబంధాలను దెబ్బతీస్తున్నారని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు.జైలులో తమకు కనీస హక్కులు కూడా నిరాకరించారని, తమను ఏకాంత నిర్బంధంలో ఉంచారని ఆయన ఆరోపించారు. ఈ అణచివేత వల్ల పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ చారిత్రాత్మకంగా క్షీణించిందని, విదేశీ పెట్టుబడులు దాదాపు లేవని ఆయన అన్నారు. సెప్టెంబర్ 27న పెషావర్లో జరగబోయే ర్యాలీపై దృష్టి పెట్టాలని ఆయన తన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**3) సైబర్ దాడితో యూరోపియన్ విమానాశ్రయాల్లో ప్రయాణికులకు ఇబ్బందులు**

లండన్లోని హీత్రూ,



బ్రస్సెల్స్, బెర్లిన్తో సహా పలు ప్రధాన యూరోపియన్ విమానాశ్రయాల్లో సైబర్ దాడి కారణంగా కార్యకలాపాలు నిలిచిపోయాయి. చెక్–ఇన్ మరియు బోర్డింగ్ సిస్టమ్కు సేవలు అందించే ఒక సంస్థపై ఈ దాడి జరిగింది, దీంతో విమాన ప్రయాణాలు ఆలస్యమయ్యాయి, కొన్ని రద్దయ్యాయి. ఈ సైబర్ దాడి వల్ల ఆటోమేటెడ్ (స్వయంచలిత) వ్యవస్థలు పనిచేయడం



మానేశాయి. ఫలితంగా, అన్ని చెక్–ఇన్ మరియు బోర్డింగ్ ప్రక్రియలను మానవీయంగా (మాన్యువల్గా) నిర్వహించాల్సి వచ్చింది. ఇది విమాన షెడ్యూల్పై తీవ్ర ప్రభావం చూపిందని, దీనివల్ల ప్రయాణికులకు జాప్యం, విమానాలు రద్దు కావడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని విమానాశ్రయ అధికారులు తెలిపారు."సమస్యను పరిష్కరించడానికి సర్వీస్ ప్రొవైడర్ వేగంగా పనిచేస్తున్నారు" అని బ్రస్సెల్స్ విమానాశ్రయం తన వెబ్సైట్లో ఒక ప్రకటనలో తెలిపింది. అదేవిధంగా, హీత్రూ విమానాశ్రయం కూడా ఒక థర్డ్–పార్టీ సరఫరాదారు వద్ద సాంకేతిక సమస్య కారణంగా జాప్యాలు జరుగుతున్నాయని పేర్కొంది.ప్రయాణికులు తమ విమానం వివరాలను సంబంధిత ఎయిర్లైన్స్ వద్ద ధృవీకరించుకున్న తర్వాతే విమానాశ్రయానికి రావాలని ఈ విమానాశ్రయాలు సూచించాయి. అయితే, ఫ్రాంక్ఫర్ట్ విమానాశ్రయంపై ఈ సైబర్ దాడి ప్రభావం లేదని అక్కడి ప్రతినిధులు తెలిపారు.

**4)ఆస్ట్రేలియాలో టెలికాం సంస్థ వైఫల్యం: ముగ్గురి మృతి**

ఆస్ట్రేలియాలోని రెండవ అతిపెద్ద టెలికాం సంస్థ ఆప్టస్లో సాంకేతిక లోపం కారణంగా ఎమర్జెన్సీ కాల్ సర్వీసులు నిలిచిపోయాయి. ఈ ఘటన వల్ల ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని సంస్థ సీఈఓ స్టీఫెన్ రూయే ఒక పత్రికా సమావేశంలో వెల్లడించారు.గురువారం నెట్వర్క్ అప్గ్రేడ్ సమయంలో ఈ సమస్య తలెత్తిందని, దీనివల్ల దక్షిణ ఆస్ట్రేలియా, పశ్చిమ ఆస్ట్రేలియా, మరియు నార్తర్న్ టెరిటరీలలో సుమారు 600 మంది కస్టమర్లు ప్రభావితమయ్యారని సీఈఓ తెలిపారు. ఎమర్జెన్సీ కాల్స్ కోసం '000' నంబర్కు కాల్ చేయడానికి ప్రయత్నించిన ఇళ్లలో తనిఖీలు చేయగా ముగ్గురు వ్యక్తులు మరణించి ఉన్నట్లు గుర్తించామని ఆయన చెప్పారు.

ఈ సంఘటనపై సీఈఓ రూయే క్షమాపణలు తెలిపారు. "ఎమర్జెన్సీ సేవల కోసం ప్రయత్నించిన కస్టమర్లందరికీ నా తరపున క్షమాపణలు చెబుతున్నాను. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. జరిగిన ఈ ఘటన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. మేము మిమ్మల్ని నిరాశపరిచాము," అని ఆయన అన్నారు.సాంకేతిక లోపాన్ని సరిదిద్దామని, దీనిపై లోతైన విచారణ జరుపుతున్నామని, విచారణ ఫలితాలను త్వరలోనే ప్రజలకు తెలియజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.గతేడాది కూడా ఇలాంటి సమస్యే తలెత్తినప్పుడు




ఎమర్జెన్సీ కాల్స్ అందించడంలో విఫలమైనందుకు ఆప్టస్కు 12 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల జరిమానా విధించారు. 2022లో సైబర్ దాడి, 2023లో దేశవ్యాప్తంగా నెట్వర్క్ నిలిచిపోవడం వంటి సమస్యలు కూడా ఈ సంస్థకు ఎదురయ్యాయి.

**5)ట్రంప్కు ఎదురుతిరిగిన అటార్నీపై వేటు**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శనివారం ఒక ఫెడరల్ ప్రాసిక్యూటర్ను తాను "తొలగించానని" ప్రకటించారు. ఈ అటార్నీపై ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులపై దర్యాప్తు విషయంలో ఒత్తిడి ఉన్నట్లు సమాచారం.వర్జీనియాకు చెందిన యు ఎస్ అటార్నీ ఎరిక్ సీబర్ట్, శుక్రవారం తన రాజీనామా గురించి సిబ్బందికి ఈమెయిల్ ద్వారా తెలియజేసినట్లు న్యూయార్క్ టైమ్స్ మరియు ఇతర మీడియా సంస్థలు



పేర్కొన్నాయి. మాజీ ఎఫ్బీఐ డైరెక్టర్ జేమ్స్ కోమీ, న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్పై విచారణ చేపట్టాలని సీబర్ట్పై ఒత్తిడి పెరిగిందని న్యూయార్క్ టైమ్స్ నివేదించింది.తన సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ఈ విధంగా రాశారు: "వర్జీనియాకు చెందిన ఇద్దరు డెమోక్రాటిక్ సెనేటర్ల మద్దతు ఇవ్వడం వల్ల ఎరిక్ సీబర్ట్ నామినేషన్ను నేను వెనక్కి తీసుకున్నాను. అతడు రాజీనామా చేయలేదు, నేను అతడిని తొలగించాను!" అని ట్రంప్ స్పష్టం చేశారు. అంతకు కొన్ని గంటల ముందు, ఓవల్ ఆఫీస్లో విలేకరులతో మాట్లాడుతూ "అతడు నాకు వద్దు" అని అన్నారు.ఫెడరల్ ప్రాసిక్యూటర్ సీబర్ట్, కాంగ్రెస్కు అబద్ధాలు చెప్పాడన్న ఆరోపణలపై కోమీని విచారించడానికి నిరాకరించినట్లు, అలాగే లెటిటియా జేమ్స్పై మార్ట్గేజ్ మోసం కేసులో తగిన ఆధారాలు లేవని జస్టిస్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు వార్తాపత్రికలు పేర్కొన్నాయి.

**6)ఆఫ్ఘనిస్తాన్కు ట్రంప్ హెచ్చరిక**

బాగ్రామ్ వైమానిక స్థావరాన్ని తిరిగి అమెరికాకు అప్పగించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆఫ్ఘనిస్తాన్ను హెచ్చరించారు. తాలిబాన్ పాలనలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ తమ డిమాండ్ పాటించకపోతే "చెడ్డ విషయాలు జరుగుతాయి" అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ ట్రూత్ సోషల్లో పోస్ట్ చేశారు.

బ్రిటన్ పర్యటనలో ఉన్నప్పుడు బాగ్రామ్ స్థావరాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ట్రంప్ సూచించారు. ఆఫ్ఘనిస్తాన్పై జరిగిన యుద్ధంలో అమెరికా బలగాలకు బాగ్రామ్ ఒక కీలక కేంద్రం. ఆ వైమానిక స్థావరం తమ నియంత్రణలో లేకుండా పోవడంపై ట్రంప్ తరచుగా విచారం వ్యక్తం చేశారు. గత అధ్యక్షుడు జో బైడెన్ ఆఫ్ఘనిస్తాన్ నుంచి వైదొలగడాన్ని విమర్శించడానికి బాగ్రామ్ స్థావరం కోల్పోవడాన్ని ట్రంప్ తరచుగా ప్రస్తావిస్తుంటారు.

2021 జూలైలో ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కుదిరిన శాంతి ఒప్పందంలో భాగంగా అమెరికా, నాటో దళాలు బాగ్రామ్ వైమానిక స్థావరాన్ని ఖాళీ చేశాయి. అప్పుడు తాలిబాన్ ఆఫ్ఘనిస్తాన్ను వేగంగా స్వాధీనం చేసుకుంది. బాగ్రామ్ స్థావరం కోల్పోవడంపై ట్రంప్ మళ్లీ అధికారంలోకి వచ్చాక పదేపదే విమర్శించారు. అంతేకాకుండా, ఆ ప్రాంతంలో చైనా ప్రభావం పెరుగుతున్నందుకు ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు.

బాగ్రామ్ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి సైనిక చర్యను ఉపయోగించడం గురించి విలేకరులు అడిగినప్పుడు, ట్రంప్ స్పష్టంగా సమాధానం ఇవ్వలేదు. "మేము దాని గురించి మాట్లాడం లేదు," కానీ, "మేము ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్తో మాట్లాడుతున్నాము, మేము దానిని త్వరలో తిరిగి కావాలని కోరుకుంటున్నాము. వారు అలా చేయకపోతే, నేను ఏమి చేయబోతున్నానో మీకు తెలుస్తుంది," అని ట్రంప్ అన్నారు.

**7)భారత రాయబార కార్యాలయం అత్యవసర హెల్ప్లైన్ ఏర్పాటు**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్–1బీ వీసా దరఖాస్తులపై %వి%100,000 రుసుము విధించే ఉత్తర్వుపై సంతకం చేయడంతో భారతీయ నిపుణుల్లో ఆందోళన మొదలైంది. ఈ నిర్ణయంపై స్పందిస్తూ, వాషింగ్టన్లోని భారత రాయబార కార్యాలయం శనివారం అత్యవసర సహాయం కోసం భారతీయ పౌరుల కోసం ఒక హెల్ప్లైన్ నంబర్ను ప్రకటించింది. అత్యవసర సహాయం అవసరమైన భారతీయ పౌరులు ం1–



202–550–9931 నంబర్కు కాల్ చేయవచ్చు లేదా వాట్సాప్ చేయవచ్చని





తెలిపింది. అయితే ఈ నంబర్ కేవలం అత్యవసర పరిస్థితులకు మాత్రమే ఉద్దేశించబడింది, సాధారణ వీసా లేదా ఇతర కాన్సులర్ ప్రశ్నల కోసం కాదని స్పష్టం చేసింది.

ఈ చర్య భారతీయ టెక్ నిపుణులు మరియు భారతదేశానికి వచ్చే ఆర్థిక లావాదేవీలపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం హెచ్–1బీ వీసాలలో దాదాపు 71 శాతం భారతీయ పౌరులకే లభిస్తాయి. అయితే, భయాందోళనలను తగ్గించడానికి, అమెరికా అధికారి ఒకరు ఈ భారీ రుసుము కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుందని, ప్రస్తుతం వీసాలు ఉన్నవారికి లేదా పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకునే వారికి కాదని స్పష్టత ఇచ్చారు.

ఈ పరిణామంపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా దృష్టి సారించింది. ఈ చర్య ఆర్థికపరమైన ప్రభావాలే కాకుండా కుటుంబాలకు మానవతాపరమైన ఇబ్బందులను కూడా కలిగిస్తుందని పేర్కొంది. అమెరికాలోని తన అన్ని కార్యాలయాలకు భారతీయ పౌరులకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం వల్ల కలిగే పూర్తి ప్రభావాలను అధ్యయనం చేస్తున్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**8)హమాస్ బందీల ఫోటో విడుదల**

హమాస్ బృందం గాజాలో ఉన్న ఇజ్రాయెల్ బందీలలో మిగిలిన 47 మంది ఫోటోలను శనివారం విడుదల చేసింది. ఈ ఫోటోకు "వీడ్కోలు చిత్రం" అని పేరు పెట్టింది. అంతేకాకుండా, ప్రతి బందీకి "రాన్ అరాడ్" అని పేరు పెట్టారు. రాన్ అరాడ్ అనే ఇజ్రాయెల్ వైమానిక దళ పైలట్ 1986లో బందీగా చిక్కుకున్నారు, ఆ తర్వాత ఆయన ఆచూకీ తెలియలేదు. ఈ ఫోటోలపై ఉన్న సందేశంలో, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు కాల్పుల విరమణ–బందీల ఒప్పందాన్ని తిరస్కరించారని, మరియు గాజాపై దండయాత్ర కొనసాగించినందుకు ఇజ్రాయెల్ రక్షణ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ను హమాస్ నిందించింది. గాజా నగరంపై సైనిక చర్య మొదలు కావడంతో ఈ "వీడ్కోలు చిత్రం" విడుదల చేస్తున్నామని ఆ సందేశంలో పేర్కొంది.

ఇజ్రాయెల్ ప్రచురణ అయిన యెనెట్ నివేదిక ప్రకారం, మిగిలిన 47 మంది బందీలలో కేవలం 20 మంది మాత్రమే సజీవంగా ఉన్నారని ఇజ్రాయెల్ అధికారులు అంటున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి చాలా విషమంగా ఉందని, మిగిలినవారు చనిపోయారని నివేదికలో పేర్కొంది. హమాస్ సాయుధ విభాగమైన అల్–ఖస్సామ్ బ్రిగేడ్స్ ఒక ప్రకటనలో, "మీ బందీలు గాజా నగరంలోని ప్రాంతాలలో పంపిణీ చేయబడ్డారు, నెతన్యాహు వారిని చంపడానికి నిర్ణయించుకున్నందున, వారి ప్రాణాల గురించి మేము చింతించము" అని తెలిపింది.

జనవరి–మార్చి 2024 మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం సమయంలో, హమాస్ 30 మంది బందీలను (20 మంది ఇజ్రాయెల్ పౌరులు, ఐదుగురు సైనికులు, ఐదుగురు థాయ్ పౌరులు) విడుదల చేసింది. అలాగే చనిపోయిన ఎనిమిది మంది ఇజ్రాయెల్ బందీల మృతదేహాలను కూడా అప్పగించింది. దీనికి బదులుగా, ఇజ్రాయెల్ 2,000 మంది ఖైదీలను, నిర్బంధంలో ఉన్న వారిని విడుదల చేసింది. ఇజ్రాయెల్ గాజాలో తన దాడులను తీవ్రం చేస్తున్న నేపథ్యంలో, గాజా నగరంలో రాత్రి జరిగిన ఇజ్రాయెల్ దాడులలో కనీసం 14 మంది మరణించారని ఆరోగ్య అధికారులు తెలిపారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే, బందీల ప్రాణాలకు ప్రమాదం పెరుగుతుందని .



"విజయం ఓ ప్రయాణం. అది ఓ గమ్యం కాదు."
- బ్రైన్ ట్రేసీ



"ఒక్కొక్క అడుగుగా పర్వతాన్ని ఎక్కాలి."
- లౌజీ



"మీ లక్ష్యంపై దృష్టి పెట్టండి, దారులు తానే వస్తాయి."
- పాలో కొయెలో

# తెలంగాణలో బతుకమ్మ సంబరాలు






తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలు, యువతులు బతుకమ్మ వేడుకలు చేసుకున్నారు. అందంగా పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో సందడిగా గడిపారు.

# విరించి ఆసుపత్రిలో ఈడబ్ల్యూఎస్ ఫెసిలిటీ

### మాధవి లత కొంపెల్ల వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విరించి ఆసుపత్రి పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ఒక ప్రత్యేకమైన ఆరోగ్య వెసులుబాటును అందుబాటులోకి తీసుకురావడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈడబ్ల్యూఎస్ ఫెసిలిటీ ఎకనామికల్లీ వీకర్ సెక్షన్ వెసులుబాటును మాధవిలత కొంపెల్ల ఆదివారం రోజు ప్రారంభించారు. వార్షిక ఆదాయం రూ. 8 లక్షల కంటే తక్కువ కలిగిన కుటుంబాలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలను చౌకగా అందించడమే ఈ వెసులుబాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఆసుపత్రి అవుట్ పేషెంట్ యొక్క అన్ని సేవలలో 80 శాతం వరకు రాయితీతో కన్సల్టేషన్ పరీక్షలు అందించబడతాయి. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాలకు అర్హత లేని కుటుంబాలు మరియు ఇన్సూరెన్స్ లేని వారు ఈ వెసులుబాటు ద్వారా ఆరోగ్య లబ్ది పొందవచ్చు నని మాధవిలత కొంపెల్ల తెలిపారు. "ఆరోగ్యం అనేది హక్కు మాత్రమే కాదు, అది ప్రతి ఒక్కరి మౌలిక హక్కు. ఆధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విరించి ఆసుపత్రి అనేక కుటుంబాలకు వైద్య సేవలు మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం మరియు వైద్య సేవలపై విశ్వాశాన్ని పెంపొందిస్తోంది. ఈ వెసులుబాటు ద్వారా పరీక్షలు, కన్సల్టేషన్లు, మరియు ఔషధాలు నిర్ధారించిన రాయితీతో, అందుబాటు ధరకే అందించడం జరుగుతుంది. "హెల్త్ కేర్ ఫర్ ఆల్" అనే నినాదంతో ముందుకు సాగుతున్న విరించి ఆసుపత్రి, ఇప్పుడు ఈ ఈడబ్ల్యూఎస్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంతో తన తాదాత్మ్యంతో కూడిన వైద్య సేవలను అందరికి అందుబాటులోకి తీసుకొస్తుంది. ప్రైవేట్ ఆరోగ్య రంగంలో ఇది ఒక కొత్త ప్రమాణంగా నిలుస్తుంది. అని తెలిపారు. అంతేకాకుండా, ఆసుపత్రి యాజమాన్యం నిరంతరం అభిప్రాయ సేకరణ మరియు చికిత్సా ఫలితాలను పరిశీలిస్తూ ఈ ప్రణాళికను మరింత సమర్థవంతంగా మార్చడానికి కట్టుబడి ఉంది. దీని లక్ష్యం కేవలం చికిత్స అందించడమే కాకుండా పేద మరియు వెనుకబడిన వర్గాలకు దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని, సంక్షేమాన్ని అందించడం




లక్ష్యంగా ముందంజ వేస్తుంది. ఈ ఈడబ్ల్యూఎస్ ఫెసిలిటీ టీ ప్రారంభం విరించి ఆసుపత్రి చేపట్టిన సామాజిక బాధ్యతలో మరో మైలురాయిగా నిలిచిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎవరి చికిత్సకు అడ్డంకిగా మారకుండా చేయడమే ఆసుపత్రి యొక్క నిజమైన ప్రతిజ్ఞ అని ఈ కొత్త ఈడబ్ల్యూఎస్ ఫెసిలిటీ మరోసారి నిరూపించిందన్నారు.

# ప్రతిపక్ష హెూదా అనేది ఎన్నికల్లో ప్రజలు ఇవ్వాలి

- ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని వైసీపీ కోరడం హాస్యాస్పదం
- జగన్ రెడ్డికి ఒక్కసారి ఓటేస్తే.. రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లింది
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

ప్రకాశం: జగన్ మోహన్ రెడ్డికి ఒక్కసారి ఓటేస్తే రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. అధికార గర్వంతో నాడు వైసీపీ నాయకులు చేసిన పనులకు గత ఎన్నికల్లో ప్రజలు కనీసం ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వస్తామని చెప్పడం హాస్యాస్పదమని తెలిపారు. నాడు అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు 151 మంది ఉన్నా సరే... వారికి ధీటుగా 18 మందిమే ఉన్న మేము (టీడీపీ) ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలపై గట్టిగా పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రకాశం జిల్లా కొండెపి నియోజకవర్గంలోని మర్లపాడు గ్రామంలో సహచర మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, హెూం మంత్రి అనిత వంగలపూడిలతో కలిసి మంత్రి గొట్టిపాటి పర్యటించారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ



సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ..."నాడు మా 18 మంది ఎమ్మెల్యేలు ఒక్క రోజు కూడా అసెంబ్లీకి గైర్హాజరు కాలేదు. కానీ వైసీపీ నుంచి 11 మంది గెలిచినా ఒక్కరు కూడా అసెంబ్లీకి రాలేదు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే వస్తామని చెప్పడం హాస్యాస్పదం. ప్రతిపక్ష హెూదా అనేది ఎన్నికల్లో ప్రజలే ఇవ్వాలి. అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీని ఎదుర్కొనే ధైర్యం లేకే వైసీపీ నేతలు దుమ్మాకొడుతున్నారు. ఎన్ని పార్టీలు వచ్చినా, టీడీపీ చెక్కుచెదరకుండా నిలవడానికి కార్యకర్తల బలమే కారణం" అని అన్నారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే శ్రీ.ఎం.ఎం.కొండయ్య, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీ. గూడూరి ఎరిక్సన్ బాబు, దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి, ఇతర ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుప్పంలో ఆహారశుద్ధి పరిశ్రమలకు పెద్దపీట

- మరోచోట ఆటోమొబైల్ యూనిట్లు
- ప్రాంతాల వారీగా ప్రాధాన్యం



కుప్పం : రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ప్రతిపాదించిన పారిశ్రామిక పార్కుల్లో ఏయే పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలనే అంశంపై ఓ స్పష్టమైన నిర్ణయానికి వచ్చింది. తొలుత విజయపురం మండలంలోని కోశలనగరంలో ఆటోమొబైల్, అనుబంధ పరిశ్రమలకు పెట్టుబడులు ఆహ్వానించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఇక్కడ విస్తారంగా భూమి ఉన్నందున ఆహారశుద్ధి, డెయిరీ, దుస్తులు, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ రంగాలకు సంబంధించిన యూనిట్లు నెలకొల్పాలని భావిస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పంలో ప్రధానంగా ఆహారశుద్ధి పరిశ్రమలకు పెద్దపీట వేయనున్నారు. రాష్ట్రాన్ని అంతరిక్ష- రక్షణ రంగాల కీలక కేంద్రంగా మార్చాలని అనుకుంటున్న నేపథ్యంలో తొట్టంబేడు మండలం రౌతుసూరమాలలో స్పేస్ సిటీని నెలకొల్పేందుకు అడుగులు పడుతున్నాయి. దాదాపు 300 ఎకరాలు దీని కోసం కేటాయించాలని కసరత్తు చేస్తున్నారు. సమీపంలోనే శ్రీహరికోట ఉన్నందున స్పేస్ సిటీని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్, నౌకల మరమ్మతు, నిర్వహణ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు.

కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి: సీఎం చంద్రబాబు వ్యాధులకు గురైన వారి ఇంటి వద్దకే వెళ్లి చికిత్సలు అందించే 'సంజీవని'ని త్వరలో అమలు చేస్తామని, ఇందుకోసం సహకారం, సాంకేతిక సహాయం అందించేందుకు బిల్గేట్స్ ముందుకొచ్చారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటికే కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో చిత్తూరులో మొదలు పెట్టామని తెలిపారు. రామాయణంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు ఆంజనేయుడు సంజీవని కోసం కొండనే తీసుకొచ్చినట్లు రోగులకు చికిత్సలు అందించేందుకు అత్యాధునిక వైద్యాన్ని ఇంటి వద్దకే తీసుకొస్తామన్నారు. పల్నాడు జిల్లా మాచర్లలో శనివారం నిర్వహించిన 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని ప్రజావేదికలో మాట్లాడారు. అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేస్తున్న వివిధ మున్సిపల్ కమిషనర్లను, మార్గదర్శులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మాచర్ల పట్టణంలోని యాదవబజారు చెరువు వద్ద స్థానికులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రహదారులు, పరిసరాలను సీఎం చంద్రబాబు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. అనంతరం ప్రజావేదిక వద్దకు చేరుకుని బంగారు కుటుంబాలు, మార్గదర్శులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ధనికాపేదా తారతమ్యం లేకుండా అందరికీ యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ. 2.50 లక్షల చొప్పున నగదు రహిత వైద్యసేవలు అందిస్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద పేదవారికి రూ. 25 లక్షల వరకు చికిత్స అందించాలని నిర్ణయించమని పేర్కొన్నారు. పల్నాడుకు జీవనాడి 1.25 లక్షల ఎకరాలకు సాగు నీరందించే వరికపూడిశెల ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి వివరించారు. అంతేకాదు గోదావరి నీళ్లను సాగర్ కుడికాలువకు తీసుకొస్తామని కేంద్రంతో మాట్లాడి మిర్చి బోర్డు ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడించారు.

# రూ.2కే కిలో ఉల్లి 45 కేజీల సంచిని రూ.100కే విక్రయం



కర్నూల్ : కర్నూలులో 2 రూపాయలకే కిలో ఉల్లి విక్రయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి ప్రారంభించారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్లో 45 కేజీల ఉల్లి సంచిని 100 రూపాయలకు అధికారులు ఇస్తున్నారు. రైతుల నుంచి మార్క్ ఫెడ్

### రైతుల నుంచి మార్క్ ఫెడ్ ద్వారా రైతుల నుంచి కొనుగోలు

ద్వారా రాష్ట్ర ప్రభుత్వం క్వింటం ఉల్లి 1200 రూపాయలకు కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన ఉల్లిని వ్యాపారులు కొనుగోలు చేయగా మిగిలిన ఉల్లిని ప్రజలకు తక్కువ ధరకు అధికారులు ఇస్తున్నారు. మార్కెట్ యార్డులో 4 కౌంటర్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ.సిరి తెలిపారు. తక్కువ ధరకు నాణ్యమైన ఉల్లి వస్తుండడంతో వినియోగదారులు పెద్ద సంఖ్యలో వచ్చి తీసుకుని పోతున్నారు.

రైతులకు వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం మేలు చేసిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధికంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉల్లి పంటను సాగు చేస్తున్నారు. అక్కడి భూములు ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో రైతులు మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 20817 హెక్టార్లు కాగా, 15000 హెక్టార్లలో పంట సాగైంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభం కాకముందే ముందస్తు వర్షాలు కురవడంతో మే మాసంలోనే పెద్ద ఎత్తున ఉల్లిని రైతులు సాగు చేశారు. దీంతో సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో రావాల్సిన ఉల్లి జూలై మాసంలోనే రావడం ప్రారంభమైంది. కొద్దిరోజుల నుంచి కర్నూలు ఉల్లి మార్కెట్ను పెద్దఎత్తున పంట దిగుబడులు ముంచెత్తాయి. 13 వేల టన్నుల పంటను ప్రభుత్వం కొనుగోలు: ఉల్లి దిగుబడులు ఎక్కువ కావడంతో మార్కెట్లో ఒక్కసారిగా ధరలు పతనమైపోయాయి. ఉల్లిని కొనే నాథుడే లేకుండా పోయాడు. కొందరు రైతులు తమ పంటను మార్కెట్లోనే వదిలిపెట్టి వెళ్లిపోయారు. మరికొందరు రైతులు పొలాల్లోనే కోయకుండా వదిలేశారు. ఇంకొందరు ఉల్లి గడ్డలను మేకలు, గొర్రెలకు వదిలేశారు. రైతుల పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ఉల్లికి మద్దతు ధర ఇవ్వాలని నిర్ణయించింది. మార్క్ ఫెడ్ ద్వారా క్వింటా ఉల్లిని రూ.1200 చొప్పున కొనుగోలు చేయాలని ఆదేశించింది. వ్యాపారులు కొనుగోలు చేయని, తక్కువ ధరకు కొనుగోలు చేసిన ఉల్లికి మద్దతు ధర ఇస్తోంది. ఆగస్టు 31 నుంచి మార్క్ ఫెడ్ ఉల్లిని కొంటోంది. ఇప్పటి వరకు 13 వేల టన్నుల పంటను ప్రభుత్వం కొనుగోలు చేసింది.

## హెచ్-1బి వీసా ఫీజు పెంపుపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా ఫీజును సుమారు రూ. 90 లక్షలు (సుమారు 1 లక్ష అమెరికన్ డాలర్లు) వరకు పెంచే నిర్ణయంపై రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో-అమెరికా సంబంధాల బలం ప్రతిభ, సాంకేతికత పరస్పర మార్పిడిలో ఉంది. ఇంత భారీగా ఒక్కసారిగా ఫీజు పెంపు చేయడం మా యువతపై, అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న కంపెనీలపై తీవ్రమైన అనిశ్చితి కలిగిస్తుంది. మన దేశం, ముఖ్యంగా తెలంగాణ ఐటీ వృత్తిదారుల ప్రయోజనాలను కాపాడేలా భారత ప్రభుత్వం వెంటనే దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. హైదరాబాద్ను కేంద్రంగా చేసుకొని అమెరికాకు వెళ్తున్న వేలాది మంది ఐటీ నిపుణులు ఈ నిర్ణయం వల్ల ఉద్యోగ, వ్యాపార అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని మంత్రి పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం ఈ విషయంలో ఆర్థిక, వ్యాపార పరమైన దుష్పరిణామాలను అర్థం చేసుకునేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమ సంఘాలు, ఎన్ఆర్ఐ నెట్వర్కులు ఒకే వేదికపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తొలగింపులు లేదా ఇబ్బందులు ఎదుర్కొనే నిపుణుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని మరియు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసి రాష్ట్ర ప్రతిభకు తగిన రక్షణ కల్పించడానికి కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

## కోనసీమ కొబ్బరి తోటలను పరిశీలిస్తాను

- సముద్రపు పోటు సమయంలో రైతు పొలాల్లోని ఉప్పునీరు
- 13 గ్రామాలు నష్టపోతున్నాయి
- దసరా తరువాత పర్యటిస్తా
- అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కోనసీమ ప్రాంతంలోని శంకరగుప్తం మేజర్ డ్రయిన్ వెంబడి ఉన్న గ్రామాల్లోని కొబ్బరి తోటల్లోకి సముద్రపు నీరు చేరడం మూలంగా కొబ్బరి చెట్లు తలలు వాల్చేసి వేల ఎకరాలు దెబ్బ తిన్న విషయం నా దృష్టికి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అన్నారు. సముద్రపు పోటు సమయంలో ఉప్పు నీరు వైనతేయ పాయ నుంచి శంకరగుప్తం డ్రయిన్ లోకి చేరి అక్కడి నుంచి కొబ్బరి తోటల్లోకి పడుతోందనీ, ఫలితంగా చెట్లు తలలు వాల్చేసి దెబ్బ తిన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. కేశనపల్లి, కరవాక, గొల్లపాలెం, గోగన్నమఠం, శంకరగుప్తం...

ఇలా 13 గ్రామాల రైతులు నష్టపోతున్నామని తెలిపారు. ఆ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించాలని నిర్ణయించుకున్నాను. దసరా తరవాత అక్కడికి వెళ్ళి రైతాంగాన్ని కలిసి, తోటలు పరిశీలిస్తాను. రైతాంగంతోను, ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు, కొబ్బరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలతో చర్చిస్తాను. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## 16 లక్షల మందికి వైద్య పరీక్షలు

- వైద్య శిబిరాలు 2వ తేదీ వరకు కొనసాగింపు
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్ వెల్లడి



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ఈనెల 17 నుంచి ప్రారంభమైన "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఆదివారం వరకు సుమారు 16 లక్షల మంది మహిళలు, బాలబాలికలు, చిన్నారులకు పరీక్షలు నిర్వహించామని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్ నేడొక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 8,050 వైద్య శిబిరాల ద్వారా 8 రకాల పరీక్షలను ఉచితంగా చేశామన్నారు. మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, ఇతర స్క్రీనింగ్ పరీక్షలను చేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు పరీక్షల ద్వారా అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తించిన వారికి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 34,460 మందికి ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన(పిఎంజెఎవై) హెల్త్ కార్డుల్ని జారీ చేశామన్నారు. వచ్చే నెల 2వ తేదీ వరకు వైద్య శిబిరాలు కొనసాగుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య శిబిరాలను ఉప ఆరోగ్య కేంద్రాలు మొదలుకొని బోధనాసుపత్రుల్లో కూడా ఏర్పాటు చేశామన్నారు. స్పెషలిస్టు వైద్యుల ద్వారా మహిళలకు ఆరోగ్య పరీక్షలు జరుగుతున్నట్లు వీరపాండియన్ తెలిపారు. ఈ శిబిరాల ద్వారా మహిళలు, చిన్నారులు, బాలబాలికలకు కలిపి కోటి మందికి పైగా ఆరోగ్య పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

### భూమన తప్పించుకోలేరు

## విచారణలో అన్నీ బయటపడతాయి

### శాప్ ఛైర్మన్ రవినాయుడు



తిరుపతి: తిరుమల శ్రీవారి పరకామణిలో దొంగతనం చేసిన రవికుమార్ నుంచి చాలా మందికి ముడుపులు వెళ్లాయని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆరోపించారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రవికుమార్ నుంచి వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి కొన్ని స్థలాలు ఆయన పేరు మీద రాయించుకున్నారు. విజిలెన్స్ విచారణలో అన్నీ బయటపడతాయి.. భూమన తప్పించుకోలేరు. ఆయన మాట్లాడే మాటలు హాస్యాస్పందంగా ఉన్నాయి. స్వామి వారి సొమ్ము కాజేసి.. బయటకు వెళ్లి మాట్లాడుకొని సెటిల్మెంట్ చేసుకుంటే ప్రాయశ్చిత్తం అవుతుందా?అని ప్రశ్నించారు. భూమన చెప్పేవన్నీ అబద్ధాలేనని యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్ అన్నారు.. వైకాపా హయాంలో రవికుమార్ కేసును సిట్టింగ్ జడ్జితో ఎందుకు విచారణ చేయించలేదని ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేశ్ను విమర్శించే నైతిక హక్కు భూమనకు లేదన్నారు.



# ఆధ్యాత్మిక ప్రయాణానికి ప్రారంభం...

# శైలపుత్రి ఆరాధన



**భారతీయుల ప్రధాన పండుగలలో విజయ దశమి లేదా దసరా ఒకటి. దేశవ్యాప్తంగా ఈ పండు గ ను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. నవదుర్గలలో ప్రధమ రూపమైన ఈ దేవిని పూజిం చడం వలన విశేష ఫలితాలు కలగడం తో పాటు సర్వత్రా విజయాలు లభిస్తాయి. :పాలక గ్ర హం: - చంద్రుడు అన్ని అదృష్టాలను అందించే చంద్రుడు శైల పుత్రి దేవిచే పరిపాలించబడుతుందని మరియు ఆది శక్తి యొక్క ఈ రూపాన్ని ఆరాధించడం ద్వారా చంద్రుని యొక్క ఏదైనా చెడు ప్రభావాన్నిఅధిగమించగలము.**

:పంచారామం:

తారకాసురుడు అత్యంత తీవ్రమైన తపస్సు చేసి, శివుడి నుండి ఆత్మలింగాన్ని వరంలా పొందాడు. తారకాసురుడు దేవతలపై దారుణాలకు పాల్పడ్డాడు. దేవతలు పార్వతి దేవితో తారకాసురుడిని అంతం చేయమని వేడుకున్నారు. పార్వతి దేవి తన కుమారుడు షణ్ముఖుడు ద్వారా తారకాసురుడిని చంపింది. తారకాసురుడి గొంతులోని ఆత్మలింగాన్ని నాశనం చేసి, ఆ రాక్షసుడిని చంపమని శివుడు షణ్ముఖుడికి ఆదేశించాడు. ఆత్మలింగం ఐదు ముక్కలుగా విరిగి ఐదు ప్రదేశాలలో పడిపోయింది. సప్తర్షులు దక్షరామంలో పడిపోయిన ఐదవ భాగాన్ని భీమనాథేశ్వరుడిగా ప్రతిష్టించారు. వారి ప్రార్థన మేరకు, గోదావరి నది ఈ ప్రదేశానికి ప్రవహించింది. అనేక అడ్డంకులు ఆ పనిని ఆలస్యం చేశాయి. వారు ఆలయానికి చేరుకున్నప్పుడు, ఋషులు నిర్ణయించిన అసలు ముహూర్తంలోనే భీమనాథేశ్వరుడు స్వయంభువుగా అవతరించాడని చూసి వారు ఆశ్చర్యపోయారు. సప్తర్షులు గోదావరి నదిని ఇక్కడికి తీసుకువచ్చారు కాబట్టి, దీనిని సప్త గోదావరి అని పిలుస్తారు. ఈ కథ భాగవతం, గౌతమీ మహత్యం, సప్త సాగర్ మహత్యం, శ్రీ వేద వ్యాసుని భీమ ఖండం మొదలైన వాటిలో చెప్పబడింది. శ్రీ మహా విష్ణువు శివలింగ స్థాపనలో పాల్గొన్నారని సంరక్షకునిగా నిలుస్తున్నారని చెబుతారు. శ్రీ వేదవ్యాసుడు వారణాసిలోకి ప్రవేశించకుండా నిషేధించబడినప్పుడు, ఆయన ఓదార్పు కోసం "దక్షిణ కాశీ" అని పిలువబడే దక్షారామానికి వచ్చాడు. శ్రీ ఆది శంకరాచార్యులు శ్రీ మాణిక్యేశ్వరిని "మేరు ప్రస్థారా శ్రీ చక్ర బిందు" పై స్థాపించారు. అందుకే, శ్రీ చక్రం మరియు అమ్మవారికి ఏకకాలంలో పూజలు నిర్వహిస్తారు. ఇది ఇక్కడ మాత్రమే జరుగుతుంది, కానీ మరే ఇతర అష్టాదశ శక్తి పీఠాలలో జరగదు.**శైలపుత్రి ఇష్టమైన పువ్వు: - జాస్మిన్, మల్లెపూలు**

**:శైలపుత్రి మంత్రం: - దేవ్యై శైలపుత్ర్యై నమః||**

అమ్మవారి నవదుర్గల అవతారాల్లో మొదటి అవతారం శైలపుత్రి. నవరాత్రుల మొదటి రోజు అయిన ఆశ్వీయుజ శుక్ల పాద్యమి నాడు ఈ అమ్మవారిని పూజిస్తారు. శైలం అంటే కొండ. పర్వతమైన హిమవంతునికి జన్మించిన అమ్మవారు కాబట్టీ ఈమెకు శైలపుత్రి అని పేరు వచ్చింది. సతీ, భవానీ, పార్వతి, హేమవతి అనే పేర్లు కూడా ఉన్నాయి ఈ అమ్మవారికి. శివుని భార్య, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరుల తల్లి అయిన పార్వతీ దేవినే శైలపుత్రిగా కూడా వ్యవహరిస్తారు. ఈ అమ్మవారి తలపై చంద్రవంక ఉంటుంది. కుడిచేతిలో త్రిశూలం, ఎడమ చేతిలో కమలం ఉన్న ఈ అమ్మవారి వాహనం వృషభం. పేరులోనే కాక వాహనం, ఆయుధంతో సహా సాక్షాత్తూ పార్వతీ దేవి అవతారమే శైలపుత్రీ దుర్గా. మహిషాసురుని సంహరించేందుకు యుద్ధంలో మొదటిరోజు పరాశక్తి ఇలా పార్వతీదేవిగా వచ్చింది. కాబట్టే నవరాత్రుల మొదటిరోజు శైలపుత్రీ దుర్గాదేవిని ఆరాధిస్తారు. యోగ పరంగా నవరాత్రులలోని మొదటి రాత్రి చాలా పవిత్రమైనది, కీలకమైనది. ఈ రాత్రి శైలపుత్రీ దుర్గా దేవిని ధ్యానిస్తే ప్రకృతి స్వరూపిణి అయిన దుర్గాదేవిని చేరుకునేందుకు సులభంగా ఉంటంది అని అంటారు. ఆశ్వీయుజ శుక్ల పాద్యమి రోజున ఈ అమ్మవారిని ధ్యానించడం ద్వారా మనం చేసే ఉపాసన సిద్ధిస్తుంది అని నమ్ముతారు.

యోగ మార్గంలో ఉన్నవారు ఇంకా ఇంకా ఉన్నత ఆధ్యాత్మికానుభూతుల్ని అందుకోవాలని కోరుకుంటారు. అలాంటప్పుడు మూలాధారా చక్రానికి అధిష్టాన దేవతైన శైలపుత్రి దేవిని ఉపాసిస్తే స్వస్వరూప జ్ఞానం పొంది ఆధ్యాత్మికంగా ఉన్నత స్థానాలకు చేరవచ్చు. శైలపుత్రీ దుర్గాదేవి అచ్చంగా పార్వతీదేవి. మూలాధార చక్రాన్ని జాగృతం చేస్తుంది ఈ అమ్మవారి ఉపాసన. అందుకే నవరాత్రి పూజలు చేసేవారు, యోగులు ఈ అమ్మవారిని ఉపాసించి మూలాధార చక్రంపై దృష్టి కేంద్రీకరించి, ధ్యానిస్తారు. శైలపుత్రి మూలాధార చక్రంతో సంబంధం కలిగి ఉంది మరియు ఆమె భక్తులకు ఆధ్యాత్మిక వృద్ధి, స్థిరత్వం మరియు శ్రేయస్సును ఇస్తుందని నమ్ముతారు. ఇలా మూలాధార చక్రాన్ని ధ్యానం చేయడం ఆధ్యాత్మిక మార్గంలో తొలి మెట్టుగా చెప్తుంటారు. మూలాధార చక్రం ఇది శరీరంలోని ఏడు ప్రధాన శక్తి కేంద్రాలలో మొదటిది. ఇది వెన్నుపూస చివరి భాగంలో ఉంటుంది మరియు మనుగడ, భద్రత మరియు ప్రాథమిక అవసరాలకు సంబంధించినది. శైలపుత్రి దేవి భూమి తత్త్వాన్ని సూచిస్తుంది మరియు మూలాధార చక్రానికి అనుసంధానించబడి ఉంది. ఆమె మూలాధార చక్రం యొక్క శక్తిని మేల్కొల్పడానికి సహాయపడుతుంది, ఇది ఆధ్యాత్మిక ప్రయాణానికి పునాదిగా పనిచేస్తుంది. ఇదే యోగసాధనకు ప్రధమమైనది. శైలపుత్రీదేవి మూలాధారా శక్తికి అధిష్టాన దేవత. సత్ చిత్ ఆనంద అనేది హిందూ తత్వశాస్త్రంలో ఒక ముఖ్యమైన భావన. ఇది మూడు పదాల కలయిక: సత్ అంటే 'ఉనికి', చిత్ అంటే 'చేతన', మరియు ఆనంద అంటే 'ఆనందం'. కాబట్టి, సత్ చిత్ ఆనంద అంటే 'ఉనికి యొక్క ఆనందకరమైన స్పృహ'. ఇది వ్యక్తి యొక్క అంతిమ లక్ష్యం, ఇక్కడ వ్యక్తి తన నిజమైన స్వభావాన్ని గుర్తిస్తాడు మరియు ఆనందం మరియు శాంతి యొక్క శాశ్వతమైన స్థితిని అనుభవిస్తాడు. ఇది ఆధ్యాత్మికత ద్వారా సాధించబడుతుంది. ఎన్ని జన్మలకైన శివకుటుంబిణి కాబట్టీ తన భర్త అయిన శివుణ్ణి వెతికి, ధ్యానించి, సొంతం చేసుకున్న ఈ అమ్మవారిని ఉపాసించడం ద్వారా తనలో ఉన్న దైవాన్ని దర్శించవచ్చు అని చెప్తుంటారు. శివమహాపురాణం ప్రకారం ఈ భూమి అంతా శైలపుత్రీదేవిలో నిబిడీకృతమై ఉంది. ఈ సృష్టిలోని ప్రకృతి అంతా ఆమె శరీరంలోనే ఉంది. శైలపుత్రీదేవిది పృధ్వీ తత్త్వం, సందర్భశుద్ధి అయిన గుణం, గ్రాహణ, భేద శక్తులతో ప్రకాశిస్తుంది.

**:పురాణకథ:**

నవదుర్గల్లో మొదటి అవతారమైన శైలపుత్రీ దుర్గా పర్వతరాజు హిమవంతుని కుమార్తె. తపస్సు ఆచరించిన ఆమె శివుణ్ణి భర్తగా పొందింది. ఈ అమ్మవారిని పార్వతీ, హైమవతీ అని కూడా పిలుస్తారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల శక్తులను కలిగిన ఈ శైలపుత్రీ దుర్గా దేవి వృషభవాహనంపై తిరుగుతుంది. కుడిచేతిలో శివుని ఆయుధమైన త్రిశూలాన్ని ధరించి, ఎడమచేతిలో కమలం పట్టుకుంటుంది. పూర్వపు జన్మలో ఆమె దక్ష ప్రజాపతి కుమార్తె సతిదేవి. తండ్రికి ఇష్టం లేకపోయినా నిత్య శివకుటుంబిణి అయిన అమ్మవారు శివుణ్ణి వివాహం చేసుకుంటుంది. ఆ కోపం మనసులో ఉన్న దక్షుడు పెద్ద యజ్ఞం తలపెట్టి, శివుణ్ణీ, సతీదేవినీ ఆహ్వానించడు. పుట్టింటిపై ప్రేమతో పిలవకపోయినా అక్కడికి వెళ్ళిన సతీదేవిని అవమానిస్తాడు దక్షుడు. నిరీశ్వర యజ్ఞం ఎప్పటికైన నాశనమవ్వక తప్పదనే హెచ్చరికను లోకానికిస్తూ, అవమానభారంతో కాలిగోటితో అగ్నిని సృజించి, అందులో దూకి తనువు చాలిస్తుంది సతీదేవి. తనను దాక్షాయణి పేరుతో కీర్తించవద్దనీ, అలా పిలిచినపుడు వెంటనే దక్షయజ్ఞ వినాశినీ అని పిలవాలనీ శాసించి అంతర్ధానమవుతుంది. ఆ తరువాత తిరిగి శివుడిని వివాహం చేసుకునేందుకు, మేనకా, హిమవంతులకిచ్చిన మాట ప్రకారం వారికి కుమార్తెగా పార్వతిగా జన్మించింది అమ్మవారు. సతీదేవిగా ఆత్మాహుతి చేసుకున్న తర్వాత, పార్వతి దేవి హిమాలయ ప్రభువు కుమార్తెగా జన్మించింది . సంస్కృతంలో శైల అంటే పర్వతం అని అర్థం, అందుకే దేవతను పర్వత కుమార్తె అయిన శైలపుత్రి అని పిలుస్తారు. ఈమెనే హైమవతీ, శైలజ, అని రకరకాల పేర్లతో కీర్తిస్తారు భక్తులు. శివమహాపురాణం, దేవి భాగవతం వంటి ఇతరన పురాణాల్లోనూ సతీ, పార్వతీ దేవిల కథలు మనం చూడవచ్చు.

**ఋతుచక్రానికి అధిష్టాన దేవత శైలపుత్రీదేవి...** నందిపై కూర్చుని ములాధారా చక్రానికి తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది ఈ అమ్మవారు. లౌకికంగా తండ్రి(హిమవంతుడు) నుంచి భర్త(శివుడు)ను వెతుక్కుంటూ ప్రయాణించింది శైలపుత్రీదేవి.

**పరాశక్తి అవతారం** తొమ్మిది రూపాలలో ఆమెకు ఉన్న ప్రాముఖ్యత కారణంగా, శైలపుత్రి దేవిని నవరాత్రి మొదటి రోజున పూజిస్తారు. సతీదేవిగా ఆమె మునుపటి జన్మ మాదిరిగానే, శైలపుత్రి దేవి శివుడిని వివాహం చేసుకుంది.

**శైలపుత్రీ దుర్గాదేవి ఆలయాలు...**

ఉత్తరప్రదేశ్ లోని వారణాశిలో మర్హియాఘాట్ వద్ద శైలపుత్రీ దేవిఆలయం ఉంది. వారణాసిలోని శైలపుత్రి ఆలయం దాని ఆధ్యాత్మిక బలానికి మరియు సందర్శించే వారందరికీ అందించే సానుకూల శక్తికి ప్రసిద్ధి చెందింది. భక్తులు తమ భర్తల దీర్ఘాయువు కోసం ఆశీస్సులు కోరుకోవడానికే కాకుండా ఆధ్యాత్మిక జ్ఞానం మరియు అంతర్గత శాంతిని పొందడానికి కూడా ఇక్కడికి వస్తారు. అన్ని అడ్డంకులను తొలగించే ఆశీర్వాదం ఇచ్చే మా శైలపుత్రి దైవఉనికిని ఆమె అనుగ్రహాన్ని కోరుకునే వారు అనుభూతి చెందుతారు.

**శైలపుత్రి స్తుతి**

**యాదేవి సర్వభూ తేషు శైలపుత్రీ రూపేణ సంస్థితా నమస్తస్మై**
**నమస్తస్మై నమస్తస్మై నమో నమః**

**:శైలపుత్రీ దుర్గా ప్రార్థన శ్లోకం:**

**వందే వాంఛిత లాభాయచంద్రార్ధకృత శేఖరాం,**
**వృషారూఢం శూలధరాం శైలపుత్రీం యశస్వినీమ్**

**"వృషభాన్ని అధిరోహించి, కిరీటంలో చంద్రవంకను ధరించి, కీర్తి కలిగి, భక్తుల మనః వాంఛలను తీర్చే మాతా శైలపుత్రీ దుర్గా దేవికి నా నమస్కారం అర్పిస్తున్నాను". అని ఆ శ్లోకానికి అర్థం.**

## శైలపుత్రి అమ్మవారి నైవేద్యం



నవరాత్రులలో మొదటిరోజు శైలపుత్రి అమ్మవారి రూపానిది. ప్రతి సంవత్సరం ప్రతిపాద శుక్ల పక్షంలో దీన్ని జరుపుకుంటారు. అమ్మవారికి స్వచ్ఛమైన నెయ్యిని నైవేద్యంగా సమర్పిస్తారు. నేతిని అమ్మవారి పాదాలపై పోసి అభిషేకిస్తారు. ఇలా చేయటం వలన మీకున్న సకల రోగాలు, కష్టాలు తొలగిపోతాయి.నవదుర్గలలో ప్రతి రూపానికి ఒక ప్రత్యేక వ్యక్తిత్వం, లక్షణాలున్నాయి. నవదుర్గ లను ప్రసన్నం చేసుకోడానికి, భక్తులు ఒక్కొక్కరికి ఒక్కో ప్రత్యేక పదార్థం నైవేద్యంగా పెట్టాలి.వారు ప్రతిరూపంలో ఒక్కో ప్రత్యేక రంగు, ఆహారం, పువ్వులు ఇష్టపడతారు.

## మంగళకర దీవెన లొసగే మా ద్రాక్షారామ మాణిక్యాంబ



ప్రసిద్ధ చారిత్రాత్మక దేవాలయాలలో ద్రాక్షారామం దేవాలయం ఒకటి, దక్షారామం (ద్రాక్షారామంగా ప్రసిద్ధి చెందింది) దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ లో కోనసీమ జిల్లా రామచంద్రపురం గ్రామంలో ఉంది, ఇది "పద్యనిమిది శక్తి పీఠాలలో ఒకటి" ఈ ఆలయం వాటిలో "12వ శక్తి పీఠం", మరియ "దక్షిణ కాశీ" అంటారు. దేవుని పేరు భీమేశ్వరుడు మరియు శక్తి పీఠం అమ్మ వారు "మాణిక్యాంబ అమ్మవారు". స్వయంభు శివాలయం. ఇది పంచారామాలలో ఒకటి, త్రిలింగాలలో ఒక ప్రత్యేకమైనది. ఇక్కడ దక్షప్రజాపతి యజ్ఞ చేసిన ప్రదేశం కనుక "దక్షారామం" అని మిక్కిలి ద్రాక్ష తోటలుండటం వలన "ద్రాక్షారామం" అని పేరు వచ్చింది. "ద్రాక్షారం" అనే మరో పేరు కూడా కలదు. ఇక్కడ శంకరుడు స్వయంభువుడై వెలిశాడు. కనుక శక్తి ఈశ్వరుల సంగమస్థానమే ఈ ద్రాక్షారామం. ఈ ప్రాంతాన గోదావరీ నదికి "సప్త గోదావరమని" పేరు.

భీమ కవి ఈ భీమేశ్వర మాణిక్యాంబలను సేవించి, అక్షర శక్తిని సంపాదించాడు.

ఈ ఆలయాన్ని 14వ శతాబ్దంలో రెడ్డిరాజులు నిర్మించారు. ఊరి మధ్యన గల ఈ ఆలయం 3 ప్రాకారాలతో, 4 గాలిగోపురాలతో శివభక్తితో ధీటుగా నిలచింది. ఆంధ్రప్రదేశ్ త్రిలింగం అనడానికి మూలమైనా త్రిలింగాలలో ద్రాక్షారామలింగం ఒకటి. త్రిలింగ దేశం అనేది తెలింగ, తెలుగు, అనే పదానికి మూలం. త్రిలింగ దేశం అనేది మూడు గొప్ప శివలింగాలు, కాళేశ్వరం, శ్రీ శైల - మల్లికార్జున మరియు భీమేశ్వరుడు ఉన్న భూమి. ఈ మూడు శివాలయాలు బహుశా తెలుగు భూమిలోని దేవాలయాలలో అత్యంత పురాతనమైనవి. ఆలయం లోపల గోడలకు రత్న దీపాలుండేవని ప్రతీతి. గర్భాలయంలోని చీకటి కోణాన్ని అవి వెలుతురుతో నింపేవని చెబుతారు. ఇది దాక్షాయణి ఆత్మాహుతి చేసుకున్న చోటని పురాణాలు చెబుతున్నాయి. ఈ శివాలయం పంచారామాలలో ఒకటి కావడం విశేషం. జగద్గురు శంకరాచార్యుల వారు ప్రతిష్ఠించిన ఈ శక్తి స్వరూపిణి మాణిక్యాంబాలయం, స్వయంభూ భీమేశ్వరాలయం యొక్క విశిష్ఠత చేరి కొలవవలెనే గాని చెప్పనలవికాదు.

**స్థల పురాణం:**

సతీదేవి ఖండితాంగాలలో ఎడమ బుగ్గ పడినట్టు చెప్పే ప్రదేశం ద్రాక్షారామం. దక్షవాటికగా వ్యవహరించే ఈ గ్రామం పంచారామక్షేత్రం కూడా. సతీదేవి తండ్రి అయిన దక్షప్రజాపతి రాజ్యంలోని దక్షిణభాగమే ఈ ప్రాంతమనీ ఆ చక్రవర్తి కొన్నాళ్లు ఇక్కడ ఉన్నాడనీ స్థలపురాణం. సంస్కృతంలో దక్షరామం అంటే దక్ష ప్రజాపతి నివాసం అని అర్థం. ఆయన సతి తండ్రి మరియు శివుని మామ. స్థల పురాణం శ్రీ వేద వ్యాసుని స్కంద పురాణంలో చూడవచ్చు. ఈ పవిత్ర స్థలంతో సంబంధం ఉన్న అనేక ఇతిహాసాలు ఉన్నాయి. వీరభద్రుడు దక్షుని శిరచ్ఛేదం చేసినప్పుడు, అతని తల ఈ ప్రదేశంలో పడిపోయింది. దక్ష ప్రజాపతి ఒకసారి నీరీశ్వర యాగంకు సతి ఆహ్వానించ బడకపోయినా, తన భర్త శివుడి సలహాను పట్టించుకోకుండా యజ్ఞానికి హాజరైంది. తల్లిదండ్రుల అవమానాన్ని భరించలేక, ఆమె యజ్ఞ స్థలంలో తనను తాను ఆత్మాహుతి చేసుకుంది. దక్షుడికి ఆదర్శప్రాయమైన శిక్ష విధించడమే లక్ష్యంగా ఉన్న ఉగ్ర యోధుడు వీరభద్రుడిని శివుడు పుట్టించాడు. దక్షుడిని ఓడించి, మేక తలతో జీవించడానికి పునరుద్ధరించిన తర్వాత, శివుడు సతి యొక్క సూక్ష్మ శరీరాన్ని ఎత్తుకుని ప్రళయ తాండవాన్ని ప్రారంభించాడు. దానిని ఆపడానికి, శ్రీ మహా విష్ణువు తన సుదర్శన చక్రంతో ఆమె శరీరాన్ని 51 భాగాలుగా ఖండిస్తే 51 శక్తి పీఠాలుగా మారాయి. అందులో 18 ప్రధాన ప్రదేశాలు మరియు వాటిని "అష్టాదశ శక్తి పీఠాలు" అని పిలుస్తారు. సతి ఎడమబుగ్గ దక్షారామం వద్ద పడి 12వశక్తి పీఠం గా మారింది.

**డా|| ఈడ్పుగంటి పద్మజారాణి**

## పంచారామం



తారకాసురుడు అత్యంత తీవ్రమైన తపస్సు చేసి, శివుడి నుండి ఆత్మలింగాన్ని వరంలా పొందాడు. తారకాసురుడు దేవతలపై దారుణాలకు పాల్పడ్డాడు. దేవతలు పార్వతి దేవితో తారకాసురుడిని అంతం చేయమని వేడుకున్నారు. పార్వతి దేవి తన కుమారుడు షణ్ముఖుడు ద్వారా తారకాసురుడిని చంపింది. తారకాసురుడి గొంతులోని ఆత్మలింగాన్ని నాశనం చేసి, ఆ రాక్షసుడిని చంపమని శివుడు షణ్ముఖుడికి ఆదేశించాడు. ఆత్మలింగం ఐదు ముక్కలుగా విరిగి ఐదు ప్రదేశాలలో పడిపోయింది. సప్తర్షులు దక్షరామంలో పడిపోయిన ఐదవ భాగాన్ని భీమనాథేశ్వరుడిగా ప్రతిష్టించారు. వారి ప్రార్థన మేరకు, గోదావరి నది ఈ ప్రదేశానికి ప్రవహించింది. అనేక అడ్డంకులు ఆ పనిని ఆలస్యం చేశాయి. వారు ఆలయానికి చేరుకున్నప్పుడు, ఋషులు నిర్ణయించిన అసలు ముహూర్తంలోనే భీమనాథేశ్వరుడు స్వయంభువుగా అవతరించాడని చూసి వారు ఆశ్చర్యపోయారు. సప్తర్షులు గోదావరి నదిని ఇక్కడికి తీసుకువచ్చారు కాబట్టి, దీనిని సప్త గోదావరి అని పిలుస్తారు. ఈ కథ భాగవతం, గౌతమీ మహత్యం, సప్త సాగర్ మహత్యం, శ్రీ వేద వ్యాసుని భీమ ఖండం మొదలైన వాటిలో చెప్పబడింది. శ్రీ మహా విష్ణువు శివలింగ స్థాపనలో పాల్గొన్నారని సంరక్షకునిగా నిలుస్తున్నారని చెబుతారు. శ్రీ వేదవ్యాసుడు వారణాసిలోకి ప్రవేశించకుండా నిషేధించబడినప్పుడు, ఆయన ఓదార్పు కోసం "దక్షిణ కాశీ" అని పిలువబడే దక్షారామానికి వచ్చాడు. శ్రీ ఆది శంకరాచార్యులు శ్రీ మాణిక్యేశ్వరిని "మేరు ప్రస్థారా శ్రీ చక్ర బిందు" పై స్థాపించారు. అందుకే, శ్రీ చక్రం మరియు అమ్మవారికి ఏకకాలంలో పూజలు నిర్వహిస్తారు. ఇది ఇక్కడ మాత్రమే జరుగుతుంది, కానీ మరే ఇతర అష్టాదశ శక్తి పీఠాలలో జరగదు.

## ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ



శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా మహొత్సవ ములలో అమ్మవారి దివ్య అలంకారములు కనకదుర్గమ్మకి 11 రోజులు 11 అలంకారములు చేస్తారు. అందులో భాగంగా సెప్టెంబర్ 22 సోమవారం ఆశ్వీజ శుద్ధ పాడ్యమి "శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి"గా మొదటిరోజు అలంకారము చేస్తారు.

**అమ్మవారి నైవేద్యము: తీపి బూంది సెనగలు లేదా పెసరపప్పు పాయసము**

**అమ్మవారి అలంకరించే చీర: ఆరెంజ్ లేదా లేత గులాబీరంగు చీర**

# విండీస్ టెస్ట్ సిరీస్ జట్టు ఎంపిక సెప్టెంబర్ 23-24



ఆసియా కప్ 2025 రసవత్తరంగా సాగుతున్న వేళ బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా కీలక ప్రకటన చేశారు. వచ్చే నెల స్వదేశంలో వెస్టిండీస్తో జరుగబోయే రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ కోసం టీమిండియా ఎంపిక తేదీని ప్రకటించారు. ఈ సిరీస్ కోసం భారత జట్టును సెప్టెంబర్ 23 లేదా 24 తేదీల్లో ప్రకటిస్తామని వెల్లడించారు. జట్టు ఎంపిక ఆన్లైన్ మీటింగ్ ద్వారా జరుగుతుందని తెలిపారు. విండీస్తో సిరీస్ అక్టోబర్ 2 నుంచి ప్రారంభమవుతుంది. మొదటి టెస్ట్ అక్టోబర్ 2-6 మధ్యలో అహ్మదాబాద్లో.. రెండో టెస్ట్ అక్టోబర్ 10-14 మధ్యలో ఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ సిరీస్ కోసం విండీస్ జట్టును ఇదివరకే ప్రకటించారు.

**ఎవరెవరు ఎంపికవుతారు..?**

విండీస్తో సిరీస్కు ఎవరెవరు ఎంపికవుతారనే అంశంపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ సిరీస్లో సత్తా చాటే భారత-ఏ ఆటగాళ్లను ఈ సిరీస్ కోసం పెద్ద పీట వేసే అవకాశం ఉంది. సిరీస్ అక్టోబర్ 2 నుంచి ప్రారంభమవుతుంది. మొదటి టెస్ట్ అక్టోబర్ 2-6 మధ్యలో అహ్మదాబాద్లో.. ఇప్పటికే ముగిసిన తొలి టెస్ట్ మ్యాచ్లో ధ్రువ్ జురెల్, దేవ్దత్ పడిక్కల్,ండో టెస్ట్ అక్టోబర్ 10-14 మధ్యలో ఢిల్లీలో జరగాల్సి ఎన్ జగదీసన్ సత్తా చాటారు. వీరితో పాటు ఇటీవల ముగిసిన దులీప్ ట్రోఫీ, అంతకుముందు జరిగిన బుచ్చిబాబు టోర్నీల్లో సత్తా చాటిన ఆటగాళ్ల పేర్లను కూడా పరిశీలించే అవకాశం ఉంది. సీనియర్ బౌలర్ బుమ్రాను ఈ సిరీస్ కోసం పరిగణలోకి తీసుకోకపోవచ్చు. వర్క్ లోడ్ కారణంగా అతనికి విశ్రాంతి ఇస్తారని తెలుస్తుంది. ఇంగ్లండ్ పర్యటనలో విఫలమైన కరుణ్ నాయర్ను కూడా పక్కన పెడతారని సమాచారం. ఆసీస్-ఏతో సిరీస్కు భారత-ఏ జట్టుకు కెప్టెన్గా ఎంపికైన శ్రేయస్ అయ్యర్ పేరు కూడా పరిశీలనకు రావచ్చు. శ్రేయస్ ఇటీవల ఆడిన రెండు మ్యాచ్లో విఫలమయ్యాడు. కెప్టెన్గా శుభ్మన్ గిల్ కొనసాగుతాడు. సూర్యకుమార్ సేన దూకుడు ఇదిలా ఉంటే, ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్లో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు అన్ని విభాగాల్లో సత్తా చాటుతూ అజేయ జట్టుగా దూసుకుపోతుంది. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్లో జయకేతనం ఎగరవేసిన టీమిండియా.. ఇవాళ (సెప్టెంబర్ 21) గ్రూప్-4 దశలో పాకిస్తాన్తో తలపడనుంది.

# పారా బ్యాడ్మింటన్‌లో హుబైదా-ప్రేమ్ కాంస్యం



బీజింగ్: పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ టోర్నీలో భారత ప్లేయర్లు అబు హుబైదా-ప్రేమ్ కుమార్ కాంస్య పతకం సాధించారు. డబ్ల్యూహెచ్1-డబ్ల్యూహెచ్2 కేటగిరీలో టాప్ సీడ్గా బరిలోకి దిగిన భారత జోడీ... సెమీఫైనల్లో చైనా ద్వయం చేతిలో ఓడింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీస్లో అబు హుబైదా-ప్రేమ్కుమార్ ఆలె జంట 4-21, 10-21తో మాయి జియాన్పెంగ్%-%క్యూ జిమో జోడీ చేతిలో పరాజయం పాలైంది. గ్రూప్ 'ఎ'లో ఆడిన మూడు మ్యాచ్లో రెండు విజయాలు, ఒక పరాజయంతో భారత షట్లర్లు సెమీఫైనల్కు అర్హత సాధించారు. 'ప్రతి మ్యాచ్లో కొత్త సవాలే. వాటిని దాటితేనే ఫలితాలు మనకు అనుకూలంగా వస్తాయి. అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించడం ఎంత కష్టమో మాకు తెలుసు. ఈ కాంస్యం భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించగలమనే నమ్మకాన్ని పెంచింది' అని అబు హుబైదా పేర్కొన్నాడు. టీవల థాయ్లాండ్ వేదికగా జరిగిన ఆఇసయా పారా బ్యాడ్మింటన్ చాంపియన్షిప్లోనూ ఈ జంట పతకం నెగ్గింది. చిన్నప్పుడు పోలియో మహమ్మారి బారినపడి కాళ్లు కోల్పోయిన 31 ఏళ్ల హుబైదా... వైకల్యాన్ని అధిగమిస్తూ నాలుగుసార్లు జాతీయ చాంపియన్గా నిలిచాడు. అంతర్జాతీయ స్థాయిలో సైతం అతడు నిలకడగా పతకాలు సాధించాడు. ఉగాండా పారా బ్యాడ్మింటన్ చాంపియన్షిప్, ఈజిప్ట్ పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్లోనూ అతడు కాంస్య పతకాలు సాధించాడు. ఇక భారత సైన్యంలో సేవలందిస్తూ 2009లో స్పైనల్కార్డ్ గాయానికి గురైన ప్రేమ్ కుమార్ ఆలె 2014 నుంచి అంతర్జాతీయ స్థాయిలో బ్యాడ్మింటన్ ఆడుతున్నాడు.

# స్మృతి వేగ శతకం, భారత్ ఓటమి

స్మృతి మంధాన (125బీ 63 బంతుల్లో 17ఐ4, 5ఐ6) అద్భుత శతకం సాధించినా.. చివరిదైన మూడో వన్డేలో భారత్ 43 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. బెత్ మూనీ (138బీ 75 బంతుల్లో 23ఐ4, 1ఐ6) మెరుపు శతకంతో మొదట ఆస్ట్రేలియా భారీ స్కోరు సాధించింది. 47.5 ఓవర్లలో 412 పరుగులకు ఆలౌటైంది. జార్జియా వోల్ (81బీ 68 బంతుల్లో 14ఐ4), పెర్రీ (68) రాణించారు. ప్రపంచ రికార్డు లక్ష్య ఛేదనలో భారత్ 47 ఓవర్లలో 369 పరుగులకు ఆలౌటైంది. స్మృతితో పాటు దీప్తి శర్మ (72బీ 58 బంతుల్లో 5ఐ4, 2ఐ6), హర్మన్ప్రీత్ కౌర్ (52బీ 35 బంతుల్లో 8ఐ4) రాణించారు. ఈ విజయంతో సిరీస్ను ఆస్ట్రేలియా 2-1తో గెలుచుకుంది. మంధాన ధనాధన్: అంత పెద్ద లక్ష్యాన్ని ఛేదించడం దాదాపు అసాధ్యమే. ఏ జట్టుకైనా నిరుత్సాహం వస్తుంది. కానీ ఆకాశమే హద్దుగా చెలరేగిన ఓపెనర్ స్మృతి మంధాన విధ్వంసక బ్యాటింగ్తో భారత్ను రేసులో నిలిపింది. ప్రతీక రావల్ (10) త్వరగానే నిష్క్రమించినప్పటికీ స్మృతి.. ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. కళ్లు చెదిరే షాట్లతో అలరించిన ఆమె.. ఫోర్లు, సిక్సులతో స్కోరు బోర్డును ఉరకలు పెట్టించింది. కిమ్ గార్త్ వేసిన ఓ ఓవర్లో రెండు ఫోర్లు, సిక్స్ బాదింది. స్మృతి 23 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసింది. 9వ ఓవర్లో హర్లీన్ డియోల్ (11) ఔటైనా.. హర్మన్ప్రీత్ రూపంలో చక్కని భాగస్వామి దొరకడంతో స్మృతి స్వేచ్ఛగా చెలరేగిపోయింది. ఎడాపెడా ఫోర్లు, వీలైనప్పుడు సిక్సులతో కంగారూల బౌలింగ్ను తుత్తునియలు చేసింది. ఈ క్రమంలో భారత్ తరఫున అత్యంత వేగవంతమైన శతకాన్ని (50 బంతుల్లో) నమోదు చేసింది. అలానా కింగ్ బౌలింగ్లో సిక్సో స్మృతి మూడంకెల స్కోరును అందుకుంది. 20వ ఓవర్లోనే భారత్ స్కోరు 200 దాటడం, స్మృతి, హర్మన్ప్రీత్ జోరు మీదుండడంతో విజయంపై ఆశలు రేగాయి. కానీ 10 పరుగుల తేడాలో వీళ్లిద్దరు నిష్క్రమించడం, రిచా ఘోష్ (6), రాధా యాదవ్ (18) త్వరగా ఔట్ కావడంతో ఆ ఆశలకు గట్టి ఎదురుదెబ్బ తగలినట్లయింది. భారత్ను 261/6కు పరిమితం చేసిన ఆసీస్.. పట్టుబిగించింది. కాసేపటి తర్వాత అరుంధతి రెడ్డి (10) కూడా వెనుదిరిగింది. భారత్కు దారి మూసుకుపోయినట్లే అనిపించింది. కానీ అద్భుతంగా బ్యాటింగ్ చేసిన దీప్తి శర్మ.. మళ్లీ ఆశలు కలిగించింది. స్నేహ్ రాణా (35) సహకారంతో ఇన్నింగ్స్ను నడిపించిన ఆమె.. సాధించాల్సిన రన్రేట్ను అదుపులో ఉంచింది. ఆసీస్ బౌలర్లపై ఒత్తిడి పెంచింది. 42 ఓవర్లకు స్కోరు 352/7. మ్యాచ్ చాలా ఆసక్తికరంగా మారింది. కానీ తాలియా బౌలింగ్లో దీప్తి ఔట్ కావడంతో భారత్ ఆశలకు తెరపడింది. మిగతా 2 వికెట్లు తీయడానికి ఆసీస్కు కష్టం కాలేదు. కంగారూల విధ్వంసం: అంతకుముందు ఆస్ట్రేలియా పెను విధ్వంసం సృష్టించింది. బెత్ మూనీ ఆటే ఇన్నింగ్స్లో హైలైట్. ఆస్ట్రేలియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. నిర్జీవ పిచ్పై ఓపెనర్ జార్జియా వోల్ చెలరేగిపోయింది. అలీసా (30)తో తొలి వికెట్కు 43 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన ఆమె.. పెర్రీతో రెండో వికెట్కు 107 పరుగులు జోడించి ఆసీస్ భారీ స్కోరుకు బాటలు వేసింది. 22వ ఓవర్లో ఆమె నిష్క్రమించేటప్పటికి స్కోరు 150. కానీ భారత బౌలర్లకు ఏమాత్రం ఉపశమనం లభించలేదు. రెచ్చిపోయి ఆడిన మూనీ ఎడాపెడా బౌండరీలతో పరుగుల వరద పారించింది. స్పిన్నర్లు, పేసర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డ ఆమె.. పెర్రీతో మూడో వికెట్కు 106, గార్డ్నర్ (39)తో నాలుగో వికెట్కు 82, తాలియా (14)తో అయిదో వికెట్కు 40 పరుగులు జోడించింది. 31 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసిన మూనీ.. 57 బంతుల్లోనే శతకాన్ని అందుకుంది. మూనీ చివరికి 45వ ఓవర్లో ఆరో వికెట్గా వెనుదిరిగింది. ఆఖర్లో భారత బౌలర్లు కాస్త మెరుగ్గా బౌలింగ్ చేశారు. మరో 13 బంతులు ఉండగానే కంగారూల జట్టు ఆలౌటైంది. ఆసీస్ 34 పరుగుల వ్యవధిలో ఆఖరి ఆరు వికెట్లు కోల్పోయింది.




సంక్షిప్త స్కోర్లు... ఆస్ట్రేలియా: 47.5 ఓవర్లలో 412 (మూనీ 138, జార్జియా వోల్ 81, ఎలిస్ పెర్రీ 68, గార్డ్నర్ 39, అలీసా హీలీ 30బీ అరుంధతి రెడ్డి 3/86, దీప్తి శర్మ 2/75, రేణుక 2/79) భారత్: 47 ఓవర్లలో 369 (స్మృతి మంధాన 125, దీప్తి శర్మ 72, హర్మన్ప్రీత్ 52, స్నేహ్ రాణా 35బీ కిమ్ గార్త్ 3/69, మెగాన్ షట్ 2/53) వన్డేల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ (పురుషులు, మహిళలు కలిపి) కొట్టిన భారత బ్యాటర్గా స్మృతి ఘనత సాధించింది. కోహ్లి రికార్డు (ఆసీస్పై 52 బంతుల్లో)ను ఆమె బద్దలు కొట్టింది.

# హర్యానా స్టీలర్స్ నాలుగో వరుస విజయం



జైపూర్: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్లో హర్యానా స్టీలర్స్ ఆరో విజయం తమ ఖాతాలో వేసుకుంది. శనివారం జరిగిన పోరులో హర్యానా స్టీలర్స్ 38-36 పాయింట్ల తేడాతో తమిళ్ తలైవాస్పై విజయం సాధించింది. స్టీలర్స్కు ఇది వరుసగా నాలుగో గెలుపు కావడం విశేషం. హర్యానా స్టీలర్స్ తరపున శివమ్ 9 పాయింట్లు, వినయ్ 7 పాయింట్లతో సత్తాచాటగా... తమిళ్ తలైవాస్ తరపున అర్జున్ దేశ్వాల్ 13 పాయింట్లతో పోరాడాడు. ఓవరాల్గా ఈ మ్యాచ్లో హర్యానా 20 రెయిడ్ పాయింట్లు సాధించగా... తలైవాస్ 22 పాయింట్లు సాధించింది. ట్యాక్లింగ్లో ఇరు జట్లు తొమ్మిదేసి పాయింట్లు సాధించాయి. అయితే ఎక్స్ట్రా పాయింట్లలో ముందున్న హర్యానా గెలుపొందింది. తాజా సీజన్లో 8 మ్యాచ్లాడిన స్టీలర్స్ 6 విజయాలు, 2 పరాజయాలతో 12 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక మూడో స్థానానికి చేరింది. మరో మ్యాచ్లో పట్నా పైరెట్స్ 33%-%30 పాయింట్ల తేడాతో దబంగ్ ఢిల్లీపై విజయం సాధించింది. సీజన్ ఆరంభం నుంచి ఓటమి ఎరగకుండా దూసుకెళ్తున్న దబంగ్ ఢిల్లీకి ఆరు విజయాల తర్వాత ఇదే తొలి పరాజయం. పట్నా తరపున సబ్స్టిట్యూట్ ప్లేయర్ అంకిత్ రాణా 12 పాయింట్లతో విజృంభించాడు. అంకిత్ జగ్లాన్ 6, అయాన్ 5 పాయింట్లతో అతడికి అండగా నిలిచారు. దబంగ్ ఢిల్లీ తరపున నీరజ్ నర్వాల్ 8, అషు మాలిక్ 6 పాయింట్లు సాధించారు. తాజా సీస్లో పట్నా పైరెట్స్ 7 మ్యాచ్లాడి 2 విజయాలు, 5 పరాజయాలతో 4 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక తొమ్మిదో స్థానంలో నిలిచింది. మరోవైపు ఢిల్లీ 7 మ్యాచ్లాడి 6 విజయాలు, ఒక పరాజయంతో 12 పాయింట్లతో పట్టిక రెండో స్థానంలో కొనసాగుతోంది. లీగ్లో ఆదివారం విశ్రాంతి దినం కాగా... సోమవారం గుజరాత్ జెయింట్స్తో బెంగళూరు బుల్స్, తమిళ్ తలైవాస్తో యూపీ యోధాస్ తలపడతాయి.

# లిట్టన్ దాస్ రికార్డు, ముస్తాఫిజుర్ సమం



ఆసియా కప్ 2025లో భాగంగా నిన్న (సెప్టెంబర్ 20) జరిగిన తొలి సూపర్-4 మ్యాచ్లో శ్రీలంక, బంగ్లాదేశ్ తలపడ్డాయి. ఈ మ్యాచ్లో బంగ్లాదేశ్ సంచలన విజయం సాధించింది. తొలుత శ్రీలంక బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేయగా.. బంగ్లాదేశ్ మరో బంతి మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఇదిలా ఉంటే, ఈ మ్యాచ్లో 16 బంతుల్లో 3 ఫోర్ల సాయంతో 23 పరుగులు చేసిన బంగ్లాదేశ్ కెప్టెన్ లిట్టన్ దాస్ చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్ తరపున టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా అవతరించాడు. వెటరన్ ఆల్రౌండర్ షకీబ్ అల్ హసన్ను వెనక్కు నెట్టి ఈ ఘనత సాధించాడు. షకీబ్ 129 మ్యాచ్లో 13 హాఫ్ సెంచరీల సాయంతో 2551 పరుగులు చేయగా.. దాస్ 114 మ్యాచ్లో 15 హాఫ్ సెంచరీల సాయంతో 2556 పరుగులు చేశాడు. ఓవరాల్గా అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగుల రికార్డు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ (4231) పేరిట ఉంది.

**ముస్తాఫిజుర్ మరో వికెట్ దూరంలో :** శ్రీలంకతో మ్యాచ్కు ముందు వరకు బంగ్లాదేశ్ తరపున టీ20ల్లో అత్యధిక పరుగులు, వికెట్ల రికార్డులు షకీబ్ అల్ హసన్ పేరిట సోలోగా ఉండేవి. బంగ్లాదేశ్ తరపున టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా అవతరించాడు. వెటరన్ ఆల్రౌండర్ షకీబ్ అల్ హసన్ను వెనక్కు నెట్టి ఈ ఘనత సాధించాడు.

షకీబ్ 129 మ్యాచ్లో 13 ఈ మ్యాచ్లో షకీబ్ పేరిట ఉండిన అత్యధిక పరుగుల రికార్డును లిట్టన్ దాస్ బద్దలు కొట్టగా.. ఇదే మ్యాచ్లో షకీబ్ పేరిటే ఉన్న అత్యధిక వికెట్ల రికార్డును ముస్తాఫిజుర్ రెహ్మాన్ సమం చేశాడు. లంకతో మ్యాచ్లో 3 వికెట్లు తీసిన తర్వాత ముస్తాఫిజుర్, షకీబ్ తలో 149 వికెట్లతో సమంగా ఉన్నారు. ముస్తాఫిజుర్ మరో వికెట్ తీస్తే బంగ్లాదేశ్ తరపున టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా అవతరిస్తాడు.

# ఆస్ట్రేలియా పర్యటనకు జ్యోతి సింగ్ సారథ్యం




న్యూఢిల్లీ: భారత జూనియర్ మహిళల హాకీ జట్టుకు జ్యోతి సింగ్ సారథిగా ఎంపికైంది. ఈ నెలాఖరులో ఐదు మ్యాచ్ల సిరీస్ ఆడేందుకు భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. కాన్బెర్రా జాతీయ హాకీ సెంటర్ వేదికగా జరిగే ఈ సిరీస్ కోసం హాకీ ఇండియా శనివారం 23 మందితో కూడిన జట్టును ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్లో చిలీ వేదికగా ఎఫ్ఐహెచ్ జూనియర్ మహిళల ప్రపంచకప్ జరగనుండగా... జట్టులో ప్రతి ఒక్కరూ శిక్షణ శిబిరంలో కఠోర సాధన చేశారు. అన్నీ విభాగాల్లో జట్టు సమతూకంగా ఉంది. పరిస్థితులను అర్థం చేసుకొని బాధ్యతలు నిర్వర్తించే ప్లేయర్లు చాలా మంది ఉన్నారు. ఆస్ట్రేలియా పర్యటన ద్వారా తగిన అనుభవం వస్తుంది. దానికి ముందు ఈ సిరీస్ సన్నాహకంగా ఉపయోగించుకోవాలని భారత జట్టు భావిస్తోంది. ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్ సందర్భంగా భారత సీనియర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన డిఫెండర్ జ్యోతి సింగ్ జట్టుకు కెప్టెన్గా వ్యవహరించనుంది. నిధి, హర్ష రాణి గోల్ కీపింగ్ బాధ్యతలు మోయనుండగా... జ్యోతి, మనీషా, మమిత ఓరమ్, సాక్షి శుక్ల, పూజ సాహు, నందినితో డిఫెన్స్ బలంగా ఉంది. మిడ్ఫీల్డ్లో ప్రియాంక యాదవ్, సాక్షి రాణా, శైలిమా చాను, రజని, ఇషిక, సునేలితా టొప్పో, అనిషా సాహు కీలకం కానున్నారు. లాల్రిన్పుయి, నిషా మింజ్, పూర్ణిమ యాదవ్, సోనమ్, కనిక సివాచ్, సుఖ్వీర్ కౌర్ ఫార్వర్డ్లుగా వ్యవహరించనున్నారు. 'ఇది మంచి బృందం. జట్టులో ప్రతి ఒక్కరూ శిక్షణ శిబిరంలో కఠోర సాధన చేశారు. అన్నీ విభాగాల్లో జట్టు సమతూకంగా ఉంది. పరిస్థితులను అర్థం చేసుకొని బాధ్యతలు నిర్వర్తించే ప్లేయర్లు చాలా మంది ఉన్నారు. ఆస్ట్రేలియా పర్యటన ద్వారా తగిన అనుభవం వస్తుంది. అది ఎఫ్ఐహెచ్ జూనియర్ మహిళల ప్రపంచకప్లో ఉపయోగపడుతుంది. వరల్డ్కప్నకు ముందు ప్రపంచ అత్యుత్తమ జట్టుతో తలపడే అవకాశం దక్కింది. ఈ సిరీస్ మన ప్లేయర్లకు చాలా ఉపయోగ పడుతుంది. ఈ మ్యాచ్ల ద్వారా మెరుగవ్వాల్సిన అంశాలను గుర్తిస్తాం. వాటి ఆధారంగా జూనియర్ ప్రపంచకప్ వరకు జట్టును మరింత బలంగా తీర్చిదిద్దుతాం' అని భారత కోచ్ తుషార్ ఖండేకర్ అన్నాడు.

# కప్‌లో భారత్ కాంస్యం, జమీల్ సంతోషం

భారత జాతీయ జట్టు ప్రధాన కోచ్ ఖలీద్ జమీల్ తమ తొలి %జూఖీూ% నేషన్స్ కప్లో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని గెలుచుకున్నందుకు ఆనందంగా ఉన్నాడు. జమీల్ నాయకత్వంలో తొలిసారిగా నేషన్స్ కప్లో బ్లూ టైగర్స్ అద్భుతమైన ప్రచారాన్ని అనుభవించింది. వారు తమ ప్రారంభ మ్యాచ్లో 2-1 స్కోరుతో ఆతిథ్య తజికిస్తాన్ను ఆశ్చర్యపరిచారు, ఇరాన్పై 0-3 తేడాతో ఓడిపోయారు మరియు ఆఫ్ఘనిస్తాన్పై పాయింట్లను పంచుకున్నారు మరియు మూడవ స్థానానికి ప్లేఆఫ్కు చేరుకున్నారు. భారత జాతీయ జట్టు ప్రధాన కోచ్ ఖలీద్ జమీల్ తమ తొలి నేషన్స్ కప్లో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని గెలుచుకున్నందుకు సంతోషించారు. జమీల్ నాయకత్వంలో బ్లూ టైగర్స్ నేషన్స్ కప్లో అద్భుతమైన ప్రచారాన్ని అనుభవించారు. వారు తమ ప్రారంభ మ్యాచ్లో 2-1 స్కోరుతో ఆతిథ్య తజికిస్తాన్ను ఆశ్చర్యపరిచారు, ఇరాన్పై 0-3 తేడాతో ఓడిపోయారు మరియు ఆఫ్ఘనిస్తాన్పై పాయింట్లను పంచుకుని మూడవ స్థానంలో ప్లేఆఫ్కు చేరుకున్నారు. పోటీలో మూడవ అత్యల్ప ర్యాంక్లో ఉన్న జట్టు అయినప్పటికీ జమీల్ పురుషులు ప్లేఆఫ్ మ్యాచ్లో పెనాల్టీలతో ఒమన్ను ఓడించి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. తన తొలి అసైన్మెంట్లో సానుకూల ఫలితాన్ని నమోదు చేయడానికి తన ఆటగాళ్ల సమిష్టి కృషిని భారత ప్రధాన కోచ్ ప్రశంసించాడు. అయితే, అక్టోబర్లో రెండుసార్లు సింగపూర్తో తలపడనున్న రాబోయే ఆసియా కప్ 2027 ఫైనల్ రౌండ్ క్వాలిఫయర్స్ మ్యాచ్లపై జమిల్ దృష్టి పెట్టాడు.' నేషన్స్ కప్ మా అబ్బాయిలు స్వభావాన్ని ప్రదర్శించే గొప్ప వేదిక, మరియు ఇప్పుడు మా పూర్తి దృష్టి సింగపూర్తో జరిగే ఆసియా కప్ క్వాలిఫయర్పై ఉంది" అని జమిల్ విలేకరుల సమావేశంలో అన్నారు, అధికారిక వెబ్సైట్ నుండి ఉటంకించబడింది. బ్లూ టైగర్స్ అక్టోబర్ 9న అవే మ్యాచ్ కోసం మొదట సింగపూర్కు వెళతారు. జమిల్ స్వదేశం నుండి బయట కఠినమైన సవాలును ఊహించాడు కానీ కీలకమైన టైకు ముందు శిక్షణలో తమ సాక్నను పూర్తి చేయాలని తన ఆటగాళ్లను కోరాడు."అవును, ఇది కష్టతరమైన అవే ఆట అవుతుంది. సానుకూల ఫలితం పొందడానికి మేము బాగా సిద్ధం కావాలి మరియు మా వంతు కృషి చేయాలి" అని జమిల్ పంచుకున్నాడు. ఇటీవలి కాలంలో జాతీయ జట్టు జట్టుకు దూరంగా ఉన్నప్పటికీ, జమిల్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే గురుప్రీత్ సింగ్ సంధు తిరిగి భారత విధుల్లోకి వచ్చాడు. తన క్లబ్ మరియు దేశం రెండింటికీ అనుభవజ్ఞుడైన గోల్ కీపర్ అనుభవం మరియు అతని నిర్వచించే ప్రదర్శనను ప్రధాన కోచ్ ప్రశంసించాడు. బెంగళూరు %ఖీజ% షాట్-స్టాపర్ ఒమన్ మ్యాచ్లో కీలక పాత్ర పోషించాడు, బ్లూ టైగర్స్ పెనాల్టీలపై గెలిచి కాంస్య పతకాన్ని సాధించడంలో సహాయపడ్డాడు. సందర్భాన్ని పరిశీలిస్తే, జమీల్ ఇలా అన్నాడు,"నేను గురుప్రీత్ (సింగ్ సంధు)ని నమ్ముతాను. అతను మంచి ఆటగాడు, మరియు అతను అనుభవజ్ఞుడు. మాకు అతను అవసరం. నేను చాలా కాలంగా అతని ప్రదర్శనను చూస్తున్నాను. కాబట్టి అతని కోచ్గా ఉండటం నాకు ఆనందంగా ఉంది" అని అతను పేర్కొన్నాడు. సింగపూర్ మ్యాచ్కు ముందు భారతదేశం యొక్క -23 ఆసియా కప్ క్వాలిఫయర్స్ నుండి తొమ్మిది మంది ఆటగాళ్లను జమీల్ పిలిచాడు. ఇటీవలి అవుట్యింగ్లలో దృష్టిని ఆకర్షించిన ముహమ్మద్ సుహైల్, మహ్మద్ ఐమెన్ మరియు విబిన్ మోహనన్ వంటి ఆటగాళ్ళు సంభావ్య జట్టులోకి వచ్చారు మరియు ఈ ఆటగాళ్ళు బాగా రాణిస్తారని ప్రధాన కోచ్ ఆశాజనకంగా ఉన్నాడు."బాగా రాణిస్తున్న వారికి అవకాశం ఇవ్వడం గురించి ఇది. %ఖ%23 ఆటగాళ్ళు మంచివారు మరియు మేము ఖచ్చితంగా వారిని ఎంచుకుంటాము" అని అతను అభిప్రాయపడ్డాడు. ఇరాన్తో జరిగిన మ్యాచ్లో దవడ గాయంతో బాధపడుతున్న సెంటర్-బ్యాక్ సందేశ్ జింగాన్ గురించి జమీల్కు తాజా సమాచారం ఉంది మరియు సునీల్ ఛెత్రి జాతీయ జట్టు సెటప్లోకి తిరిగి వచ్చే అవకాశం గురించి తన ఆలోచనలను కూడా పంచుకున్నాడు."సందేశ్ (జింగాన్) తదుపరి ఆటకు అందుబాటులో ఉంటాడు. సునీల్ (ఛెత్రి) గురించి మాట్లాడుతూ, అతను గత సంవత్సరం బాగా రాణించాడు. కాబట్టి అతనికి మరో అవకాశం ఇవ్వడానికి ఇదే సరైన సమయం అని నేను భావిస్తున్నాను" అని జమీల్ ఉటంకించాడు.



# శివ రికార్డులు



టాలీవుడ్ లో రీరిలీజుల ట్రెండ్ బాగా పెరిగిపోయింది. ఆడియన్స్ కూడా ఈ రీరిలీజుల ట్రెండ్‌ను ఎంజాయ్ చేస్తుండటంతో ఆ క్రేజ్‌ను వాడుకుని నిర్మాతలు కూడా నాలుగు రాళ్లు వెనుకేసుకుంటు న్నారు. టాలీవుడ్ లో ఇప్పటికే ఎన్నో సినిమాలు రీరిలీజై మంచి కలెక్షన్లు సాధించగా, కొన్ని సినిమాలు రీరిలీజుల్లో కూడా రికార్డులు సాధించాయి. ఇండస్ట్రీకి సరికొత్త బాటలు వేసిన శివ ఈ నేపథ్యంలోనే ఇప్పుడు మరో సినిమా రీరిలీజ్ కు రెడీ అయింది. ఆ సినిమా మరేదో కాదు, అక్కినేని నాగార్జున కెరీర్లో కల్ట్ మూవీగా నిలిచిన శివ. సెన్సేషనల్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన ఈ సినిమా టాలీవుడ్ లో ఓ హిస్టరీ క్రియేట్ చేసింది. ఎవర్ గ్రీన్ మైల్ స్టోన్ మూవీగా నిలిచిన శివ మూవీ అప్పటివరకు ఓ మూస ధోరణిలో వెళ్తున్న ఇండస్ట్రీకి సరికొత్త బాటలు వేసింది. ట్రెండ్‌సెట్టర్ మూవీగా నిలిచిన శివ డైరెక్టర్లు సినిమా తీసే విధానాన్నీ, ఆడియన్స్ సినిమా చూసే విధానాన్నీ శివ మూవీ పూర్తిగా మార్చేసింది. అందుకే తెలుగు సినిమా గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ఇప్పటికీ శివకు ముందు, శివ తర్వాత అని అంటుంటారు. అలాంటి ట్రెండ్ సెట్టర్ మూవీ ఇప్పుడు మరోసారి థియేటర్లలోకి రావడానికి రెడీ అవుతోంది. 1989లో రిలీజైన ఈ సినిమాను 4కె ఫార్మాట్ లో రిలీజ్ చేయాలని ఫ్యాన్స్ ఎప్పట్నుంచో డిమాండ్ చేస్తుండగా, నాగార్జున, ఆర్జీవీ కూడా దాని కోసం కొంతకాలంగా ప్రయత్నాలు చేసి ఆఖరికి ఓ మంచి ముహూర్తం చూసి శివ మూవీని రీరిలీజ్ చేయనున్నట్టు వెల్లడించారు. తరాలను దాటి జీవించే శక్తి సినిమాకు ఉంది తన తండ్రి ఏఎన్నార్ 101వ జయంతి సందర్భంగా శివ రీరిలీజ్ డేట్‌ను నాగార్జున వెల్లడించారు. తరాలను దాటి జీవించే శక్తి సినిమాకు ఉందని తన తండ్రి ఎప్పుడూ నమ్మేవారని, శివ కూడా అలాంటి ఓ సినిమానే అని, ఈ సినిమాను నవంబర్ 14న 4కె డాల్బీ అట్మాస్ లో రిలీజ్ చేసి, కథలను ఎప్పటికీ సజీవంగా ఉంచాలనే తన తండ్రి కోరికకు నివాళి ఇవ్వనున్నట్టు నాగార్జున చెప్పారు. అడ్వాన్స్ ఏఐ టెక్నాలజీతో రీ మాస్టర్ అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో వెంకట్ అక్కినేని, సురేంద్ర యార్లగడ్డ ఈ సినిమాను నిర్మించగా, రీరిలీజుల్లో మునుపెన్నడూ చేయని విధంగా ఈ సినిమాకు అడ్వాన్స్ ఏఐ టెక్నాలజీని వాడి ఒరిజినల్ మోనో మిక్స్ నుంచి డాల్బీ అట్మాస్ కు రీమాస్టర్ చేసినట్టు మేకర్స్ చెప్తున్నారు. రిలీజ్ టైమ్ లో టాలీవుడ్ లో సెన్సేషన్ సృష్టించిన ఈ సినిమా రీరిలీజ్ టైమ్ లో ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.

# 2025 బ్లాక్ బస్టర్స్




**టాలీవుడ్ లో సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ సినిమాల లెక్క తెలుసుకోవాలని ఆడియన్స్ కు ఉంటుంది. 2025 సెప్టెంబర్ వరకు రిలీజైన సినిమాల్లో ఏ సినిమా బ్లాక్ బస్టర్ హిట్.. ఏది సూపర్ హిట్.. ఏది హిట్ సినిమాగా నిలిచాయో చూసేద్దాం.. ఈ ఇయర్ సంక్రాంతికి వస్తున్నాం అంటూ సంక్రాంతికి వచ్చి సెన్సేషనల్ హిట్ అందుకున్నారు మన విక్టరీ వెంకటేష్. వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమాను దిల్ రాజు నిర్మించారు. ఈ సినిమా ఈ ఇయర్ బ్లాక్ బస్టర్ హిట్ సినిమాల ఖాతా తెరచింది. ఈ మూవీ వెంకటేష్ ఖాతాలో 300 కోట్ల కలెక్షన్స్ రాబట్టిన సినిమాగా చరిత్ర సృష్టించింది.**

నాగ చైతన్య కెరీర్ లో 100 కోట్ల సినిమా.. ఇక ఈ సినిమా తర్వాత నాగ చైతన్య తండేల్ సినిమా సూపర్ హిట్ మూవీగా నిలిచింది. చందు మొండేటి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటించింది. నాగ చైతన్య కెరీర్ లో మొదటి 100 కోట్ల సినిమాగా ఇది నిలిచింది. ఇక నాని నిర్మాణంలో వచ్చిన కోర్ట్ సినిమా కూడా బ్లాక్ బస్టర్ సినిమాగా నిలిచింది. రాం జగదీష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో హర్ష్ రోషన్, శ్రీదేవి నటించారు. ప్రియదర్శి ఈ సినిమాలో ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాడు. ఇక ఈ ఇయర్ సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి మ్యాడ్ స్క్వేర్. మ్యాడ్ సీక్వెల్ గానే వచ్చినా వేరే కథతో తెరకెక్కించి నవ్వులు పండించారు. ఫలితంగా సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఇక అదే వరుసలో నాని హిట్ థర్డ్ కేస్ కూడా హిట్ అయ్యింది. శైలేష్ కొలను ఈ సినిమాను క్రైం థ్రిల్లర్‌గానే కానీ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో తీసి హిట్ అందుకున్నారు. శ్రీ విష్ణు సింగిల్ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమా కూడా ఆడియన్స్ కి సూపర్ ఎంటర్టైన్మెంట్ ఇచ్చింది. కుబేర సినిమా హిట్.. సమంత నిర్మించిన శుభం సినిమా కూడా సక్సెస్ అయ్యింది. ట్రాలాలా బ్యానర్‌లో సమంత మేడిన్ మూవీగా శుభం ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాను ప్రవీణ్ కంద్రేగుల డైరెక్ట్ చేశాడు. ధనుష్ శేఖర్ కమ్ముల కాంబో సినిమా కుబేర సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఈ సినిమాలో కింగ్ నాగార్జున దీపక్ రోల్‌లో సర్ ప్రైజ్ చేశారు. ఇక రీసెంట్ గా రిలీజై బ్లాక్ బస్టర్ సినిమాగా నిలిచింది లిటిల్ హార్ట్స్. ఈ సినిమా యువ టీం అంతా కలిసి రెండున్నర కోట్లతో సినిమా తీసి 50 కోట్ల దాకా కలెక్షన్స్ రాబట్టారు. ఈ ఇయర్ బ్లాక్ బస్టర్ కా బాప్ అంటే ఇప్పటివరకు లిటిల్ హార్ట్స్ సినిమా అనే చెప్పొచ్చు. మిరాయ్, కిష్కింధపురి సినిమాలు.. ఇక లాస్ట్ వీక్ రిలీజైన మిరాయ్, కిష్కింధపురి సినిమాలు కూడా సక్సెస్ ఫుల్‌గానే రన్ అవుతున్నాయి. రెండు సినిమాలు హిట్ టాక్ తెచ్చుకోగా ఏది బ్లాక్ బస్టర్‌గా నిలుస్తుంది. ఏది జస్ట్ హిట్‌గా ఉంటుంది అన్నది ఫైనల్ రన్ లో తెలుస్తుంది. ఇక ఈ ఇయర్ డబ్బింగ్ సినిమాలు కూడా తెలుగు బాక్సాఫీస్ పై సత్తా చాటాయి. హిందీలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన ఛావా సినిమా తెలుగులో మంచి ప్రేక్షకాదరణ పొందింది. ఇక రిటర్న్ ఆఫ్ డ్రాగన్ సినిమా కూడా హ్యూజ్ బ్లాక్ బస్టర్ అయ్యింది. మహావతార్ నరసింహ సినిమా.. హొంబలే బ్యానర్ నుంచి వచ్చిన మహావతార్ నరసింహ సినిమా ఎపిక్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. 30 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా 300 కోట్ల పైన కలెక్ట్ చేసి డబ్బింగ్ సినిమాల్లో హ్యూజ్ హిట్ అందుకుంది. ఇదే వరుసలో మలయాళంలో తెరకెక్కిన లోక సినిమా తెలుగులో కొత్త లోకగా వచ్చింది. ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇవే కాదు నెక్స్ట్ రాబోతున్న ఓజీ సినిమా కాంతారా ప్రీక్వెల్‌తో పాటు అఖండ 2 ఇలా రిలీజ్ కాబోయే సినిమాల్లో కూడా అంచనాలు భారీగా ఉన్నాయి.

# సీతమ్మతో రామ్‌చరణ్



రామ్ చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న పెద్ది షూటింగ్ ముగింపు దశకు చేరు కుంటోంది. చిత్రీకరణ మొదలైన నాటి నుంచి విరామం లేకుండానే పని చేయడంతో? షూటింగ్ ఎక్కడా డిస్టర్బ్ కాలేదు. ఈ నెలాఖరుకల్లా చిత్రీకరణ ఓ కొలిక్కి వచ్చేస్తుంది. అటుపై పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో సుకుమార్ కూడా రెడీ అవుతున్నారు. ఇప్ప టికే ఆర్సీ 17 ప్రకటించడంతో కొన్ని రోజులుగా సుకుమార్ ఆ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. తాజాగా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగవంతం చేసారు. పెద్ది పూర్తయిన వెంటనే పట్టాలెక్కించాల్సిన నేపథ్యంలో? పనులు వేగవంతం చేసారు. అయితే సినిమాలో హీరోయిన్ ఎవరు? అన్నది ఇంత వరకూ ఖరారు కాలేదు. టెక్నికల్ టీమ్ వరకూ సుకుమార్ పెద్దగా వర్కౌట్ చేయాల్సిన పనిలేదు. తన పాత టీమ్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. డీవోపీ, సంగీత దర్శకుల విషయంలో ఆయన కొత్తవాళ్లను వెతుక్కోవాల్సిన పనిలేదు. ఆ ఇద్దరు సుకుమార్ కు అన్ని రకాలుగా అండగా నిలబడ తారు. అక్కడే సుకుమార్ కి సగం పని పూర్తయిపోతుంది. తాను నమ్మిన అసిసెంట్లు, అసోసియేట్ డైరెక్టర్లు అంతే కమిట్ మెంట్ తో పని చేస్తారు. ఆ రకంగా బ్యాకెండ్‌లో సుకుమార్ కి మంచి టెక్నికల్ టీమ్ ఉంది. మరి సినిమాలో హీరోయిన్ సంగతేంటి? అంటే బాలీవుడ్ నటి కృతిసనన్ ని ఎంపిక చేసే ఆలోచన లో ఉన్నట్లు లీకైంది. సుకుమార్ రాసిన హీరోయిన్ పాత్రకు కృతి సనన్ పర్ఫెక్ట్‌గా సూటువుతందని..తన మీద మళ్లీ ప్రత్యేకంగా ఫోటో షూట్..ఆడిషన్ లాంటివి చేయ కుండానే ఎంపిక చేయొచ్చని భావిస్తున్నారట. గతంలో సుకుమార్ తో పని చేసి అనుభవం కృతి సనన్ కి ఉంది. మహేష్ హీరోగా నటించిన వన్ సినిమాలో ఈ భామనే హీరోయిన్. టాలీవుడ్ లో డెబ్యూ చిత్రమిదే. కానీ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. అటుపై కృతి మరో రెండు.. మూడు తెలుగు సినిమాలు చేసి బాలీవుడ్ కి వెళ్లిపోయింది. అప్పటి నుంచి మళ్లీ తెలుగు సినిమా వైపు చూడలేదు. మళ్లీ సుకుమార్ కారణంగానే టాలీవుడ్ లో సెకెండ్ ఛాన్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. మరి తుదిగా ఆ ఛాన్స్ తనకే సొంతమవుతుందా? లేదా? అన్నది చూడాలి.



# జాన్వీ జీవితంలో రివార్డు



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కలిసి కాలు కదిపిన నాటు నాటు సాంగ్ ఆస్కార్‌కు ఎంపికై, ఆఖరికి అవార్డును కూడా దక్కించుకుంది. రాజ మౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్‌ఆర్‌ఆర్‌లోని సాంగ్ ను గతేడాది ఆస్కార్ వరించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి ఇండియా తరపున తర్వాతి ఆస్కార్ అందుకోబోయేదెవరని అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఆస్కార్‌లో ఎంట్రీ సాధించిన హోమ్ బౌండ్ ఈ నేపథ్యంలో ఇప్పుడు జాన్వీ కపూర్ నటించిన హోమ్ బౌండ్ సినిమా ఆస్కార్ లో ఎంట్రీ దక్కించుకోవడం విశేషంగా మారింది. నీరజ్ గైవాన్ దర్శకత్వంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జత్వా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా 2026 అకాడమీ అవార్డుల్లో ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో అఫీషియల్ ఎంట్రీ దక్కించుకున్నట్టు ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. దీంతో హోమ్ బౌండ్ చిత్ర యూనిట్ ఎంతో ఎగ్జైట్ అవుతూ ఆ సక్సెస్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటూ తమ ఆనందాన్ని పంచకుంటు న్నారు. నార్త్ ఇండియాలో ఓ చిన్న గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పోలీసులు కావాలని కలలు కంటారు. చిన్నప్పట్నుంచి కుల వివక్ష ఎదుర్కొన్న వాళ్లు పోలీసులైతే సమాజంలో ప్రతీ ఒక్కరి నుంచి గౌరవం దక్కుతుందని భావిస్తారు. పోలీస్ కావాలనే తమ టార్గెట్ ను చేరుకునే ప్రయత్నంలో వారిద్దరి జర్నీ, ఆ జర్నీలో వారి ఇబ్బందుల నేపథ్యంలో హోమ్ బౌండ్ తెరకెక్కింది. ఇప్పటికే ఇంటర్నేషనల్ లెవెల్‌లో గుర్తింపు ఈ సినిమాలో భాగమైనందుకు గర్వంగా ఉందని చెప్తున్న జాన్వీ కపూర్, హోమ్ బౌండ్‌ను తన జీవితానికి ఓ గొప్ప రివార్డుగా భావిస్తున్నట్టు తెలిపారు. కాగా ఇప్పటికే హోమ్ బౌండ్ సినిమా ఇంటర్నేషనల్ గుర్తింపును పొం దింది. మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమా స్క్రీనింగ్ జరగ్గా, సినిమా చూశాక అందరూ దీనికి స్టాండింగ్ ఓవియేషన్ ఇచ్చారు. ఆ తర్వాత టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పీపుల్స్ ఛాయిస్ విభాగంలో సెకండ్ రన్నరప్ అవార్డును కూడా దక్కించు కుంది హోమ్ బౌండ్. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత ఆస్కార్ తెచ్చేది ఈ సినిమానేనా? బాలీవుడ్ ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించిన ఈ సినిమా ఆస్కార్ కు నామినేట్ అవడంతో తన టీమ్ ను అభినందిస్తూ, ఇదొక పెద్ద గౌరవం అని ఆయన తెలిపారు. అకాడమీ అవార్డుల ఫైనల్ షార్ట్ లిస్ట్ లో చోటు కోసం ఈ సినిమా 100కి పైగా ఇంటర్నేషనల్ సినిమాలతో పోటీ పడనుంది. మరి ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత ఇండియాకు ఆస్కార్ ను తెచ్చే సినిమాగా హోమ్ బౌండ్ నిలుస్తుందో లేదో చూడాలి. అయితే కెరీర్ ను స్టార్ట్ చేసి పలు సినిమాలు చేసినప్పటికీ జాన్వీకి ఇప్పటివరకు గర్వంగా చెప్పుకోదగ్గ సినిమా ఒక్కటీ పడలేదు. అలాంటి టైమ్ లో అమ్మడు నటించిన హోమ్ బౌండ్ ఆస్కార్ కు ఎంపికవడం జాన్వీకి, తన కెరీర్ కు మంచి బూస్టప్ ను ఇస్తుంది. ఈ జోష్ లో జాన్వీ తన కెరీర్లో మరిన్ని మంచి కథలను ఎంపిక చేసుకునే వీలుంది. కాగా హోమ్ బౌండ్ సినిమా సెప్టెంబర్ 26న థియేటర్లలో రిలీజ్ కానుంది.


**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**